Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 123 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ ఆదివారం11-05-2025 పేజీలు :12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్లు పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

- మారని పాక్ వక్రబుద్ధి.
- జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లో కాల్పులకు తెగబడ్డ పాక్
- జమ్మూ కాశ్మీర్ లో పలు చోట్ల డ్రోన్ల దాడులు
- మళ్లీ ఆ ప్రాంతాల్లో బ్లాక్ ఔట్..
- పాకిస్తాన్‌ను నమ్మడం కష్టం.. కాల్పుల విరమణకు అంగీకారం నిజం కాదా..!?
- దోస్త్ కాదు దుష్మన్. భారత్‌పై విషం కక్కిన తుర్కియే, డ్రాగన్.. పాక్‌తో టర్కీ, చైనా మధ్య పాత్రేంటి?

# గేర్ మార్చిన పాకిస్తాన్



భారత సైనిక పోస్టులే లక్ష్యంగా శనివారం రాత్రి 9 గంటల సమయంలో పాక్ ఉగ్ర మూక కాల్పులకు తెగబడింది. దీంతో వెంటనే అప్రమత్తమైన భారత్ ఆర్మీ దాడులను తిప్పికొట్టే పనిలో పడ్డాయి. ఉధంపూర్‌లో బ్లాక్‌అవుట్ మధ్య భారత వైమానిక రక్షణ దళాలు పాకిస్తాన్ డ్రోన్‌లను అడ్డగించాయి. దీంతో గగనతనంలో పేలుళ్ల శబ్దాలు మిన్నంటాయి. శ్రీనగర్‌లో వరుసగా పేలుళ్ల శబ్దాలు వినిపించాయంటూ సీఎం ఒమర్ అబ్దుల్లా ట్వీట్ చేశారు. ఈ మేరకు %శ%లో పోస్ట్ చేశారు. ఏం జరుగుతోంది.. ఇది కాల్పుల విరమణ కాదు. అంటూ ట్వీట్ చేశారు. ఎల్‌వోసీలో మళ్లీ కాల్పులు ప్రారంభమైనాయి. శనివారం రాత్రి జమ్ముకశ్మీర్ సరిహద్దుల్లో కాల్పుల మోత మిన్నంటింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాక్ కయ్యానికి కాలు దువ్వుతోంది. దీంతో జమ్ముకశ్మీర్‌లో బ్లాక్‌అవుట్ కొనసాగుతుంది. భారత సైనిక పోస్టులే లక్ష్యంగా పాకిస్థాన్ కాల్పులు జరుపుతోంది. ఉదంపూర్, నౌషెరా, పూంఛ్, సుందర్‌బని, ఆర్నియా, కథువా సెక్టార్లలో కాల్పుల మోత, శ్రీనగర్‌లో వరుసగా పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఈ మేరకు జమ్మూకశ్మీర్

మిగతా 2లో

కాల్పుల విరమించుకున్నట్లు భారత్-పాక్ ప్రకటించి పట్టుమని నాలుగు గంటలు గడిచాయో..లేదో.. సరిహద్దుల్లో మళ్లీ కాల్పుల మోత ప్రారంభమైంది. కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడిన పాక్.. భారత్‌పై దాడులకు తెగబడింది. ఎల్‌వోసీలో మళ్లీ కాల్పుల మోత వినిపించింది. జమ్ముకశ్మీర్ సరిహద్దుల్లో కాల్పుల మోత మళ్లీ ప్రారంభమైంది..

: కాల్పుల విరమించుకున్నట్లు భారత్-పాక్ ప్రకటించి పట్టుమని నాలుగు గంటలు గడిచాయో..లేదో.. సరిహద్దుల్లో మళ్లీ కాల్పుల మోత ప్రారంభమైంది. కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడిన పాక్.. భారత్‌పై దాడులకు తెగబడింది. ఎల్‌వోసీలో మళ్లీ కాల్పుల మోత వినిపించింది. జమ్ముకశ్మీర్ సరిహద్దుల్లో కాల్పుల మోత మళ్లీ ప్రారంభమైంది. బుద్ధి మార్చుకోని పాకిస్థాన్ కాల్పుల విరమణకు నీళ్లు వదిలేసింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాక్ కయ్యానికి కాలు దువ్వుతుంది. అఖ్నూర్, రాజౌరి, ఆర్ఎస్ పురా సెక్టార్లలో కాల్పులు మళ్లీ ప్రారంభమైనాయి. దీంతో జమ్ముకశ్మీర్‌లో బ్లాక్అవుట్ కొనసాగుతుంది.

# అందమైన భామలు.. లేత మెరుపు తీగలు"



**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో గ్రాండ్ ఓపెనింగ్ వేడుకతో ప్రారంభమయ్యాయి. ప్రపంచం నలుమూలల నుంచి ఈ 72వ మిస్ వరల్డ్ పోటీలలో 109 మంది పోటీదారులు పాల్గొంటున్నారు. "బ్యూటీ విత్ ఎ పర్పస్" అనే థీమ్ తో సామాజిక కారణాలను హైలైట్ చేస్తూ ఈ కిరీటం కోసం పోటీపడుతున్నారు.భారత్ తరఫున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాగా, గచ్చిబౌలిలో ప్రారంభమైన ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయ హే తెలంగాణ"తో ప్రారంభమైంది. ఆ తరువాత అద్భుతమైన పెరిని నృత్య ప్రదర్శన జరిగింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.భారతదేశం ఈ ప్రసిద్ధ అందాల పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. 71వ మిస్ వరల్డ్ ఎడిషన్ గత సంవత్సరం 2024 ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగింది. ఈ పోటీ భారత్ లో తొలిసారిగా 28 సంవత్సరాల క్రితం 1996లో బెంగళూరులో జరిగింది.

**భారీ బందోబస్తు !**

మిస్ వరల్డ్ అందాల పోటీలకు భారీ పోలీసు భద్రత ఏర్పాటు చేశారు. భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో తెలంగాణ పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. దాదాపు 5 వేల మంది పోలీసులతో భద్రతను కట్టుదిట్టం చేశారు. గచ్చిబౌలి స్టేడియంలో సీసీటీవీలతో నిఘా ఏర్పాటు చేశారు. మల్టీ-ఏజెన్సీ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భద్రతను సమీక్షిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో పోలీసు షార్ప్ షూటర్లు, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న

మిగతా 2లో

# హైదరాబాద్‌లో బాణసంచా కాల్చడంపై నిషేధం!



**హైదరాబాద్ :** భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాలు హై అలర్ట్ అయ్యాయి. ఈ క్రమంలోనే హైదరాబాద్ పోలీసులు కూడా అలర్ట్ అయ్యారు. నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్-పాక్ మధ్య యుద్ధ పరిస్థితులు సద్దుమణిగే వరకు హైదరాబాద్ నగరంలో

మిగతా 2లో



# ట్రంప్ ఇప్పుడేం చేస్తారు?

- అమెరికా మధ్యవర్తిత్వానికిఒప్పుకొని కాల్పుల విరమణ
- రాత్రికల్లా ఉల్లంఘించినపాకిస్తాన్ కాల్పుల విరమణపై తొలి ప్రకటనవెలువడించి అమెరికా
- అధ్యక్షుడు ట్రంప్ నుంచేపాక్ ఉల్లంఘనతో సంక్లిష్టంగా మారిన పరిస్థితి ట్రంప్
- తదుపరి చర్యలపై సర్వత్రాఉత్కంఠ

# మారని పాకిస్తాన్ బుద్ధి

- పాకిస్తాన్‌ను నమ్మడం కష్టం.. కాల్పుల విరమణకు అంగీకారం నిజం కాదా..!?



పాకిస్తాన్‌ను చాలా దేశాలు రోగ్ కంట్రీగా భావిస్తాయి. ఆ దేశం మాటలను నమ్మడానికి వెనకడుగు వేస్తాయి. అలా ఎందుకు చేస్తాయో తాజా పరిణామాలను గమనిస్తే అర్థమవుతుంది. కాల్పుల విరమణకు అంగీకరించిన పాకిస్తాన్ కొద్ది గంటల్లోనే తన వక్రబుద్ధిని చూపెట్టుకుంది. సరిహద్దుల వెంబడి కాల్పులకు తెగబడుతోంది. బార్డర్లో కాల్పుల ఉల్లంఘనకు పాల్పడుతోంది. శ్రీనగర్‌లో పేలుళ్ల శబ్దం వచ్చినట్టు జమ్ము కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా సోషల్ మీడియా ద్వారా తెలిపారు. పాకిస్తాన్‌లో అటు ప్రభుత్వం, ఇటు సైన్యం సమాన నియంత్రణను

మిగతా 2లో

# కాల్పుల విరమణను ఉల్లంఘించిన పాకిస్తాన్..



**జమ్ముకశ్మీర్ :** కాల్పుల విరమణకు అంగీకరించిన కొన్ని గంటల్లోనే పాక్ తన వక్రబుద్ధిని చాటు కుంది. తాజాగా జమ్ము కశ్మీర్‌తో పాటు ఇతర సరిహద్దు రాష్ట్రాల్లో పాక్ డ్రోన్ దాడులకు తెగబడుతోంది. శ్రీనగర్‌లో భారీ శబ్దాలు వినిపిస్తున్నాయని జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ట్వీట్‌లో పేర్కొన్నారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి

మిగతా 2లో

# దొరల పాలన కోసం.. దోపిడీ దారులంతా ఏకమవుతున్రు



**హైదరాబాద్ :** దొరల పాలన కోసం ప్రజా ప్రభుత్వాన్ని అభాసుపాలు చేసేందుకు దోపిడీ దారులంతా ఏకమవుతున్నారని.. తస్మాత్ జాగ్రత్త అని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. దోపిడీదారుల మాటలు నమ్మకండి వారిని

మిగతా 2లో

వినా: స్త్రీ యా: జననం నాస్తి:
వినా: స్త్రీ యా: జీవం నాస్తి:
వినా: స్త్రీ యా: గమనం నాస్తి:
వినా: స్త్రీ యా: సృష్టి దేవా నాస్తి:

ప్రతి మగవాడి జీవితంలోను, ప్రతి దశలోనూ తల్లిగా, అక్కగా, చెల్లిగా, భార్యగా,ఎన్నో పాత్రలను పోషిస్తూ, సంతోషాల్లో, కష్టాల్లో, తోడుండే స్త్రీని మనం గౌరవించాలి, వారి అభ్యుదయానికి అందరూ కృషి చేయలని కోరుకుంటూ, నా తెలుగింటి అక్కచెల్లెళ్లకు,మహిళా దినోత్సవ శుభాకాంక్షలు..






సత్యమేవ జయతే
మేనేజింగ్
డైరెక్టర్
జె. భాస్కర్

# గేర్ మార్చిన పాకిస్తాన్

సీఎం ఒమర్ అబ్దుల్లా పేలుళ్ల శబ్దాలు వినిపించాయని ట్వీట్ చేశారు. కాగా గత కొన్ని రోజులుగా భారత్ దెబ్బకు అల్లాడిపోయిన పాకిస్తాన్.. భారత్ దాడులు ఆపితే తాము కూడా దాడులు ఆపుతామని ప్రకటించింది. దీంతో జోక్యం చేసుకున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరు దేశాలకు సంధి కుదిర్చారు. దీంతో నేటి సాయంత్రం ఇరు దేశాలు కాల్పుల విరమణకు అంగీకారం తెలుపుతూ ప్రకటనలు కూడా ఇచ్చారు. కానీ వక్రబుద్ధి మార్చుకోని పాక్ కయ్యానికి కాలు దువ్వుతోంది. మళ్లీ బోర్డర్ వెంబడి కాల్పులకు తెగబడటంతో ఇండియన్ ఆర్మీ అప్రమత్తమైంది. పాక్‌కి టర్కీకి లింకేంటి? పాక్-చైనా మధ్య పొత్తేంటి? మనపై ద్వేషమా..పాక్‌పై ప్రేమా? మిత్రులు, శత్రువుల లెక్కలు ఎలా వేస్తారు? కూడికలు తీసివేతలతోనే నిర్ణయిస్తారా? ప్రాఫిట్ అండ్ లాస్ అకౌంట్‌లో లాభనష్టాల బేరీజుతోనే దోస్త్ అండ్ దుష్మన్ డిసైడవుతారా? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు మిగిలే ఉన్నాయి.

%మనం ఆపరేషన్ దోస్త్ అంటూ ఆపన్న హస్తం అందిస్తే..వాళ్లు మనకు దుష్మన్లుగా మారారు. చేసిన సాయానికి కృతజ్ఞత చూపకపోయినా పర్వాలేదు. ద్రోహం చేస్తే..! ఇప్పుడదే పని తుర్కియే చేసింది. ఇక చైనా కూడా తన అవసరాలు, ప్రయోజనాల కోసం పాక్‌పై ప్రేమ ఒలకబోస్తోంది. భారత్‌పై విషం కక్కుతోంది. తుర్కియే, చైనాలకు మనం చేతనైనంత ఉపకారం చేశామే కానీ, ఎలాంటి అపకారం చెయ్యలేదు. అయినా ఆ రెండు దేశాలు పాక్‌కి కొమ్ము కాశాయి. 2023లో తుర్కియేలో భారీ భూకంపం సంభవించినపుడు సాయం ప్రకటించిన తొలి దేశం భారత్. 'ఆపరేషన్ దోస్త్' పేరిట తుర్కియేకు భారీగా మానవతా సాయాన్ని అందించింది. బాధితులకు ఆహారం, మందులు సరఫరా చేయడానికి ప్రత్యేకంగా కిసాన్ డ్రోన్లను మోదీ ప్రభుత్వం పంపింది. అప్పుడు మనం మానవత్వాన్ని చూపితే దాన్ని మరిచి ఇప్పుడు భారత్‌పై దాడి చెయ్యడానికి పాకిస్తాన్‌కు సోంగర్ డ్రోన్లను పంపింది తుర్కియే. మనం సాయం చేస్తే, మనకు గాయం చేయడానికి చూసింది ఈ విష సర్పం. తుర్కియే అధ్యక్షుడు ఎర్డోగాన్‌కు భారత్ అంటే నిలువెల్లా ద్వేషం. దాన్ని పలుమార్లు ఆయన బహిరంగంగానే వ్యక్తపరిచారు. పహల్గామ్ ఉగ్రదాడిని మాటమాత్రంగా కూడా ఖండించలేదు ఎర్డోగాన్. ఇక ఇస్లామిక్ దేశాలకు సౌదీ అరేబియా నేతృత్వం వహిస్తోంది. అయితే ఇస్లామిక్ దేశాలకు నేతృత్వం వహించాలని తుర్కియే ఎప్పటినుంచో కలలు కంటోంది. దీనికి సౌదీ అరేబియా అడ్డు రావడం, ఆ దేశంతో మనకు మంచి సంబంధాలు ఉండడంతో భారత్ మీద కూడా ద్వేషం పెంచుకుంది తుర్కియే. ఇక భారతదేశంతో చైనాకు బలమైన వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. గత ఏడాది చైనా నుంచి మనం 107 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు దిగుమతి చేసుకున్నాం. ఆ దేశానికి మనం కేవలం 17 బిలియన్ డాలర్ల విలువైన వస్తువులు మాత్రమే ఎగుమతి చేశాం. భారత్ నుంచి ఇంత భారీగా వాణిజ్య లబ్ధి పొందుతున్నప్పటికీ, చైనాకు కూడా మనం అంటే నిలువెల్లా ద్వేషమే. అందుకే అవసరమైనప్పుడల్లా పాక్‌కు సాయం చేస్తూ, మనకు గాయం చేయాలని చూస్తుంటుంది. ఇక పాక్‌లో భారీ ఖర్చుతో గ్వదర్ పోర్టును నిర్మించింది డ్రాగన్. చైనా, పాక్ ఎకనామిక్ కారిడార్‌లో ఇది కీలకం. వన్ బెల్ట్, వన్ రోడ్ మెగా ప్రాజెక్టులో భాగం. దీంతో గ్వదర్ పోర్టు కోసం పాక్‌కి చైనా మద్దతు ఇస్తోంది. మరోవైపు శాస్త్ర సాంకేతిక రంగాల్లో చైనాకు దీటుగా మనం ఎదుగుతున్నాం. ఇక సరిహద్దుల్లో మన సైన్యం%ౌ%చైనా ఆర్మీకి గతంలో గట్టిగా బుద్ధి చెప్పింది.

# ట్రంప్ ఇప్పుడేం చేస్తారు?

**వాషింగ్టన్ :** భారత్, పాక్‌లు పూర్తిస్థాయి, తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందు కు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని అమెరి కా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. స్వ యంగా అగ్రదేశాధినేత సహా ఆయన యంత్రాం గం రాత్రంతా సంప్రదింపులు జరిపి ఇరుదేశాల ను ఏకతాటిపైకి తెచ్చి కాల్పుల విరమణకు కృషి చేస్తే పాక్ దానికి తూట్లు పొడవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. శనివారంనాడు రాత్రి నియంత్రణ రేఖ వెంట పలు ప్రాంతాల్లో కాల్పులకు తెగబడడంతో పాటు సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లను ప్ర యోగించడం దేనికి సంకేతం అన్న అనుమానా లు రేకెత్తుతున్నాయి. ట్రంప్ మధ్యవర్తిత్వం త ర్వాత కుదిరిన కాల్పుల విరమణ అవగాహనను ఒకవైపు భారత్ గౌరవించి సంయమనం పాటిస్తుంటే పాక్ మాత్రం దానిని లెక్కచేయలేదన్న వాదన వినిపిస్తోంది.

పాక్ వ్యవహారశైలిపై ట్రంప్ ఇప్పుడు ఏ వైఖరి తీసుకుంటారన్నది ఉత్కంఠగా మారింది. అంతకుముందు శనివారం సాయంత్రం ట్రంప్ తన సోషల్ మీడియా ఖాతా ట్రూత్‌తో పాటు ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టారు. 'అమెరికా మధ్యవర్తిత్వంతో రాత్రంతా సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టేందుకు ఇరు దేశాలు అంగీకరించాయి.

యుద్ధ సమయంలో ఇరు దేశాలు విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించాయి. అందుకు ధన్యవాదాలు' అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. ట్రంప్ ట్వీట్ చేసిన కొద్ది సేపటికే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో కూడా ఇదే తరహా ప్రకటన చేశారు. భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. భారత్, పాక్ ప్రధానులు నరేంద్ర మోడీ, షెహబాజ్ షరీఫ్, భారత విదేశాంగ మంత్రి జైశంకర్, పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అమిర్ మునీర్, ఇరుదేశాల జాతీయ భద్రతా సలహాదారులు అజిత్ దోవల్, అసీమ్ మాలిక్‌లతో మాట్లాడినట్లు తెలిపారు. తాను, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇందుకు సంబంధించిన చర్చల్లో పాల్గొన్నామని పేర్కొన్నారు. శాంతి పథాన్ని ఎంచుకోడంలో ప్రధానమంత్రులు నరేంద్ర మోడీ, షరీఫ్‌లు ప్రదర్శించిన విజ్ఞత,వివేకం, రాజనీతిజ్ఞతను తాము అభినందిస్తున్నట్లు రుబియో ఆ ప్రకటనలో పేరొన్నారు.

# ఆపరేషన్ కగార్‌కు తాత్కాలిక బ్రేక్

మావోయిస్టుల ఏరివేత లక్ష్యంగా కేంద్ర ప్ర భుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్‌కు తా త్కాలిక బ్రేక్ పడింది. ఇండియా-=పాకిస్థాన్ దే శాల మధ్య నెలకొన్న యుద్ధ ప్రభావం ఆపరేష న్ కగార్‌పై పడింది. తెలంగాణఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో మావోయిస్టుల నిర్మూలన కోసం పనిచేస్తున్న సిఆర్‌పిఎఫ్ బలగాలను వెనక్కి రావాలని కేంద్రం ఆదేశించింది. దాయాది పాకిస్థాన్ తో జరుగుతున్న యుద్ధంతో ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొనేలా సిఆర్‌పిఎఫ్ కోబ్రా జవాన్లు 24 గంటల్లోగా హెడ్ క్వార్టర్స్‌ను వీడి రావాలని సూచించింది. దీంతో 5 వేల మంది బలగాలు బార్డర్‌కు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో ఆపరేషన్ కగార్‌కు కొంత బ్రేక్ రావడంతో తెలంగాణచత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ఏ జెన్సీ గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. గత 20 రోజులుగా తెలంగాణచత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రెగుట్టలో తిష్టవేసిన భద్రతా బలగాలు మావోయిస్టుల కోసం పెద్దఎత్తున కూం బింగ్ చేపట్టాయి.

ఈ కూంబింగ్‌తో కర్రెగుట్టల పరిసర ప్రాంతాల్లోని ఏజెన్సీ గ్రామాల ప్రజలు భయంతో బిక్కుబిక్కుమంటూ జీవనం గడుపుతున్నారు. అయితే ఆపరేషన్ సింధూర్ వల్ల క గార్‌కు బ్రేక్ రావడంతో కొంత ఉపశమనం ల భించిందని భావించినా రెండు దేశాల కాల్పుల విరమణతో మళ్లీ మొదటికి వస్తుందనే భయం వారిని వెంటాడుతున్నది. నాలుగుచోట్ల నుంచి 5 వేల మందికర్రెగుట్టల్లో కూంబింగ్ చేపట్టిన 20వేల మందిలో కేంద్రానికి సంబంధించిన సిఆర్‌పిఎఫ్ బలగాల్లో 5 వేల మందికి ఆపరేషన్ సింధూర్ కోసం రిలీవ్ కావాలని కేంద్రం ఆదేశించింది. వీరంతా ములుగు జిల్లాలోని వెంకటాపురం, అలుబాక, వీరభద్రవరం, పెద్దగుట్ట పరిసరాల్లో గత 20 రోజులుగా కూంబింగ్‌లో పాల్గొంటున్నారు.. వీరిని తమ హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయాలని ఉన్నతాధికారులు సూచించారు. దీంతో బలగాలు రిపోర్ట్ చేసి ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొనేందుకు రెడీ అయ్యాయి. ఆదివారంలోగా భారత్ పాక్ బార్డర్‌కు వెళ్లేందుకు సిద్ధమవగా ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణతో బలగాల కదలికలపై సస్పెన్స్ నెలకొంది. కేంద్ర బలగాలు రిలీవ్ అయినప్పటికీ ఆపరేషన్ కగార్‌లో చత్తీస్‌గఢ్ వైపు డిఆర్‌జి, ఎస్‌టిఎఫ్, బస్టర్ ఫైటర్స్ ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ కొనసాగుతుందని పోలీసులు ప్రకటించారు.'

**మావోల ప్రకటన...** బలగాల వెనక్కితోఆరు నెలల పాటు కాల్పుల విరమణ పాటిస్తామని మావోయిస్టు పార్టీ ప్రకటన చేయడం, మరోవైపు కేంద్ర బలగాలు వెనక్కి పోతుండటంతో కొంత ఊపిరి పీల్చుకున్న ఏజెన్సీ గ్రామాల ప్రజలకు గంటల వ్యవధిలోనే మళ్లీ భయం ఆవరించింది. ఇండియా-పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ తో కేంద్ర బలగాలు మళ్లీ వెనక్కి వచ్చి ఆపరేషన్ కగార్‌లో పాల్గొంటాయని అంచనా వేస్తున్నారు. కగార్‌లో భాగంగా చేపడుతున్న కూంబింగ్‌లతో ఏజెన్సీ ప్రాంత ప్రజలు కంటిమీద కునుకు లేకుండా గడుపుతున్నారు. పెరిగిన లొంగుబాట్లు.. కర్రెగుట్టల్లో గడిచిన 20 రోజులుగా కొనసాగుతున్న కూంబింగ్‌తో లొంగుబాట్లు పెరిగాయి. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు, వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీసుల ఎదుట పదుల సంఖ్యలో మావోయిస్టుల లొంగుబాట్లు జరుగుతున్నాయి. వీరంతా కూడా తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని ఏజెన్సీ ప్రాంతాలకు చెందినవారే కావడం గమనార్హం.

# దొరల పాలన కోసం.. దోపిడీదారులంతా ఏకమవుతున్రు

దూరంగా ఉంచి ఇందిరమ్మ పాలనలో సంక్షేమ పథకాలు అమలు చేసుకుందామని అన్నారు. 'కెసిఆర్.. నువ్వు నీ కుటుంబం, నీ పార్టీ రాష్ట్ర సంపదను దోచుకుంటే న్యాయం, రాష్ట్ర సంపదను నాలుగు కోట్ల ప్రజలకు పంచాలని ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు చేపట్టడం అన్యాయమా'? అని ప్రశ్నించారు. ఏడాదిన్నరగా ఫామ్‌హౌస్‌లో పడుకొని అడ్డగోలుగా సంపాదించిన డబ్బుతో సభలు పెట్టి బిఆర్‌ఎస్ నాయకులు నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పదేళ్లపాటు పాలించిన వారు ప్రజల శక్తిని జలగల్లా పీల్చి పీల్చి పిప్పి చేశారని, ఆ పాలన నుంచి విముక్తి కోసమే రాష్ట్ర ప్రజలు ఇందిరమ్మ ప్రభుత్వాన్ని తీసుకువచ్చారని అన్నారు.

రూ.7 లక్షల కోట్ల అప్పుచేసి ఒక పెద్ద పరిశ్రమ గానీ, నాగార్జునసాగర్, ఎస్ఆర్ఎస్‌పి వంటి ఒక భారీ నీటి ప్రాజెక్టును అప్పటి ప్రభుత్వం ఎందుకు నిర్మించలేదని అన్నారు. వద్దు మొర్రో అని అంతా చెప్పినా వినకుండా రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కడితే అది కాస్త కూలిపోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర సొమ్ము కాజేసి దివాలా తీయించి, బ్యాంకులకు రాష్ట్రాన్ని కుదరపెట్టి తగుదునమ్మ అంటూ కెసిఆర్ కుటుంబం మాట్లాడుతోందని విమర్శించారు. ఈ రాష్ట్రానికి మేలు చేయాలన్న తలంపుతో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ కేబినెట్ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశాం, రూ.22,500 కోట్లు ఖర్చు చేసి 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నాం..కెసిఆర్‌కు ఇది కనబడడం లేదా ? అని ప్రశ్నించారు. ఇంటికో ఉద్యోగం అని పదేళ్ల కాలంలో ఒక్కసారి కూడా గ్రూప్ వన్ పరీక్ష నిర్వహించలేకపోయారు కానీ తాము అధికారంలోకి రాగానే సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి గ్రూప్ వన్ పరీక్షను విజయవంతంగా నిర్వహించామని అన్నారు.

ఏడాదిన్నర కాలంలో 57, ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసామని, మరో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నామని అన్నారు. పదేళ్ల పాటు పాలించిన కెసిఆర్ నిరుద్యోగ యువత గురించి ఎందుకు ఆలోచించలేదని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి వంటి ఏ పథకాన్ని కూడా తాము ఆపలేదని స్పష్టం చేశారు. రైతు భరోసా పథకానికి మరో రెండు వేలు అదనంగా జోడించి అందజేస్తున్నామని అన్నారు. లక్ష రుణమాఫీనీ కెసిఆర్ ప్రభుత్వం పదేళ్లపాటు చేయలేకపోయింది అదే ప్రజా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీని మొదటి ఏడాదిలోనే చేసిందని అన్నారు ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతు రుణమాఫీ కోసం రూ.21,500 కోట్లు ఖర్చు చేశామని అన్నారు. రూ.13 వేల కోట్లు ఖర్చు చేసి 90 లక్షల కుటుంబాలకు ఒక్కొక్కరికి ప్రతినెల 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని, కెసిఆర్‌కి ఇది కనబడడం లేదా అన్నారు. అటవీ హక్కుల చట్టం కింద కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టాలు పొందిన గిరిజన రైతులు సాగు చేసుకునేందుకు వెళితే..

మహిళలని చూడకుండా గత ప్రభుత్వం చెట్టుకు కట్టేసి కొట్టిందని అన్నారు. గిరిజన రైతులకు భరోసా కల్పించేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని ఈనెల 18న నాగర్‌కర్నూలు జిల్లా, అచ్చంపేటలోని చెంచు కాలనీలో సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించబోతున్నామని వివరించారు. ఈ పథకం కింద రూ.12,500 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. ఈ పథకం కింద ప్రతి గిరిజన రైతుకు సోలార్ విద్యుత్ పంపుసెట్టు, స్ప్రింక్లర్లు, అవకాడో, పామ్ ఆయిల్ వంటి మొక్కలు ఉచితంగా అందజేస్తామని అన్నారు. సమావేశంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. అశ్వారావుపేట నియోజకవర్గం కొన్ని దశాబ్దాల కాలంగా వెనుకబడి ఉందని, అలాంటి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ధ్యేయమని అన్నారు. అందులో భాగంగానే ఉప ముఖ్యమంత్రి చొరవతో కరెంట్ వెలుగులు నింపేందుకు ఈ రోజు విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకుంటున్నామని అన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపి రామసహాయం రఘురాం రెడ్డి, ఎంఎల్‌ఎలు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇదేం వాతావరణం బాబోయ్..! ఓ వైపు భానుడి భగభగలు.. మరో వైపు వరుణుడి ప్రతాపం..!

**హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా వింత వాతావరణం ఏర్పడుతున్నది. పలు రాష్ట్రాల్లో ఎండలు దంచికొడుతున్నాయి. ముఖ్యంగా ఉత్తర, మధ్య, పశ్చిమ భారతంలో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదవుతున్నాయి. అదే సమయంలో ఈశాన్య, దక్షిణాది రాష్ట్రాల్లో భారీ వర్షాలు నమోదవుతున్నాయి. ఈ క్రమంలో వాయువ్య భారత ంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు రాబోయే మూడు నుంచి ఐదురోజులు 4 నుంచి 6 డిగ్రీల వరకు పెరగవచ్చని పేర్కొంది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బీహార్, ఒడిశా మరియు జారండ్‌లలో ఉష్ణోగ్రతలు 2 నుండి 4 డిగ్రీల వరకు పెరుగుతాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. ఆయా ప్రాంతాల్లో పలుచోట్ల వడగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఆదివారం నుంచి గురువారం వరకు పశ్చిమ బెంగాల్, బిహార్, జారండ్, తూర్పు ఉత్తరప్రదేశ్‌లో వేడిగాలులుంటాయని పేర్కొంది. వెస్ట్రన్ డిస్ట్రబెన్స్ కారణంగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకునే అవకాశాలున్నాయని తెలిపింది. ఉత్తర పాకిస్తాన్ సమీపంలో తుఫాను చురుగ్గా ఉందని.. దాంతో పాటు ద్రోణి కొనసాగుతుందని పేర్కొంది.దాంతో ఆది, సోమవారాల్లో జమ్మూ కశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లోనూ పలుచోట్ల వానలు కురుస్తాయని అంచనా



వేసింది. రాబోయే ఐదు రోజుల్లో ఈశాన్య రాష్ట్రాలైన అరుణాచల్ ప్రదేశ్, అసోం, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం, మణిపూర్, త్రిపురలో ఉరుములు, మెరుపులతో భారీ వర్షాలు పడుతాయని తెలిపింది. దాంతో వరదలు సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. అదే సమయంలో దక్షిణ భారతంలోనూ రాబోయే రెండురోజులు వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఏపీ, తెలంగాణ, కర్నాటక, తమిళనాడులోని తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడేందుకు అవకాశం ఉందని తెలిపింది. ఉరుములు, బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. హిమాచల్‌లో వర్షం, హిమపాతం కారణంగా చలి పెరిగింది. ఇదిలా ఉండగా.. ఈ ఏడాది నైరుతి రుతుపవనాలు ముందస్తుగానే కేరళను తాకుతాయని భారత వాతావరణ కేంద్రం అంచనా వేసింది.

## హైదరాబాద్‌లో బాణసంచా

# కాల్చడంపై నిషేధం!

బాణాసంచా కాల్చడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశారు.ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు తీవ్ర స్థాయికి చేరాయి. ఈ ఆపరేషన్ తర్వాత పాక్ భారత్‌లోని ప్రధాన నగరాల లక్ష్యంగా ప్రతీకార దాడులకు పాల్పడుతోంది. ఇప్పటికే భారత్ సరిహద్దు నగరాల్లో డ్రోన్లు, మిస్సైళ్లతో దాడులకు పాల్పడిన పాక్.. దేశ రాజధాని ఢిల్లీ సహా దేశంలోని ప్రధాన నగరాలను టార్గెట్ చేసినట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్ పోలీసులు అలర్ట్ అయ్యారు. నగరంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు.ఈ క్రమంలోనే హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్-పాక్ మధ్య యుద్ధ పరిస్థితులు సద్దుమణిగే వరకు హైదరాబాద్ నగరంలో బాణాసంచా కాల్చడాన్ని నిషేధిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

భారత్-పాక్ మధ్య యుద్ధ వాతావరణ పరిస్థితులు ఉన్న నేపథ్యంలో నగరంలో బాణాసంచా కాల్చడం ప్రజలను భయాందోళనలకు గురిచేస్తోందని ఆయన అభిప్రాయ పడ్డారు. బాణాసంచా శబ్దాలు సైతం పేలుళ్ల సంభవించినప్పుడు ఏర్పడే శబ్దాల వలే ఉండటంతో, ఇవి ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు దారితీయొచ్చని ఆయన భావించారు. ప్రజల్లో భయాందోళనలు తొలగించడం, శాంతిభద్రతలను కాపాడటం వంటి లక్ష్యాలతోనే సీపీ సీవీ ఆనంద్ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

అయితే ఈ ఆంక్షలు వెంటనే అమల్లోకి వస్తాయని సీవీ ఆనంద్ తెలిపారు. పాక్-భారత్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు సద్దుమణిగే వరకు ఈ ఆంక్షలు అమల్లో ఉంటాయని ఆయన చెప్పినట్టు తెలుస్తోంది. అయితే ఎవరైన ఈ ఆంక్షలను ఉల్లంఘించి బాణసంచా కాల్చినట్టు తెలుస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించినట్టు సమాచారం. ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులను దృష్ట్యా అందరూ ఈ నిషేధాన్ని పాటిస్తూ పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

# మారని పాకిస్తాన్ బుద్ధి

కలిగి ఉంటాయి. ఒక్కోసారి పాకిస్తాన్‌లో ప్రభుత్వం కంటే సైన్యానిదే పైచేయి అవుతుంది.ఈ నేపథ్యంలో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాన్ని సైన్యం గౌరవిస్తుందని పూర్తిగా నమ్మడానికి లేదు. ఈ విషయం బాగా తెలిసిన భారత సైన్యం సరిహద్దుల్లో సన్నద్ధంగానే ఉంది. కాల్పుల విరమణ అంటూ పాకిస్తాన్ చేస్తున్న డ్రోన్ దాడిని సమర్థంగానే తిప్పికొడుతోంది. మరి, కాల్పుల విరమణలో పెద్దన్న పాత్ర పోషించిన అమెరికా స్పందన ఎలా ఉంటుందో చూడాలి. పాక్ సైన్యం డ్రోన్లతో దాడికి పాల్పడుతుండగా వైమానిక దళాలు అడ్డుకోవడంతో భారీగా పేలుళ్ల శబ్దం వస్తున్నట్టు తెలుస్తోంది. దీంతో ఉదంపూర్‌లో మళ్లీ బ్లాకవుట్ ప్రకటించారు. శ్రీనగర్ అంతట పేలుళ్లు వినిపించాయని, కాల్పుల విరమణ ఒప్పందం ఏమైందని జమ్ము కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు.

**కాల్పుల విరమణకు ఒప్పుకుని.. కొన్ని గంటలకే మళ్లీ పాక్ దాడులు**

కాల్పుల విరమించుకున్నట్లు భారత్-పాక్ ప్రకటించి పట్టుమని నాలుగు గంటలు గడిచాయో..లేదో.. సరిహద్దుల్లో మళ్లీ కాల్పుల మోత ప్రారంభమైంది. కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడిన పాక్.. భారత్‌పై దాడులకు తెగబడింది. ఎల్‌వోసీలో మళ్లీ కాల్పుల మోత వినిపించింది. జమ్ముకశ్మీర్ సరిహద్దుల్లో కాల్పుల మోత మళ్లీ ప్రారంభమైంది.. కాల్పుల విరమించుకున్నట్లు భారత్-పాక్ ప్రకటించి పట్టుమని నాలుగు గంటలు గడిచాయో..లేదో.. సరిహద్దుల్లో మళ్లీ కాల్పుల మోత ప్రారంభమైంది. కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడిన పాక్..

భారత్‌పై దాడులకు తెగబడింది. ఎల్‌వోసీలో మళ్లీ కాల్పుల మోత వినిపించింది. జమ్ముకశ్మీర్ సరిహద్దుల్లో కాల్పుల మోత మళ్లీ ప్రారంభమైంది. బుద్ధి మార్చుకోని పాకిస్థాన్ కాల్పుల విరమణకు నీళు వదిలేసింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిన పాక్ కయ్యానికి కాలు దువ్వుతుంది. అఖ్నూర్, రాజౌరి, ఆర్ఎస్ పురా సెక్టార్లలో కాల్పులు మళ్లీ ప్రారంభమైనాయి.

దీంతో జమ్ముకశ్మీర్‌లో బ్లాక్‌అవుట్ కొనసాగుతుంది. ఉదంపూర్, నౌషెరా, పూంఛ్, సుందర్‌బని, ఆర్నియా, రాజస్థాన్‌లోనూ.. బ్లాక్‌అవుట్ కొనసాగుతుంది.

భారత సైనిక పోస్టులే లక్ష్యంగా శనివారం రాత్రి 9 గంటల సమయంలో పాక్ ఉగ్ర మూక కాల్పులకు తెగబడింది. దీంతో వెంటనే అప్రమత్తమైన భారత్ ఆర్మీ దాడులను తిప్పికొట్టే పనిలో పడ్డాయి. ఉధంపూర్‌లో బ్లాక్‌అవుట్ మధ్య భారత వైమానిక రక్షణ దళాలు పాకిస్తాన్ డ్రోన్‌లను అడ్డగించాయి. దీంతో గగనతనంలో పేలుళ్ల శబ్దాలు మిన్నంటాయి.

# కాల్పుల విరమణను ఉల్లంఘించిన పాకిస్తాన్..

అంతర్జాతీయ సరిహద్దుతోపాటు నియంత్రణ రేఖ వెంబడి అనేక ప్రాంతాల్లో పాక్ దాడులకు దిగింది. జమ్మూ కశ్మీర్‌లోని ఉధంపుర్, శ్రీనగర్‌లలో భారీ శబ్దాలు వినిపిస్తున్నాయి. ఈ పాక్ డ్రోన్లను గగనతల రక్షణ వ్యవస్థలు ఎప్పటికప్పుడు ధ్వంసం చేస్తున్నట్లు తెలుస్తోంది. పోఖ్రాన్‌లో, శ్రీనగర్‌లోని ఆర్మీ హెడ్ క్వార్టర్స్ సమీపంలో పలు డ్రోన్లను కూల్చివేసినట్లు సమాచారం.

మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు తలెత్తడంతో పంజాబ్‌లోని పఠాన్‌కోట్, ఫిరోజ్‌పుర్, రాజస్థాన్‌లోని జైసల్మేర్, బాడ్‌మేర్‌లలో పూర్తిగా విద్యుత్ నిలిపివేశారు. పాకిస్తాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని.. భారతదేశం తగిన విధంగా స్పందిస్తోందని విదేశాంగ కార్యదర్శి కార్యదర్శి విక్రమ్ మిస్రీ ప్రకటించారు. ఎల్‌వోసీ దగ్గర పాక్ కాల్పులు జరిపిందని విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ పేర్కొన్నారు. కొన్ని గంటలుగా కాల్పుల విరమణ ఉల్లంఘిస్తోందన్నారు.

డీజీఎంవో మధ్య జరిగిన ఒప్పందం ఉల్లంఘించడం సరికాదు.. తాజా పరిణామాలను ఆర్మీ నిశితంగా గమనిస్తోందని తెలిపారు. సైనికులు కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘించకుండా.. పాకిస్తాన్ చర్యలు తీసుకోవాలన్నారు. ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించాలని.. భారత ఆర్మీకి కీలక ఆదేశాలు ఇచ్చామని విక్రమ్ మిస్రీ తెలిపారు.

ఈ క్రమంలోనే.. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ రాత్రి 11 గంటల సమయంలో ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. "గత కొన్ని రోజులుగా జరుగుతున్న సైనిక చర్యను ఆపడానికి భారతదేశం, పాకిస్తాన్ ల మధ్య ఈ సాయంత్రం ఒక అవగాహన కుదిరింది. ఈ క్రమంలోనే గత కొన్ని గంటలుగా, ఈ అవగాహనను పాకిస్తాన్ ఉల్లంఘిస్తోంది. భారత సైన్యం ఈ సరిహద్దు చొరబాటుకు ప్రతీకారం తీర్చుకుంటోంది.. దానిని భారత్ ధీటుగా ఎదుర్కొంటోంది. ఈ చొరబాటు చాలా ఖండించదగినది.. దీనికి పాకిస్తాన్ బాధ్యత వహిస్తుంది. పాకిస్తాన్ ఈ పరిస్థితిని సరిగ్గా అర్థం చేసుకుని, ఈ చొరబాటును ఆపడానికి వెంటనే తగిన చర్య తీసుకోవాలని మేము విశ్వసిస్తున్నాము." అని మిస్రీ పేర్కొన్నారు.

# అందమైన భామలు.. లేత మెరుపు తీగలు"

మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో గ్రాండ్ ఓపెనింగ్ వేడుకతో ప్రారంభమయ్యాయి. ప్రపంచం నలుమూలల నుంచి ఈ 72వ మిస్ వరల్డ్ పోటీలలో 109 మంది పోటీదారులు పాల్గొంటున్నారు. "బ్యూటీ విత్ ఎ పర్పస్" అనే థీమ్ తో సామాజిక కారణాలను హైలైట్ చేస్తూ ఈ కిరీటం కోసం పోటీపడుతున్నారు.

భారత్ తరపున మిస్ ఇండియా నందిని గుప్తా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కాగా, గచ్చిబౌలిలో ప్రారంభమైన ఈ కార్యక్రమం తెలంగాణ రాష్ట్ర గీతం "జయ జయ హే తెలంగాణ"తో ప్రారంభమైంది. ఆ తరువాత అద్భుతమైన పెరిని నృత్య ప్రదర్శన జరిగింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు అలరించాయి. పరిచయ కార్యక్రమంలో భాగంగా పోటీదారులు విభిన్న వస్త్రధారణతో ఆకట్టుకున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఛైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, నగర మేయర్ విజయలక్ష్మి, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లే, మిస్ వరల్డ్-2024 విజేత క్రిస్టినా పిస్కోవా తదితరులు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు.

భారతదేశం ఈ ప్రసిద్ధ అందాల పోటీలకు ఆతిథ్యం ఇవ్వడం ఇదే మొదటిసారి కాదు. 71వ మిస్ వరల్డ్ ఎడిషన్ గత సంవత్సరం 2024 ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగింది. ఈ పోటీ భారత్ లో తొలిసారిగా 28 సంవత్సరాల క్రితం 1996లో బెంగళూరులో జరిగింది.

మిస్ వరల్డ్ అందాల పోటీలకు భారీ పోలీసు భద్రత ఏర్పాటు చేశారు. భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో తెలంగాణ పోలీసులు మరింత అప్రమత్తమయ్యారు. దాదాపు 5 వేల మంది పోలీసులతో భద్రతను కట్టుదిట్టం చేశారు.


గచ్చిబౌలి స్టేడియంలో సీసీటీవీలతో నిఘా ఏర్పాటు చేశారు. మల్టీ-ఏజెన్సీ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా భద్రతను సమీక్షిస్తున్నారు. గచ్చిబౌలి స్టేడియంలో పోలీసు షార్ప్ షూటర్లు, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నాయి.

## గొర్రెల మందపై కుక్కల దాడి.. 20 గొర్రెలు మృతి.



సత్యమేవ జయతే/హత్నూర:సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామానికి చెందిన ఆరెగళ్ళ కిష్టయ్య, పాముల సురేష్ లకు చెందిన గొర్రెలపై కుక్కలు దాడి చేసి చంపివేశాయి. శుక్రవారం రాత్రి కుక్కలు గొర్రెల మందపై దాడి చేయగా 20 గొర్రెలు చనిపోయాయి. గొర్రెల దొడ్డిలో మందను ఉంచిన రైతులు తిరిగి శనివారం ఉదయం చూసేసరికి గొర్రెలు అన్ని మృతి చెంది ఉన్నాయి. గొర్రెలను పరిశీలించగా కుక్కలు దాడి చేసిన గాయాలు కనిపించడంతో గొర్రెలు మృతి చెందినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల విలువ దాదాపు రెండున్నర లక్షల వరకు ఉంటుందని, ఒకేసారి 8,10 వరకు కుక్కలు మందలోకి చొరబడి దాడి చేయడంతో మృతి చెందాయని తెలిపారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గొర్రెల కాపరులు కోరారు.

## రూ.60 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీకి పట్టుబడ్డ సిరిసిల్ల ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్



సత్యమేవ జయతే- రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్లలోని ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అర్రం రెడ్డి అమరేందర్ రెడ్డిని కరీంనగర్‌లోని తన నివాసంలో లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసిబి అధికారులు రాజన్న సిరిసిల్ల జిల్లా వెంకటాపూర్ మండలం అవునూరు మరియు అగ్రారాం గ్రామాల మధ్య చెక్ డ్యామ్ నిర్మాణం కోసం కాంట్రాక్ట్ పనికి సంబంధించిన రూ.50 లక్షల బిల్లును మంజూరు చేయడానికి రూ.60 వేలు లంచం డిమాండ్ చేసి తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు.

## వట్పల్లి మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రతాప్ రమేష్ జ్యోషి గారి ఆధ్వర్యంలో రజక సంఘం దగ్గర బోరు వేయించడంజరిగింది.



**సత్యమేవ జయతే:వట్పల్లి**సంగారెడ్డి జిల్లా వట్పల్లి ఖాదిరాబాద్ గ్రామంలో వట్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రతాప్ రమేష్ జ్యోషి గారి ఆధ్వర్యంలో, రజక సంఘందగ్గర బోరు వేయించడం జరుగుతుంది. రజక సంఘం సభ్యులు, చాకలి భుచ్చయ్య, చాకలి హనుమంతు, మాణేయ్య, ఎల్లయ్య, పెంటయ్య, సుధాకర్, యాదయ్య, శంకర్, సత్యనారాయణ,నాగయ్య, అశోక్, నెంబర్ యాదయ్య, గణేష్, రవీందర్, గ్రామ పెద్దలు, వట్పల్లి మార్కెట్ కమిటీ వైస్ చేర్మెన్, ఈశ్వరయ్య, గాలయ్య, మల్లారెడ్డి, జంగం స్వామి, చేవెళ్ల శ్రీనివాస్, బేతయ్య,బిక్షపతి, ఇస్మాయిల్, రాజు, ఖాజా, సిదప్ప, ఆరిఫ్. తదితరులు పాల్గొన్నారు..

### వీరమరణం పొందిన భారత సైనికులకు నివాళులు.....

### మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుర్లపల్లి రమేష్...




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..ప్రతి శనివారం సాయంత్రం వికారాబాద్ న్యూ గంజ్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించేహనుమాన్ చాలీసా పారాయణం అనంతరంభారత్ పాక్ మధ్య యుద్ధంలో వీరమరణం పొందిన భారత సైనికులకు నివాళులర్పిస్తూ కొవ్వొత్తులతో రెండు నిమిషాలు మౌనం పాటించిన హిందువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఆపరేషన్ "దోస్తు కు ద్రోహం!

సత్యమేవ జయతే-హైదరాబాద్ టర్కీ దేశం ఇప్పుడు డబుల్ గేమ్ ఆడుతుంది. చేసిన సాయానికి విశ్వాసం, కృతజ్ఞత, చూపించకుండా భారత్ పై విషం కక్కుతుంది. 2023లో ఆ దేశంలో భారీ భూకంపం వచ్చినప్పుడు సాయం ప్రకటించిన తొలి దేశం మనదే..

ఆపరేషన్ దోస్త్' పేరిట భారీగా మానవతా సాయాన్ని అందజేసింది. బాధితులకు ఆహారం, మెడిసిన్ సరఫరా చేయడానికి ప్రత్యేకంగా కిసాన్ డ్రోన్లను మోడీ సర్కార్ పంపింది. అప్పుడు మనం మానవత్వాన్ని చూ పిస్తే.. ఇప్పుడు భారత్‌పై దాడికి పాకిస్థాన్‌కు డ్రోన్లను పంపిస్తుంది టర్కీ.అయితే, శుక్రవారం రాత్రి నాడు పాకిస్తాన్ భారీ స్థాయిలో భారత్‌పై డ్రోన్లతో దాడులు చేసింది. దాదాపు 300- 400 డ్రోన్లను ప్రయో గించగా.. వాటిని ఇండియన్ ఆర్మీ కూల్చి వేసింది. కాగా, ఆ శకలాలను ఫోరెన్సిక్ నిపుణులు పరీక్షించగా.. అవన్నీ టర్కీకి చెందిన అసిస్ గార్డ్ సోనగర్' డ్రోన్లుగా తేలింది. ఇక, టర్కీ అధ్యక్షుడు ఎర్డోగాన్‌కు మొదటి నుంచి భారత్ పై విపరీతమైన ద్వేషం ఉంది. ఆ విష యాన్ని అనేక సందర్భాల్లో అతడు బహిరంగంగా తెలియజేశాడు. పహల్గాం దాడి జరిగిన తర్వాత ప్రపంచ దేశాలు ఉగ్రవాదుల చర్యలను ఖండిస్తుంటే.. టర్కీ అధినేత మాత్రం పాక్ ప్రధానితో కలిశారు. ఆ దేశానికి మద్దతు పలికారు.




ఇక, పహల్గాం ఉగ్రదాడి జరగగానే పాకిస్తాన్‌పై భారత్ దాడి చేస్తుందని ముందుగానే ఊహించిన టర్కీ.. ఆరు సైనిక విమానా ల్లో పాక్‌కు ఆయుధాలను పంపించింది ఎర్డోగాన్ సర్కార్. టర్కీ సీ-130ఈ హెర్క్యూలస్ విమానం గత నెల 28వ తేదీన ఇస్లామాబాద్ లో దిగిన విషయాన్ని అంతర్జాతీయ గగనతల నిఘా సంస్థలు తెలిపాయి.

అయితే, ఇంధనం నింపు కోవడానికి తమ యుద్ధ విమానం దిగిందని అబద్ధపు మాటలు చెప్పింది టర్కీ. తర్వాత ఓ యుద్ధ నౌకను కూడా కరాచీ నౌకాశ్రయానికి పంపింది. ఇప్పుడు ఆ ఆయుధాలనే భారత్‌పై దాయాది దేశం ప్రయోగిస్తోంది. పహల్గామ్ దాడి తర్వాత టర్కీ, అజర్ బైజాన్ మాత్ర మే పాక్‌కు మద్దతిస్తూ వెల్లడించాయి. అయితే, తాజాగా, పహల్గామ్ ఉగ్రదాడిలో చనిపోయిన మృతులకు టర్కీ సంతాపం ప్రకటించింది. దీంతో టర్కీ అధినేత డబుల్ గేమ్ పై భారత్ ఇంకా స్పందించలేదు.

# టర్కీ డ్రోన్లతో పాక్ దాడులు

**సత్యమేవ జయతే-హైదరాబాద్** పాకిస్తాన్ దాడులు, భారత్ ప్రతి చర్యలపై విదేశాంగ, రక్షణశాఖల అధికారులు బ్రీఫింగ్ ఇచ్చారు. నిన్న రాత్రి మన సైనిక స్థావరాలే లక్ష్యంగా పాకిస్తాన్ దాడులు చేసిందని కల్నల్ సోఫియా ఖురేషి తెలిపారు. పాకిస్తాన్ ప్రయోగించిన డ్రోన్లను సమర్థంగా కూల్చేశామన్నారు. 4 ఎయిర్ పోర్టులు లక్ష్యంగా పాకిస్తాన్ డ్రోన్లను ప్రయోగించిందని చెప్పారు. 36 చోట్ల చొరబాట్లకు యత్నించిందన్నారు. భటిండా, ఉదంపూర్ ఎయిర్ పోర్టులు లక్ష్యంగా పాక్ దాడులు చేసిందని వెల్లడించారు. భారత గగనతలంలోకి పాక్ డ్రోన్లు, యుద్ధ విమానాలు వచ్చాయని.. వాటిని భారత్ కూల్చేసిందని సోఫియా ఖురేషీ వివరించారు. మే 7, 8వ తేదీల రాత్రి.. సైనిక మౌలిక సదుపాయా లను లక్ష్యంగా చేసుకునే ఉద్దేశ్యంతో పాకిస్తాన్ సైన్యం మొత్తం పశ్చిమ సరిహద్దు అంతటా భారత గగనతలాన్ని అనేకసార్లు ఉల్లంఘించింది. ఇది మాత్రమే కాదు, పాకిస్తాన్ సైన్యం నియంత్రణ రేఖ వెంబడి భారీ క్యాలిబర్ ఆయుధాలను కూడా ప్రయోగించింది. 36 ప్రదేశాల్లో చొరబాటుకు ప్రయత్నించడానికి దాదాపు 300 నుండి 400 డ్రోన్లను ఉపయోగించారు.

భారత సాయుధ దళాలు ఈ డ్రోన్‌లలో చాలా వాటిని కూల్చివేశాయి" అని కల్నల్ సోఫియా తెలిపారు. సుమారు 400 పాక్ డ్రోన్లు దాడులు చేశాయని వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ తెలిపారు. పాక్ డ్రోన్లను కూల్చేశామన్నారు. పాక్ దాడులను భారత వాయు సేన సమర్థంగా తిప్పి కొట్టిందని వెల్లడించారు.పాకిస్తాన్ దాడికి ప్రతి స్పందనగా, పాకిస్తాన్‌లోని నాలుగు వైమానిక రక్షణ




ప్రదేశాలపై సాయుధ డ్రోన్‌లను ప్రయోగించారు. వాటిలో ఒక డ్రోన్ %ూణ% రాడార్‌ను నాశనం చేయగలిగింది. పాకిస్తాన్ భారీ-క్యాలిబర్ ఆర్టిలరీ గన్స్, సాయుధ డ్రోన్‌లను ఉపయోగించి నియంత్రణ రేఖ వెంబడి ఫిరంగి దాడు లను కూడా నిర్వహించింది. దీని ఫలితంగా భారత ఆర్మీ సిబ్బందికి కొంత నష్టం జరిగింది. గాయాలు అయ్యాయి. భారత ప్రతీకార కాల్పుల్లో పాకిస్తాన్ సైన్యం కూడా పెద్ద నష్టాలను చవిచూసింది" అని వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ చెప్పారు.

# జిల్లా వ్యాప్తంగా స్క్రాప్ దుకాణాలపై ఆకస్మిక దాడులు.







**భారీ ఎత్తున లభ్యమైన రాగి, వాహనాలు, మోటర్లు.**

**35 బృందాలతో జిల్లాలోని 10 మండలాలలో ఒకే కాలంలో నిర్వహించిన రైడ్.**

**జిల్లాలో 13 స్క్రాప్ దుకాణాల వద్ద దొంగతనం కాబడ్డ అనుమానాస్పదంగా ఉన్న వస్తువుల స్వాధీనం.**

**రాగి, వాహనాలు, పితలం, బ్యాటరీలు, గ్యాస్ సిలిండర్లు, ఐరన్ వైర్లు, తదితర దొంగతనం చేయబడ్డ వస్తువులు స్వాధీనం.**

**లభ్యమైన షాపుల యజమానులపై ఆయా పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు,అరెస్ట్.**

**దొంగ వస్తువులను కొన్న, కొనడానికి ప్రయత్నించిన వారిపై కేసులు నమోదు.**

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్**

ఆదిలాబాద్ జిల్లా (సత్యమేవ జయతే న్యూస్) : - ఆదిలాబాద్ జిల్లాలో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలనే ఉద్దేశంతో జిల్లాలు ఏకకాలంలో 35 బృందాల చేత పది మండలాలలో స్క్రాప్ దుకాణాలపై మూకుమ్మడిగా తనిఖీల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ మాట్లాడుతూ దొంగతనం కాబడ్డ వస్తువులను స్క్రాప్ దుకాణాలు ఎలాంటి పరిస్థితుల్లోనూ కొనవద్దని కొన్న వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయబడతాయని హెచ్చరించారు.

ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల, బేల, ఇంద్రవెల్లి, ఇచ్చోడా, గుడిహత్నూర్, నేరడిగొండ నార్నూర్ బోథ్ ఏకకాలంలో స్క్రాప్ దుకాణాలలో జిల్లా పోలీసు బృందాలు తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. 13 స్క్రాప్ దుకాణాల వద్ద పలు వస్తువులు లభ్యమైనట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. లభ్యమైన షాపులపై ఆయా పోలీస్ స్టేషన్ల నందు కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. దొంగలించిన బడ్డ సరుకును వస్తువులను వాహనాలను రాగి లాంటి లోహాలను కొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

లభ్యమైన షాపుల, కొన్న వస్తువుల వివరాలు

%ూణదీ ×% టౌన్
1) రఫీక్ స్క్రాప్ షాప్,
నివాసం: %జజ×% రోడ్
ఫెన్సింగ్ వైర్ బండిల్స్ %- 4
%జాలి ఫెన్సింగ్ వైర్ బండిల్ %- 1
%రాగి %-% 20 కిలోలు
పిత్తళం %-% 5 కిలోలు
గ్యాస్ సిలిండర్లు %- 3
%సబ్ మెర్సిబుల్ మోటార్లు %- 1
%జియో ఫైబర్ పిప్ లు - 48
కరెంట్ సర్వీస్ వైర్ - 5 మీటర్స్
మోటార్స్ - 3
2) ఇస్సాక్, నివాసం: పంజేషా
రాగి వైర్ %-% 8 కిలోలు
బైక్ ఇంజిన్లు %- 1
%గ్యాస్ సిలిండర్ %- 2
%3) మొహమ్మద్ ఫయాజ్ , నివాసం: తీర్పల్లి
గ్యాస్ సిలిండర్లు %- 2
%2 హెచ్‌పి మోటార్లు %- 2
%సబ్మర్సిబుల్ మోటార్లు %- 5
% రాగి %-% 3 కిలోలు
ఎలక్ట్రానిక్ వైర్ %-% 20 మీటర్లు
బైక్ ఇంజిన్ %- 1
%4) రియాజ్, నివాసం: హమీద్‌పుర
రాగి వైర్ %-% 69 కిలోలు5) సమీర్‌రాగి - 60 కిలో
సబ్ మెర్సిబుల్ - 2మావలా పోలీస్ స్టేషన్
1) సయ్యద్ బాబు, నివాసం: ఆర్జీఐఎంఎస్ ఎదురుగా
రాగి వైర్ %-% 3 కిలో
అల్యూమినియం %-% 1.6 కిలోలు
2) మహమ్మద్ ఫాజిలోడిన్ఏషఫీ, నివాసం: పిట్టలవాడ
అల్యూమినియం బ్యాగ్ %- 60 నెస్త్ర1) గోరే, నివాసం: ఖుర్షీద్‌నగర్
అర్ధ హెచ్‌పి మోటార్ %- 1%సబ్మర్సిబుల్ వైర్ %-% 50 మీటర్లు
సర్వీస్ వైర్ %-% 60 మీటర్లు
బేలా పోలీస్ స్టేషన్
1) అఫ్రాజ్ బటియా
రాగి %-% 100 కిలోలుమోటార్లు %- 4%స్క్రాప్ %దీఙఎవం - 3
% ఇంద్రవెల్లి పోలీస్ స్టేషన్ 1) కరణ్ %ం/శీ% రాజేందర్
బైక్ %- 3%ఆటో - 1,ఆటో ఇంజన్ - 1
ఇచ్చోడ పోలీస్ స్టేషన్
1) ముజ్జుబైక్స్ %- 2
%ఇన్వర్టర్ %- 1
%పెద్ద బ్యాటరీలు %- 2
%రాగి %-% 28 కిలోలు
2) షబ్బీర్ ఖాన్
బైక్స్ %- 2
% గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్

1) సత్పురే ప్రమోద్
హెచ్‌పి మోటార్లు %- 3
ఝాఖ - 1

% నేరడిగొండ పోలీస్ స్టేషన్

1) షేక్ యునూస్
బైక్స్ %- 1



సత్యమేవ జయతే



# మైనర్లకు వాహనాలు ఇస్తున్నారా, తల్లిదండ్రులు జర జాగ్రత్త.

**ఇద్దరు వేర్వేరు మైనర్ కొడుకులకు వాహనాలు ఇచ్చిన తండ్రులపై కేసులు నమోదు.**

**మొదటిసారి కౌన్సిలింగ్ చేసి విడిచిపెట్టిన తర్వాత మళ్లీ నిర్లక్ష్యంగా నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తాం.**

**ఆదిలాబాద్ టూ టౌన్ లో ఒక కేసు, ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు.**

**మైనర్ లకు వాహనాలు ఇచ్చిన వారిపై కేసులను నమోదు చేస్తాం.**

**మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారు లేదా ప్రమాదాలను గురి చేస్తున్నారు.**



**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**

ఆదిలాబాద్ జిల్లా (సత్యమేవ జయతే న్యూస్)గతవారం జిల్లా వ్యాప్తంగా 295 మైనర్ లు నడిపిన వాహనాలను వారం రోజులపాటు తాత్కాలికంగా జప్తు చేసి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ అందజేసిన తర్వాత నిన్న రాత్రి ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు మరియు ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ నందు ఇద్దరు మైనర్లకు వాహనాలు ఇచ్చిన తండ్రులపై వేరువేరుగా రెండు కేసులు నమోదు చేయబడ్డాయని ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. వివరాలలో ఆదిలాబాద్ టూ టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్ నందు 17 సంవత్సరాల మైనర్ యువకునికి తండ్రి వేణుగోపాల్ పై ఆదిలాబాద్ టు టౌన్ పోలీస్ స్టేషన్లో 125 బిఎన్ఎస్ సెక్షన్ ప్రకారం క్రైమ్ నెంబర్ 224/25 తో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ నందు నర్సయ్య, తన కొడుకు 12 సంవత్సరాల వ్యక్తికి వాహనాన్ని ఇచ్చి నందున పొచ్చర గ్రామం వద్ద వాహనాన్ని సీజ్ చేసి ఇచ్చిన తండ్రి నరసయ్య పై 125 బి ఎన్ ఎస్ సెక్షన్ ప్రకారం క్రైమ్ నెంబర్ 138/25తో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నిర్లక్ష్యం వహించిన, నిబంధన అతిక్రమించి మైనర్లకు వాహనాలను ఇచ్చి న తల్లిదండ్రుల పై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి అవుతున్నారని అదేవిధంగా ప్రమాదాలకు గురి చేస్తున్నారని విషయాన్ని గమనించి తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా ఉండాలని సూచించారు. మైనర్లు అర్హత వచ్చేంతవరకు ఆగి వాహన లైసెన్స్ ను పొందిన తర్వాత వాహనాలు నడపాలని లేనియెడల తల్లిదండ్రులపై అనవసరంగా కేసులు నమోదు అవుతున్నాయి అనే విషయాన్ని గ్రహించాలని సూచించారు.

# ట్రాన్స్ పోర్ట్ ఆటో కార్మికులను కఠినంగా శిక్షించే హిట్ అండ్ రన్ బి న్ ఎస్ సెక్షన్ 106(1)(2) రద్దు చేయాలి...

**ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చెయ్యాలి.ప్రతి నెలకు 5వేలు ఇవ్వాలి ప్రైవేట్ ఫైన్స్ అధికారుల వేధింపులు ఆపాలి**



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..మే 20న జరిగే దేశవ్యాపిత సమ్మెలో ట్రాన్స్ పోర్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి.
రోడ్ ప్రమాదాలు తగ్గాలంటే డ్రైవర్ లను కఠినంగా శిక్షించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తెచ్చిన హిట్ అండ్ రన్ బి న్ ఎస్ సెక్షన్ 106 (1(2) లను రద్దు చేయాలని అల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ మాట్లాడుతూ ఇండియన్ పీనల్ కోడ్ స్థానంలో తీసుకొచ్చిన భారత న్యాయ సంహిత చట్టంలోని సెక్షన్ 106(1)(2) ల ప్రకారం రోడ్ ప్రమాదాలు జరగడానికి డ్రైవర్ లే కారణమని భావించి డ్రైవర్ లను కఠినంగా శిక్షించాలని 10 సంవత్సరాలు జైలు శిక్ష , ఏడు లక్ష రూపాయల ఫైన్ విధించే విధంగా తీసుకొచ్చిన సెక్షన్ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రవాణా రంగ కార్మికులు నిత్యం ప్రమాదాలకు గురౌతున్నారని,కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని కార్మికులను అదుకోవడం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు
రోడ్ ప్రమాదాలలో మరణించిన,గాయపడిన ప్రమాద బీమా కంపనీల ద్వారా గతంలో బీమా వచ్చేదని నేడు బీమా పై కేంద్రం సిలింగ్ పెట్టి డ్రైవర్ లపైన ఫెనాల్టీ ఏడు లక్షల రూపాయలని వేసి కార్మికుల కు నష్టం చేసే నూతన మోటారు వాహన చట్టం-2019 ని సవరించాలని, కార్మిక హక్కులను కాలరాసే , పని గంటలు పెంచే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఇతర కార్మిక డిమాండ్స్ పై మే 20 న జరిగే దేశవ్యాపిత సమ్మెలో ట్రాన్స్ పోర్ట్ కార్మికులు ,సంఘటిత , అసంఘటిత , స్కీమ్ వర్కర్స్, అన్ని రంగాల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు.

సమావేశంలో పోస్టర్ విడుదల చెయ్యడం జరిగింది. ట్రాన్స పోర్ట్ ఆటో యూనియన్.నాయకులు నర్సింలు ఎం ఏ రజాక్, జంగీర్ వెంకటయ్య జాఫర్ ,రియాజ్ నజీర్ ఖాళీల్ రాజు యాదయ్య జంగయ్య వెంకటయ్య నర్సింలు శ్రీనివాస్ యాదయ్య ఖాజా , రఫ్ఫాధ ఇమ్రాన్ షరీఫ్ ముస్తఫా రఫీ ముజ్జు మునీరు నర్సింలు తదితరులు పాల్గొన్నారు,

# నిందితులకు న్యాయస్థానం ముందు శిక్ష పడినప్పుడే, ప్రజలలో పోలీసులపై నమ్మకం పెరుగుతుంది..

**ఎయన్.బి.డబ్ల్యు ఎగ్జిక్యూషన్ పై దృష్టి సారించాలి.**

**ఎన్.డి.పి.యస్ కేసులలో నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడేలా చూడాలి.**

**ఎకోర్టు డ్యూటీ అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



సత్యమేవ జయతే -సంగారెడ్డిశనివారం నాడు, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం, కోర్టు డ్యూటీ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి కేసులో నిందితులకు శిక్ష పడే విధంగా చూడాలని, తప్పు చేసిన వారు చట్టం నుండి తప్పించుకోవడానికి వీలులేదని, న్యాయస్థానం ముందు నిందితులకు శిక్ష పడినప్పుడే, ప్రజలలో పోలీసులపై నమ్మకం పెరుగుతుంది అన్నారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్స్ ఎగ్జిక్యూట్ చేయాలని అన్నారు. ముఖ్యంగా ఎన్.డి.పి.యస్ కేసులలో నిందితులకు తప్పనిసరిగా శిక్ష పడేలా చూడాలని అన్నారు. సైబర్ నేరాలకు సంభందించి హోల్డ్ చేయబడిన డబ్బులు బాధితులకు అందేవిధంగా సంభందిత బ్యాంక్ లకు ఆదేశాలు జారీ చేసేవిధంగా చూడాలని అన్నారు. ఈ నెల 14వ తేది వరకు జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్ నందు రాజి కుదుర్చుకోవడానికి అవకాశం ఉన్న అన్నీ కేసులలో కక్షిదారులు రాజీ కుదుర్చుకునేల చూడాలని అన్నారు. కోర్ట్ డ్యూటీ అధికారులు ఇటు పోలీసు శాఖకు, అటు న్యాయ శాఖకు వారధిగా ఉంటూ కోర్ట్ మానిటరింగ్ సిస్టమ్ నందు జిల్లాను మొదటి వరుసలో ఉంచాలని అన్నారు.

ఈ సమావేశం నందు అదనపు ఎస్పీ కే శ్రీనివాస్ రావ్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, కోర్ట్ లైజనింగ్ అధికారి సత్యనారాయణ, డీసీఆర్బీ సిబ్బంది, కోర్ట్ డ్యూటీ అధికారులు తదితరులు ఉన్నారు.

# యువతకు సాంకేతిక నైపుణ్య శిక్షణ సెట్విన్ లక్ష్యం : ఎండీ వేణుగోపాల్



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : మారుతున్న సాంకేతిక నైపుణ్యభివృద్ధిని యువతకు అందించేందుకు సెట్విన్ కృషి చేస్తుందని ఆ సంస్థ ఎండీ వేణుగోపాల్రావు తెలిపారు. త్వరలో 30వ కేంద్రాన్ని నెలకొల్పడానికి చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. జంట నగరాల యువతకు ఉపాధి అవకాశాల రంగాల్లో శిక్షణ కల్పించి స్వీయ ఎదుగుదల కోసం స్థాపించిన సెట్విన్ నేడు రాష్ట్ర వ్యాప్తంగా కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. సెట్విన్ ఆధ్వర్యంలో స్వల్ప, దీర్ఘ కాలిక కోర్సులు ఆన్లైన్, ఆఫ్లైన్ల ద్వారా అందిస్తున్నామని వివరించారు. ఇందులో ప్రత్యేకంగా మహిళలకు మెహందీ, డిప్లొమా ఫ్యాషన్ డిజైనింగ్, గార్మెంట్స్, డిప్లొమా బ్యూటిషియన్ తదితర మరో 10 కోర్సు లను అందిస్తుందన్నారు. ప్రైమరీ టీచర్ ట్రైనింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, ఎడ్యుకేషనల్ సబ్జెక్టులతోపాటు టెక్నాలజీ రంగాల్లోను విద్యార్థులకు శిక్షణ అందిస్తున్నామని వివరించారు.నగరంలోని వివిధ ప్రాంతాల్లో 19 సెట్విన్ కేంద్రాలు విద్యార్థులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మరో పది కేంద్రాలు కొనసాగుతున్నాయని తెలిపారు. సెట్విన్ 30వ కేంద్రాన్ని గోషామహల్ నియోజకవర్గంలోని ధూల్ పేట్ ప్రాంతం హనుమాన్ దేవాలయం ఆవరణలోని కమ్యూనిటీ హాల్లో ఏర్పాటుకు ప్రయత్నం చేస్తున్నామని ఎండీ వివరించారు. ధూల్ పేట్ లో ఏర్పాటు చేయబోయే సెట్విన్ కేంద్రానికి రోటరి క్లబ్ సౌజన్యం అందిస్తుందని, దానికోసం రూ. 5లక్షల ఆర్థిక సహాయం చేయడానికి సంసిద్ధత వ్యక్తం చేసిందన్నారు. ప్రస్తుతం ప్రారంభమవుతున్న ఎడ్యుకేషన్ అడ్మిషన్ సమయంలో ఏప్రిల్ నెల స్వల్పకాలం లోనే 2,912 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందినట్లు తెలిపారు.

# వీరమరణం పొందిన భారత సైనికులకు నివాళులు.....మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చిగుర్లపల్లి రమేష్...




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..ప్రతి శనివారం సాయంత్రం వికారాబాద్ న్యూ గంజ్ హనుమాన్ దేవాలయంలో నిర్వహించే
హనుమాన్ చాలీసా పారాయణం అనంతరంభారత్ పాక్ మధ్య యుద్ధంలో వీరమరణం పొందిన భారత సైనికులకు నివాళులర్పిస్తూ కొవ్వొత్తులతో రెండు నిమిషాలు మౌనం పాటించిన హిందువులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కనబడుటలేదు.



సత్యమేవ జయతే వికారాబాద్. జిల్లా..
నవాబుపేట మండలం ఎల్లకొండ గ్రామం ప్రస్తుతం రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి లో ఉంటున్నాడు మహమ్మద్ బషీర్ 50 సంవత్సరాలు ఈనెల 7 తేదీన ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు ఎవరికైనా కనిపించిన ఈ నెంబర్ కి సంప్రదించండి.9849360637.సమాచారం ఇవ్వాలని వారు కోరారు.

# లేడీ డాక్టర్ అరెస్ట్.. 53 గ్రాముల కొకైన్ స్వాధీనం



సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలోని ఒక ప్రముఖ ఆస్పత్రికి చెందిన వైద్యురాలు చిగురుపాటి నమ్రతను రాయదుర్గం పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. మాదక ద్రవ్యాలను కలిగి ఉండడం, వినియోగంతో పోలీసులు అరెస్ట్ చేశారు. ఆమె వద్ద నుంచి పోలీసులు 53 గ్రాముల కొకైన్, రూ. 10 వేల నగదు అదేవిధంగా రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. రాయదుర్గం ఇన్స్పెక్టర్ సీహెచ్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం.. వైద్యురాలు ఇటీవల ముంబైకి చెందిన వాంష్ ధక్కర్ అనే వ్యక్తికి కొకైన్ కోసం ఆర్డర్ ఇచ్చినట్లుగా తెలిపారు. శుక్రవారం, వాంష్ ఒక ఏజెంట్ బాలకృష్ణ ద్వారా 53 గ్రాముల కొకైన్ ఉన్న పార్శిల్ను నమ్రతకు డెలివరీ చేయడానికి పంపాడు. సమాచారం మేరకు రాయదురంలో బాలకృష్ణ నుండి పార్శిల్ తీసుకుంటున్నప్పుడు నమ్రతను తాము పట్టుకున్నట్లు వెల్లడించారు. నమ్రత, బాలకృష్ణ, వంశ్లపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# బీసీ పల్లెబాట యాత్రని విజయవంతం చేద్దాం : మంచిర్యాల జిల్లా బీసీ సంఘాల నాయకులు

సత్యమేవ జయతే - మంచిర్యాల మంచిర్యాల : మంచిర్యాల జిల్లా కేంద్రంలో రేపు అనగా 10-05-2025 ఆదివారం రోజున జరగబోయే గ్రామ,గ్రామీన జాగృతికై మేమెంతో.. మాకంత పల్లెబాట యాత్రను విజయవంతం చేయాలని బీసీ జే.ఏ.సీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది
ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ.... బిసి ఆజాది ఫెడరేషన్ ఆధ్వర్యంలో జాతీయా అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ గారు గ్రామ,గ్రామీన జాగృతికై మేమెంతో.. మాకంత పల్లెబాట యాత్రను గత కొన్ని రోజుల క్రితం కొండ లక్ష్మణ్ బాపూజీ గారి స్వగ్రామమైన వాంకిడి,అసిఫాబాద్ జిల్లా నుంచి ప్రారంభించడం జరిగింది. యాత్ర రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాల వారీగా తిరుగుతూ బీసీ సబ్బండ వర్గాలను ఒకటి చేసి సభలను, రౌండ్ టేబుల్ సమావేశాలను, ర్యాలీలను నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా అయొక్క యాత్ర రేపు అనగా 11-05-2025 ఆదివారం రోజున మంచిర్యాల పట్టణానికి చేరుకోవడం జరుగుతుంది, ఆ యాత్రకు స్వాగతం తెలిపి, సాయంత్రం 4:00 గంటలకు మంచిర్యాల పట్టణంలోని బస్టాండ్ నుంచి ఐ.బి చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది కావున,ఈ యొక్క గ్రామ,గ్రామీన జాగృతికై మేమెంతో.. మాకంత పల్లెబాట యాత్ర కార్యక్రమానికి జిల్లాలో ఉన్న విద్యార్థిని,విద్యార్థులు,రాజకీయ నాయకులు, వివిధ కులసంఘాల నాయకులు,కవులు,కళాకారులు,ప్రజా సంఘనాయకులు,ప్రజాప్రతినిధులు బీసీ కుటుంబ సభ్యులు,బీసీ మద్దతుదారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని అన్నారు.
ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు పరికిపండ్ల అశోక్,వడ్డేపల్లి మనోహర్,గుమ్ములశ్రీనివాస్,విద్యార్థి నాయకులు చేరాల వంశీ,హరీష్ గౌడ్, బీసీ జిల్లా నాయకులు గజ్జలి వెంకన్న, బీసీ యువజన నాయకులు లతీఫ్, ఎర్రోళ్ల రాజు,సందీప్ మరియు తదితరులు పాల్గొన్నారు

## కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం టౌన్ డివిజన్ అధికారులతో సమీక్ష



సత్యమేవ జయతే- కరీంనగర్ కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం శనివారం నాడు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో టౌన్ డివిజన్ పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, టౌన్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో విసబుల్ పోలీసింగ్ కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ప్రార్థనా మందిరాలు, షాపింగ్ కాంప్లెక్స్లు, మార్కెట్ ప్రాంతాల వంటి రద్దీ ప్రదేశాల్లో విసబుల్ పోలీసింగ్ కార్యక్రమాలు పెంచాలని ఆదేశించారు. ప్రధాన కూడళ్ల వద్ద స్టాటిక్ పికెట్స్ తో పాటు పలుచోట్ల వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని, అనుమానాస్పద వ్యక్తులను విచారించి వారి వేలిముద్రలు సేకరించాలని తెలిపారు. ఈ తనిఖీల్లో స్థానిక పోలీసులతో పాటు డాగ్ స్క్వాడ్, బాంబ్ డిస్పోజల్ టీమ్ ల సిబ్బంది కూడా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. తనిఖీల్లో పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్ లను వినియోగించాలన్నారు.

ముఖ్యంగా ప్రజలు ఎక్కువగా సంచరించే బస్టాండ్లు, ప్రార్థనా మందిరాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటును క్రమంగా పర్యవేక్షించాలని సూచించారు. నిరంతర పెట్రోలింగ్, వాహన తనిఖీలు నిర్వహించాలని, సోషల్ ఎలిమెంట్స్, మత విద్వేషాలు రెచ్చగొట్టేవారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.బస్టాండ్లు, ప్రధాన కూడళ్ల వద్ద పబ్లిక్ అనౌన్స్మెంట్ సిస్టమ్ ద్వారా అనుమానిత వ్యక్తులు లేదా వస్తువుల గురించి ప్రజలకు ముందస్తు హెచ్చరికలు, సూచనలు ఇవ్వాలని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు లేదా డయల్ 100కు కాల్ చేయాలని ప్రజలకు సూచించాలని కోరారు.

ముఖ్యమైన, సున్నితమైన ప్రాంతాల్లో భద్రతను మరింత పెంచాలని, సోషల్ మీడియాపై నిరంతర నిఘా ఉంచడం అవసరమని పోలీస్ కమిషనర్ స్పష్టం చేశారు.ఈ సమావేశంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు బిల్లా కోటేశ్వర్ (వన్ టౌన్), సృజన్ రెడ్డి (టూ టౌన్), జాన్ రెడ్డి (త్రీ టౌన్), మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె.. జయప్రదం చేయాలని ఏఐటీయూసీ పిలుపు




సత్యమేవ జయతే - గోదావరిఖని

గోదావరిఖని : కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లను అమలు కోసం ప్రవేశ పెట్టిందని, దీని వల్ల దేశంలో ఉన్న కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని ఏఐటీయూసీ కాంట్రాక్టు కార్మిక సంఘం పేర్కొంది. వెంటనే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసి, గతంలో కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని డిమాండ్ చేస్తూ మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను సింగరేణి లో కూడా కాంట్రాక్టు కార్మికులు జయప్రదం చేయాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆర్జీ వన్ బ్రాంచి అధ్యక్షులు ఎం.ఎ.గౌస్ కోరారు.

భాస్కర్ రావు భవన్ లో శనివారం సమ్మె వాల్ పోస్టర్స్ ను ఆయన పలువురు నాయకుల తో కలిసి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడో సారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక వర్గాన్ని బానిసత్వ పరిస్థితులను పెంపొందించే విధంగా ప్రయత్నం చేస్తుందని ఆయన ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ విధానాల కు వ్యతిరేకంగా గత కొన్ని సంవత్సరాలుగా కార్మిక కోడులను రద్దు చేయాలని, 44 కార్మిక చట్టాలను యధావిధిగా అమలు చేయాలని, కార్మికుల ప్రయోజనాల ను, చట్టాలను కాపాడాలని దేశ వ్యాప్తంగా 27 సార్లు సమ్మె చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

మే 20 న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో దాదాపు 50 కోట్ల మంది కార్మికులు పాల్గొన నున్నారని, దీన్ని బట్టి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు ఎంత దారుణంగా ఉన్నాయో అర్థమవుతుందని ఆయన అన్నారు. సింగరేణి పరిరక్షణ కోసం, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని, వారి సంక్షేమం కోసం, ఉద్యోగ భద్రత కోసం ఈ సమ్మె లో కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు అబ్దుల్ ఘని, సీపీఐ నగర సహాయ కార్యదర్శి తాళ్లపెల్లి మల్లయ్య, నాయకులు జైపాల్ రెడ్డి, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### గోదావరిఖనిలో కళోత్సవాలు.. విజయవంతం చేయాలని గోదావరి కళా సంఘాల సమాఖ్య



సత్యమేవ జయతే - గోదావరిఖని గోదావరిఖని : ఈనెల 17న గోదావరిఖనిలో నిర్వహిస్తున్న కళోత్సవాలకు కళాభిమానులు తరలిరావాలని గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య పిలుపునిచ్చారు. ఈమేరకు గోదావరిఖనిలోని ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ఆవరణలో గల స్ఫూర్తి భవన్ లో కళా సంఘాల సభ్యులతో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కళోత్సవాలకు సంబంధించి వాల్ పోస్టర్ అవిష్కరించారు. ఈనెల 17న స్థానిక ఆర్ సీ ఓ ఏ క్లబ్ లో అంగరంగ వైభవంగా కళోత్సవాలకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ అధికారులు, కళాకారులు, ప్రముఖులు, రామగుండం శాసన సభ్యులు అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. కళా సంఘాల సమాఖ్య 37వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జరిగే ఈ వేడుకల్లో కళాకారులు వివిధ కళారూపాలు ప్రదర్శనలు ఇవ్వనున్నట్లు తెలిపారు.కళలకు, కళాకారులకు పుట్టినిల్లుగా ఉన్న కార్మిక క్షేత్రం వైభవం చాటేలా 17న కళోత్సవాలు మరింత అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సభ్యులు బొంకూరి మధు, రేణిగుంట రాజమౌళి, రాశిపాక రాజమౌళి, మేదరి వాసు, వెంకటరాజం. సోగాల వెంకటి, అంజయ్య, లక్ష్మణ్, దేవేందర్, నాగుల శ్రీనివాస్, మొండయ్య, నాగరాజు, సురేశ్, సందీప్, గీత. లలిత తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలు, అనుసరిస్తున్న విధానాలు దేశానికి దిశానిర్దేశం,సీఎం రేవంత్



సత్య మేవ జయతే.వికారాబాద్ జిల్లా.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సామాజిక న్యాయంతో పాటు ఇతర అంశాల్లో తెలంగాణ మాడల్‌ను కేంద్ర ప్రభుత్వం కూడా అనుసరించాల్సిన పరిస్థితి ఉందన్నారు.

బెంగుళూరు వేదికగా ది హిందూ పత్రిక నిర్వహించిన కార్యక్రమంలో శ్రీ రేవంత్ రెడ్డి గారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొని పలు ప్రశ్నలకు విడమరిచి సమాధానాలిచ్చారు. పెట్టుబడుల కోసం ప్రపంచ దేశాలు చైనా ప్లస్ వన్ ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్న తరుణంలో దానిని అందిపుచ్చుకోవాలన్న ఆలోచనతో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్టు వివరించారు. రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అభివృద్ధి ప్రణాళికతో ముందుకు వెళుతున్నామని వాటిని సమగ్రంగా తెలియజేశారు.

“మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ ప్రభుత్వం విద్య, ఉపాధి, మౌలిక సదుపాయాల కల్పనా రంగాలపై దృష్టి సారించింది. అందులో భాగంగా అనేక వినూత్న ప్రణాళికలకు శ్రీకారం చుట్టాం. ప్రపంచ దేశాల్లోని అగ్రగామి నగరాలతో పోటీ పడాలన్నదే మా ఆలోచన.

అందులో భాగంగానే నెట్ జీరో సిటీకి ప్రణాళికలు సిద్దం చేశాం. దేశంలోనే మొట్టమొదటిదిగా ఫ్యూచర్ సిటీకి రూపకల్పన చేశాం. ఎలక్ట్రిక్ వాహనాలపై పన్ను రద్దు చేశాం. 360 కి.మీ మేరకు రీజినల్ రింగ్ రోడ్డు నిర్మించడమే కాకుండా తెలంగాణలో ప్రాంతాల వారిగా పారిశ్రామికీకరణకు సన్నద్ధమయ్యాం.

రీజినల్ రింగ్ రోడ్డు లోపలి పరిధిలో పరిశ్రామిక పార్కులు, ఐటీ, ఎలక్ట్రిక్ వాహనాలు, అటోమొబైల్ ఇండస్ట్రీ, ఇతర పరిశ్రమలను ఆకర్షించే విధంగా మౌలిక సదుపాయాల కల్పించాలన్నదే ప్రయత్నం. డ్రైపోర్టు నిర్మాణం వంటి అనేక ప్రణాళికలకు రూపకల్పన చేశాం.

రాష్ట్రానికి 2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను సాధించాం. ఇవన్నీ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చుతాయి. మా ప్రభుత్వం సహేతుకమైన ప్రణాళికలతో పెట్టుబడులను ఆకర్షించేందుకు, పరిశ్రమలు, ఐటీ కంపెనీలు, ఇతర రంగాలను ప్రోత్సహించేందుకు కృషి చేస్తుంది

ప్రతి అంశాన్ని అందిపుచ్చుకుంటూ ముందుకు వెళ్లాలన్నదే ప్రయత్నం. ఇటీవల జపాన్ దేశ పర్యటన సందర్భంగా తెలుసుకున్న విషయాల మేరకు ఆ దేశానికి అవసరమైన మానవ వనరులను సమకూర్చడానికి వీలుగా తెలంగాణలో జపనీస్ భాషను నేర్పించాలని సంకల్పించాం.

తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య ఉద్యోగ, రాజకీయ సర్వే దేశానికి ఒక మోడల్‌గా నిలిచింది. ఈ సర్వే సమాజాన్ని మరింత సమర్థవంతంగా గుర్తించి సేవలు అందించడంలో దోహదపడుతుంది. ఇది కేవలం బీసీల కోసమే కాదు. ఈ సర్వే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ ప్రజలకూ ఉపయోగపడుతుంది. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు తెలంగాణ ముందడుగు వేసింది. కేంద్ర ప్రభుత్వం కూడా తెలంగాణ మాడల్‌ను అమలు చేయాలి. ఈ రకంగా అనేక కోణాల్లో తెలంగాణ రైజింగ్ మొదలైంది.

తెలంగాణలోని వేర్వేరు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఐసొలేషన్ గా సాగుతున్న విద్యను ఇంటిగ్రేట్ చేయడం ద్వారా పిల్లల్లో సోషలైజేషన్ ప్రక్రియకు చేపట్టాం. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న ఒక కీలకమైన నిర్ణయం.

జనాభాలో దాదాపు 60 శాతమున్న వ్యవసాయ కుటుంబాలకు అండగా ఉండేందుకు అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే రాష్ట్రంలో 25 లక్షలకు పైగా రైతులకు 21,617 కోట్ల రూపాయల మేరకు రుణమాఫీ చేశాం. రైతులకు ఏటా 12 వేలు ఇన్ పుట్ సబ్సిడీగా ఇస్తున్నాం. వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి చేసే రాష్ట్రం కనీస మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు రూ. 500 బోనస్ చెల్లిస్తున్నాం.

అలాగే 67 లక్షల సభ్యులున్న స్వయం సహాయక సంఘాల మహిళలకు వెయ్యి మెగావాట్ల సోలార్ ఉత్పత్తిని అవకాశం, పాఠశాలల నిర్వహణ, యూనిఫామ్ వంటి బాధ్యతలన్నీ వారికే అప్పగించాం. ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించాం.

అధికారం చేపట్టిన తొలి ఏడాదిలోనే 59 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం. నిరుద్యోగ యువతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ అనేక నిర్ణయాలు తీసుకున్నాం. స్కిల్స్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ, టాటా టెక్నాలజీస్ సహకారంతో రాష్ట్రంలోని 105 ఐటీఐలను ఏటీసీలుగా మార్చుతున్నాం. ఇవన్నీ యువతకు ఉద్యోగ అవకాశాలు, ఉపాధి మార్గాలను చూపించడంలో భాగంగా చేపట్టాం.

డీలిమిటేషన్‌కు మేము వ్యతిరేకం కాదు. కానీ ముందు కేంద్ర ప్రభుత్వం ఆ ప్రక్రియకు సంబంధించి అన్ని పార్టీలతో సంప్రదింపులు జరిపి అందుకు ప్రాతిపదికను స్పష్టంగా వెల్లడించాలి. అన్ని రాష్ట్రాలకు సమన్యాయం కావాలన్నదే మా డిమాండ్. అభివృద్ధి సాధిస్తున్న రాష్ట్రాలను శిక్షించకూడదు. ఇది సామాజిక, రాజకీయ న్యాయానికి సంబంధించిన అంశం. అందుకే చర్చ జరగాలని అడుగుతున్నాం” అని అన్నారు.

ఈ కార్యక్రమంలో తొలుత ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, “మొదటగా నేను భారతీయ సైన్యానికి సెల్యూట్ చేస్తున్నాను. దేశాన్ని రక్షించడంలో అహర్నిశలు కృషి చేస్తున్నారు. దేశ రక్షణ కోసం నిరంతరం కాపలాకాస్తోంది. ఈ సమయంలో అందరం సైనికులకు మద్దతు తెలపాలి” అని పిలుపునిచ్చారు.

# అణగారిన కులాలు పాలకులు కావడం పి వి ఆశయం.









సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : డాక్టర్ పబ్బతి శ్రీకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టం అమలాపురం నియోజకవర్గం లోని దేవగుప్తమ్ అనే చిన్న మాల వాడలో 1952 మే 10తేదిన పోతుల నాయుడు దంపతులకు మొదటి సంతానంగా జన్మించిన పి వి రావ్ మొదటి నుండి అంబేద్కర్ భావజాలం తోనే పెరిగాడు, తాను ఉన్నత విద్య ను చదువుకున్న సమయం లోనే అయన బాబాసాహెబ్ స్థాపించిన రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా పార్టీ కి అనుబంధం ఉన్న విద్యార్థి సంఘానికి రాష్ట్ర అధ్యక్షులు గా పనిచేసారు. తదంతరం ఉద్యోగ రీత్యా హైదరాబాద్ చింతల్ బస్తి లో ఉంటూ ఆ ప్రాంతం లో అంబేద్కర్ సిధాంతాన్ని బోదించారు. ఆ తరువాత అంబేద్కర్ యువజన సంఘానికి రాష్ట్ర అధ్యక్షులు గా కూడా అయన సేవాలాందించారు. చేయని తప్పు కు పాలకులు మాల లను దోషులుగా సమాజానికి చూపిస్తుంటే తట్టుకోలేక తనకి ఇష్టం లేకపోయినా పాలకులు చేస్తున్న మోసాలు ప్రశ్నించే వేదిక కావాలి అని మాల మహానాడు స్థాపించారు. దండోరా నాయకులు మాల లను గుపుత్స కరంగా గోడల మీద రాసిన సరే అయన ఏనాడూ మాదిగ సోదరులను అసభ్యంగా మాట్లాడలేదు. అంతే గాక మనకు కావాల్సింది రాజకీయ అధికారం మనం కలిసుంటే వస్తుంది వచ్చిన తరువాత మంద కృష్ణ నిన్ను ముఖ్యమంత్రి ని చేయడానికి బీసీ నాయకులు అర్ కృష్ణయ్య ను ఒప్పించి అధికారం పొందుదామని వందల సార్లు పి వి రావ్ అడిగారు కానీ మందకృష్ణ ఒప్పుకోలేదు. అడుక్కోవడానికి ఇష్టపడ్డాడు. అందుకే అనగారిన ప్రజలు పాలకులు కావడమే లక్ష్యం. అదే లక్ష్యం తో అయన శిష్యుడు గా అయన చూపిన దారిలో ప్రయాణం చేస్తున్నానని పబ్బతి పేర్కొన్నారు. ఈ రోజు హైదరాబాద్, హైదరుగుడా ఎన్ ఎస్ ఎస్ లో పబ్బతి శ్రీకృష్ణ ఆధ్వర్యంలో పి వి రావ్ 73 వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో. నేసనల్ అంబేద్కర్ సేన జాతీయ అధ్యక్షులు మన్నే శ్రీధర్ రావ్, రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి రాజేష్ మాల మహానాడు నాయకులు తలారి సురేష్, బి వీరన్న, శంకర్, ఈ రోజు గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ఎల్. గిరిజా శంకర్ తదితరులు పాల్గొన్నారు

# భారత రక్షక దళాలకు మద్దతుగా పాత్రికేయుల సంఘీభావ ర్యాలీ



జాతీయ జెండాలను చేతిలో పట్టుకొని జిల్లా కేంద్రంలోని తహసిల్ చౌరస్తా నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా భారత మాతను కీర్తిస్తూ, మన రక్షక దళాల వీరత్వాన్ని పొగడుతూ నినాదాలు చేశారు. అనంతరం పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా పక్కలో బల్లెంగా మారిన పాకిస్తాన్ భారతదేశ అస్తిత్వాన్ని దెబ్బ తీసేందుకు ఎన్నో మార్లు ప్రయత్నం చేసిందన్నారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ దేశంలో ఎంతోమంది అమాయకుల ప్రాణాలను పొట్టన పెట్టుకుందన్నారు.

శాంతికాముకులైన భారతదేశ ప్రజలు పాకిస్థాన్ కు స్నేహ హస్తాన్ని చాచినప్పటికీ పాకిస్తాన్ తన వంకర బుద్ధిని మార్చుకోకుండా పదేపదే మన దేశం పైకి దాడులకు తెగబడడాన్ని తీవ్రంగా ఖండించారు. రెండు దేశాల మధ్య యుద్ధం జరుగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో భారత ప్రభుత్వానికి, మన వీర జవాన్లకు మద్దతు తెలపడం కనీస బాధ్యతగా గుర్తించి జగిత్యాల పాత్రికేయుల పక్షాన సంఘీభావ ర్యాలీని నిర్వహించినట్లు చెప్పారు. దేశ ప్రజలందరూ కుల, మత, ప్రాంత విభేదాలు విడనాడి భారత ప్రభుత్వానికి, సైన్యానికి మద్దతు తెలిపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రింట్, అండ్ ఎలక్ట్రానిక్ మీడియా, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే

ఆదివారం 11 మే 2025

# వీధివీధినా బెల్ట్ షాపులు.. గ్రామాల్లో ఏరులై పారుతున్న మద్యం



సత్యమేవ జయతే - కరీంనగర్
కరీంనగర్ : గ్రామాల్లో మద్యం ఏరులైపారుతోంది. అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ దందా జోరు పెరుగుతున్నది. ప్రతీ గ్రామానికో మెడికల్ షాప్ ఉంటుందో ఉండదో కానీ, వీధికొక బెల్ట్ షాప్ ఉంటుందంటే అతిశయోక్తి కాదు. ఎప్పుడో ఎలక్షన్లప్పుడో, కొన్ని సందర్భాల్లో నామమాత్రంగా చర్యలు తీసుకుంటున్న పోలీస్, ఎక్సైజ్ శాఖలు తర్వాత వారికి సహకరించినంత పని చేస్తున్నారు.

- ప్రోత్సహిస్తున్న వైన్సు నిర్వహకులు

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలో అల్గునూర్, నుస్తులాపూర్, కొత్తపల్లి, తిమ్మాపూర్లో ప్రభుత్వం లైసెన్సు ఇచ్చిన అధికారికంగా ఉన్న వైన్సులున్నాయి. వీటి ద్వారా మండలంలో వినియోగదారులకు మద్యం సరాఫరా చేయాలి. అయితే వైన్సులకు వెళ్లలేనివారు, రాత్రి వైన్సులు లేని సమయంలో మద్యం అవసరం ఉన్నవారు బెల్టాపుల్లోనే కొనుగోలు చేస్తున్నారు. వీరికి వైన్సు నిర్వహకులు కొండంత అండగా ఉంటున్నారు. మీ దగ్గరికి ఎవరూ రారు.. మేము చూసుకుంటాం అని భరోసానిస్తున్నారు. అందుకుగానూ ఒక్కో బీరుపై రూ.10, మద్యం బాటిల్పై రూ.10 నుంచి 30 వసూలు చేస్తున్నారు. బెల్ట్ షాప్ నిర్వహకులు వినియోగదారుల నుంచి ఒక్కో సీసాపై రూ.30-50 వసూలు చేస్తున్నారు.

- వైన్సుల్లో స్పెషల్ కౌంటర్..

ఈ బెల్ట్ షాపుల నిర్వహకులకు మద్యం అమ్మేందుకు వైన్సుల్లో స్పెషల్ కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు. సాధరణంగా వినియోగదారులకు ఇచ్చే కౌంటర్తో పాటు పక్కనే ప్రత్యేక షెట్టర్ ఏర్పాటు చేసి విక్రయిస్తున్నారు. చట్టపరంగా ఒక వ్యక్తికి పరిమిత స్థాయిలోనే మద్యం అమ్మాలి. కానీ బెల్ట్ నిర్వహకుల నుంచి అక్రమంగా వసూళు చేసుకుని ఎన్నంటే అన్ని కాటన్లు ఇచ్చేస్తున్నారు. వీరు ఇస్తున్న అండతో గ్రామాల్లో విచ్చలవిడి అమ్మకాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. పెద్ద గ్రామాల్లో గ్రామానికి పదిపైనే ఉండగా.. చిన్న గ్రామాల్లో సైతం నాలుగైదు దుకాణాలు ఉంటున్నాయి.

- కిరాణ కొట్టులే.. బెల్ట్ షాపులు..

ఒకప్పుడు బెల్ట్ షాపులు గ్రామానికి రెండు మూడు భయంభయంగా నిర్వహించేవారు. కానీ నేడు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. అయితే బెల్ట్ షాపులంటే మద్యం దుకాణాల్లా కనిపించవు. గ్రామాల్లో ఉన్న కిరణాషాపుల్లోనే చాలావరకు మద్యం అమ్మకాలు నిర్వహిస్తున్నారు. ఏ రాత్రి వెళ్లినా వీరి వద్ద మద్యం లభిస్తుంది. ఎన్నికల సమయంలో అడపాదడపా దాడులు చేసే ఆబ్కారీ శాఖ, పోలీసులు మళ్లీ గ్రామాల వైపు అధికారులు కన్నెత్తి చూడకపోవడంతో ఇష్టారీతిన అమ్మకాలు కొనసాగిస్తున్నారు.

- తరుచూ గొడవలు..

వైన్సులు రాత్రి 10 గంటలకు మూసివేయడంతో మందుబాబులు బెల్ట్ షాపుల్లో కొనుగోలు చేయడానికి వచ్చి తరుచూ గొడవలు సృష్టిస్తున్నారు. ఆయా షాపుల పక్కనున్న కుటుంబాలకు ఇబ్బందులు కలిగేలా వ్యవహరిస్తున్నారు. ఇటీవల అల్గునూర్లో బెల్టాపుల నిర్వహకులు అర్ధరాత్రి గొడవ పెట్టుకుని ఓ వర్గం మరో వర్గం ఇంటి పైకి వెళ్లి భీభత్సం సృష్టించి పోలీసులకే చుక్కలు చూపించారు. ఇరు వర్గాలపై ఎల్ఎండీ ఎస్ఐ వివేక్ సీరియస్ అయి కేసు నమోదు చేశారు. అయినా మళ్లీ రహస్యంగా అర్ధరాత్రి అమ్మకాలు జరుపుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ బెల్టాపులను నిర్మూలించి ప్రశాంతత కల్పించాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు.

- అర్ధరాత్రి 100కు ఫోన్లు..

గ్రామాల్లో నిత్యం ఎక్కడోచోట తాగుబోతులు గొడవలు సృష్టిస్తున్నారు. మళ్లీ వారే డయల్ 100కు ఫోన్ చేసి ఫిర్యాదులు చేస్తున్నారు. అలాగే బెల్ట్ షాపుల్లో ఉద్దెర ఇవ్వకపోయినా డయల్ 100కు కాల్స్ చేసి పోలీసులను తిప్పలు పెడుతున్నారు. ఏదైనా సంఘటన జరిగిందని బ్లాకోల్స్ పోలీసులు గ్రామాలకు చేరుకునే సరికి అక్కడి నుండి వెళ్లిపోతున్నారు.

- కేసులు నమోదు చేస్తాం..

తిమ్మాపూర్ సర్కిల్ పరిధిలోని తిమ్మాపూర్, మానకొండూర్, గన్నేరువరం, చిగురుమామిడి మండలాల్లో నిత్యం మా సిబ్బంది సోదాలు నిర్వహిస్తున్నారని తిమ్మాపూర్ ఎక్సైజ్ సీఐ బాబా చెప్పారు. ఇటీవలే అక్రమంగా మద్యం అమ్మకాలు చేస్తున్న వారిపై 4 కేసులు సైతం నమోదు చేశాం. అక్రమంగా మద్యం నిల్వ చేసి అమ్మకాలు జరిపితే చర్యలు తీసుకుంటాం. తమ ఎస్ఐలు రోజుకో మండలానికి వెళ్లి తనిఖీలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు.

## : గిరిజన ప్రజల అభివృద్ధికి ఇందిరా సౌర గిరి జల వికాస పథకం : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



సత్యమేవ జయతే - అచ్చంపేట
అచ్చంపేట : గిరిజన ప్రజల వ్యవసాయ భూములకు నీటి సౌకర్యంతో పాటు విద్యుత్ సౌకర్యం కల్పించి వారి భూములలో ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా ఇందిరా సౌర గిరి జల వికాస పథకం అమలు చేయనున్నామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. అమ్రాబాద్ మండలంలోని జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయంలో శనివారం ఉద్యానవన శాఖ, భూగర్భ జల శాఖ,ఐటీడీఏ, డీటీడీవో అధికారులు, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణతో ఇందిరా సౌరగిరి జల వికాసం పథకంపై సమీక్షను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పైలెట్ ప్రాజెక్టుగా( %ఌఅశ్రీశే ౹తీశీయవఝ%) అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలంలోని మన్ననూరులో ప్రవేశపెట్టనున్న ఇందిరా సౌర గిరి జల వికాస పథకం అమలుకు ఎంపిక చేసిందని అన్నారు.

ఆర్వోఎఫ్ఆర్ పట్టా ఉన్నపోడు భూములు వర్షాధారం ద్వారానే సాగు చేస్తుండడం వల్ల గిరిజనులు అభివృద్ధికి నోచుకోవడం లేదని తెలిపారు. ఈ భూములకు నీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో బోరు బావులను త్రవ్వించి, సౌర విద్యుత్ సౌకర్యం కల్పించి, ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా డ్రిప్ సిస్టమ్ ఏర్పాటు ,వంటి పనులను ఈ పథకం ద్వారా గిరిజన రైతాంగానికి మేలు చేస్తాయని వివరించారు.

తక్షణమే భూగర్భ జల అధికారులు తమ బృందాలతో గ్రౌండ్ వాటర్ సర్వే జరిపి బోర్ బావులను సిద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు రైతులకు కావలసిన పండ్ల మొక్కలు, డ్రాగన్ ఫ్రూట్ , అవగాడ్రో, నిమ్మ, మామిడి వెదురు మొక్కలను సిద్ధం చేసుకోవాలని, డ్రిప్ పైపులను, స్పింకర్లను సరిపడినన్ని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు.

అనంతరం మన్ననూరులోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో హెలిపాడ్ స్థలాన్ని జిల్లా ఎస్ పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ ,డీఎఫ్వో రోహిత్ గోపిడి అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ తో కలిసి పరిశీలించారు. మన్ననూరులో పైలెట్ ప్రాజెక్టుగా ఇందిరా సౌర గిరి జల వికాస పథకం మే 18న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.

%ళి8:32౹ావీ, 5/10/2025ఠి% ం91 91213 73951: ఎండ్


# ఇరు దేశాలు మంచి నిర్ణయం తీసుకున్నాయి

## అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో



సత్యమేవ జయతే -అమెరికా భారత్- పాక్ మధ్య ఉద్రిక్తతలకు బ్రేక్ పడేలా మంచి నిర్ణయం తీసుకున్నాయని అమెరికా ప్రకటించింది. అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో వెల్లడించిన వివరాల ప్రకా%ళి8:35౹ావీ, 5/10/2025ఠి% ం91 91213 73951: ముదిరాజు బిడ్డకు మంత్రి పదవి ఎందుకు ఇవ్వడం లేదు : మెపా అధ్యక్షుడు వెంకటేష్
సత్యమేవ జయతే - నారాయణపేట
నారాయణపేట : తెలంగాణలో అధిక జనాభా ఉన్న ముదిరాజులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు వెంకటేష్ , జిల్లా అధ్యక్షుడు ఎన్ రాఘవేంద్ర అన్నారు. నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ సమావేశంలో వారు వ ా ట ె ్ల డ ా ం ి . పాలకుల నిర్లక్ష్యంతో ముదిరాజులు వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముదిరాజులు విద్య, ఉద్యోగ రాజకీయ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. రాష్ట్రంలో ఒకే ఒక్క ఎమ్మెల్యే స్థానంలో గెలుపొందిన ముదిరాజు బిడ్డకు మంత్రి పదవి ఇవ్వటానికి వెనుకాడుతున్నారని ఆరోపించారు. ముదిరాజులను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నారని దుయ్యబట్టారు.
వెనుకబాటుకు గురైన ముదిరాజుల హక్కులను సాధించుకోవడంతో పాటు జిల్లా వ్యాప్తంగా వివిధ రంగాల్లో ప్రతిభ చాటిన ముదిరాజు బిడ్డలను వెన్ను తట్టి ప్రోత్సహించేందుకు మెపా ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

## భారత్-పాక్‌కు కంగ్రాట్స్ ట్రంప్



సత్యమేవ జయతే- అమెరికా భారత్- పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. సుదీర్ఘ చర్చల తర్వాత ఇరు దేశాలు తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించాయని వెల్లడించారు. ఈ పరిణామాన్ని స్వాగతించిన ట్రంప్, “భారత్- పాకిస్థాన్ నాయకత్వాలకు అభినందనలు తెలుపుతూ ట్వీట్ చేశారు. ఈ విషయంపై ఓ నిర్ణయం తీసుకున్నందుకు భారత్-పాక్‌కు థ్యాంక్యూ.. అలాగే కంగ్రాట్స్” అంటూ రాసుకొచ్చారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి : సీఐటీయూ

సత్యమేవ జయతే - అచ్చంపేట చ్చంపేట : కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రం చేసిందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్, జిల్లా నాయకులు బి రాములు ఆరోపించారు. ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా అచ్చంపేటలోని సివిల్ సప్లై గోదాం సిబ్బందికి సమ్మె నోటీసును అందజేశారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన కార్మిక ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లిందని , కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెస్తుందని బీజేపీపై మండిపడ్డారు. 12 గంటల పని దినాన్ని చట్టబద్ధం చేస్తున్నారని, సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తున్నదని ఆరోపించారు.
కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కూడా బరితెగించిందని విమర్శించారు. సార్వత్రిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సివిల్ సప్లై గోదాం హమాలీలుచంద్రయ్య, జంగయ్య బక్కయ్య ,రేనయ్య, రాము, కార్మికులు పాల్గొన్నారు.

## చుక్కాపూర్ ఆలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు



సత్యమేవ జయతే - నిజామాబాద్
నిజామాబాద్ : వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడో రోజైన శనివారం ఉదయం సేవా కాలం, ప్రబోధ కి శాంతి పాఠం ద్వారా తోరణ పూజలు చచుస్థానార్చన మూల మంత్ర హవనములు నవ కలశ స్నపనం ఉత్సవమూర్తులకు పంచామృతాలు పండ్లరసాలతో అభిషేక కార్యక్రమం పూర్ణాహుతి తీర్థప్రసాద వితరణ మొదలగు కార్యక్రమంలు నిర్వహించారు. మండలంలోని చుక్కాపూర్ అటవీ ప్రాంతంలో ఉన్న లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడో రోజైన శనివారం ఉదయం సేవా కాలం, ప్రబోధ కి శాంతి పాఠం ద్వారా తోరణ పూజలు చచుస్థానార్చన మూల మంత్ర హవనములు నవ కలశ స్నపనం ఉత్సవమూర్తులకు పంచామృతాలు పండ్లరసాలతో అభిషేక కార్యక్రమం పూర్ణాహుతి తీర్థప్రసాద వితరణ మొదలగు కార్యక్రమంలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్,ఈవో శ్రీధర్ రావు వేద పండితులు అర్చకులు డైరెక్టర్లు లక్ష్మీరాజం ఆంజనేయులు బాల్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్ మరియు సిబ్బంది వివిధ గ్రామాలలో నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని తరలించాలి



సత్యమేవ జయతే - నిజామాబాద్
నిజామాబాద్ : బిబిపేట్ మండలంలోని తుజాల్ పూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు చేయడం లేదని శనివారం రైతులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేశారు. వరి ధాన్యం కొనుగోలు చేయడంలో జాప్యం, తరలించిన ధాన్యం లారీలను రైస్ మిల్లులో దింపడం లేదని ఆరోపిస్తూ రోడ్డుపై ధర్నా చేపట్టారు.
ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వెంటనే ధాన్యం లారీలను తీసుకొచ్చి కొనుగోళ్లు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న ఎస్సై ప్రభాకర్ ఆధ్వర్యంలో పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని రైతులను సముదాయించారు. అలాగే అధికారులతో రైతులను మాట్లాడించి ఆందోళన విరమింపజేశారు.

## కూలిన ఇందిరా సౌర గిరి జల వికాస బోరు బావులు



సత్యమేవ జయతే - భద్రాద్రి కొత్తగూడెం
భద్రాద్రి కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరా సౌర గిరి జల వికాస పథకం ఆదిలోనే అవినీతి కారణంగా అభాసుపాలు అవుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలోని తొలిసారిగా బెండలుపాడు గ్రామంలో గిరిజన పోడు రైతుల కోసం ఒక్కో రైతుకు సౌర గిరి వికాస్ పథకం రూ.6 లక్షల అంచనా వ్యయంతో రెండు బోర్లు అనగా ఇద్దరు రైతులకు రూ.12 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేశారు. అయితే ఈ రెండు బోరు బావుల్లో ఒకటి కూలిపోగా, మరొక దాంట్లో నీళ్లు రావడం లేదు. గిరిజన సౌర వికాస పథకంలో ఆరు లక్షల అంచనా వేయంలో గిరిజన రైతులకు ఒక బోరు, సోలార్ విద్యుత్ ప్లాంట్, సోలార్ పెంచింగ్ ఏర్పాటు చేయాల్సి ఉంది. కాగా ఈ 10న (శనివారం) డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, అశ్వరావుపేట ఎమ్మెల్యే ఆదినారాయణ ప్రారంభించాల్సి ఉండగా బోర్లు పనికిరాకపోవడంతో తమ పర్యటనను రద్దు చేసుకున్నట్లుగా సమాచారం. అవినీతి కారణంగానే రెండు బోర్లు పనికిరాకుండా పోయాయని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇందులో అధికార పార్టీకి చెందిన ఓ సీనియర్ నాయకుడి పాత్రతో పాటు, ఐటీడీఏ అధికారుల చేతివాటం తోడు అయిందని విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు విచారణ చేపట్టాలని గిరిజన రైతులు, ఈ ప్రాంత రైతులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీఓ అశోక్‌ను వివరణ కోరగా ఇందిర సౌర గిరి జల వికాస పథకం ఐటీడీఏ భద్రాచలం అధికారుల పర్యవేక్షణలో జరిగిందని, చంద్రుగొండ మండల పరిషత్‌కు ఎటువంటి సంబంధం లేదన్నారు.

## కాల్పులు ఆగినా.. పాక్‌కు కోలుకోలేని దెబ్బ




సత్యమేవ జయతే భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగినా.. పాక్‌కు ముందుంది మొసళ్ల పండగ. భారత ఆర్మీ దెబ్బకు కుదేలైన పాక్ కోలుకోవడానికి కొన్నేళ్లు పడుతుంది. సింధూ జలాలు వెళ్లక ఆ దేశానికి నీటి కటకట తప్పదు. వాణిజ్య ఒప్పందం రద్దు, బోర్డర్ల బంద్‌తో మందులు, కూరగాయలు సహా చాలా వస్తువులు మన దేశం నుంచి వెళ్లవు. ఈ నెల 12న జరిగే చర్చల తర్వాత వీటితో పాటు వీసాల రద్దు, ఎయిర్‌స్పేస్ నిషేధంపై భారత్ ఓ నిర్ణయం తీసుకోనుంది.

## కోహీర్ మున్సిపాలిటీలో కార్మికుల కష్టాలు..

## నాలుగు నెలలుగా వేతనాలు లేవు!




సత్యమేవ జయతే - కోహీర్
కోహీర్ : సంగారెడ్డి జిల్లాలోని కోహీర్ మండలంలో కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలో పారిశుద్ధ్య కార్మికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. మున్సిపాలిటీగా ఏర్పడి నాలుగు నెలలు గడుస్తున్నా, వారికి జనవరి నుంచి వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారింది. 21 వేల జనాభా కలిగిన కోహీర్ గ్రామం ఈ ఏడాది జనవరి 27న మున్సిపాలిటీగా రూపాంతరం చెందింది. అయితే, పట్టణంలోని మురుగు కాలువలను శుభ్రం చేసే 24 మంది కార్మికులకు మాత్రం వేతనాలు అందడం లేదు. నాలుగు నెలలుగా జీతం లేకపోవడంతో వారు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారు.
మున్సిపాలిటీ ప్రారంభంలో జహీరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఉమామహేశ్వర్‌రావు ఇక్కడ అదనపు బాధ్యతలు చేపట్టారు. అనంతరం వెంకట్‌రెడ్డికి ఆ బాధ్యతలు అప్పగించగా, ఆయన దీర్ఘకాలిక సెలవుపై వెళ్లారు. రెండు నెలల క్రితం రమేశ్‌ను మున్సిపల్ కమిషనర్‌గా నియమించినప్పటికీ, కార్మికుల వేతన సమస్య మాత్రం పరిష్కారం కాలేదు.
వేతనాలు అందకపోవడంతో పారిశుద్ధ్య పనులు కూడా కుంటుబడ్డాయి. పట్టణంలోని మురుగు కాలువలు నిండిపోయి, మురుగు నీరు సీసీ రోడ్లపై ప్రవహిస్తోంది. దీంతో ప్రజలు ఇళ్లలోకి వెళ్లడానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. ఈ సమస్యపై కమిషనర్ రమేశ్‌ను ఫోన్‌లో సంప్రదించేందుకు ప్రయత్నించగా, ఆయన అందుబాటులోకి రాలేదు. నాలుగు నెలలుగా వేతనాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పారిశుద్ధ్య కార్మికుడు శ్రీను ఆవేదన వ్యక్తం చేశాడు. “కోహీర్ మున్సిపాలిటీలో 24 మందిమి మురుగు కాలువలు శుభ్రం చేయడం, తాగునీరు సరఫరా చేయడం, చెత్త తరలించడం వంటి పనులు చేస్తున్నాం. కానీ నాలుగు నెలలుగా జీతం లేదు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలి” అని ఆయన కోరారు.
వెంటనే వారికి బకాయిలు చెల్లించి, సమస్య పరిష్కరించాలని కార్మికులు వేడుకుంటున్నారు.

## నరకంగా మారిన బస్సు ప్రయాణం.. ఉచిత బస్సుపై వృద్ధులు, వికలాంగులు అసంతృప్తి

సత్యమేవ జయతే - రామాయంపేట
రామాయంపేట : రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పట్ల వృద్ధులు, వికలాంగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. బస్సులో ప్రయాణించాలంటే నకరంగా కనిపిస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కిలో మీటరు నుంచి మొదలుకొని ఎంత దూరం వెళ్లాలన్నా నిలబడే ప్రయాణించాల్సి వస్తుందని వాపోతున్నారు. వయస్సు పైబడి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్న వారు నిలబడి ప్రయాణించడంతో పలుమార్లు అస్వస్థతకు గురవుతున్నారు. దూర ప్రయాణాలకు ప్రైవేటు వాహనాల్లో వెళ్తే ఖర్చు ఎక్కువ అవుతుందని ఆర్టీసీ బస్సుల్లో అయితే డబ్బులు మిగలడంతోపాటు సురక్షితంగా ఉంటుందనే భావనే ఉండేది. కానీ నేడు అందుకు బిన్నంగా పరిస్థితి మారింది. టికెట్టు తీసుకొని నిలబడి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.
వికలాంగుల పరిస్థితి మరి దయనీయంగా మారింది. కొన్ని సందర్భాల్లో వారికి కేటాయించిన సీట్లలో కూడా కూర్చోకుండా ఎన్నో అవస్థలు పడుతూ నిలబడి వెళ్లాల్సి వస్తోంది. అంతే కాకుండా బస్సులో ప్రయాణికులు స్థాయికి మించి ఎక్కడం వల్ల వికలాంగులు, వృద్ధులు ఆరోగ్యపరంగా ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యమైన పనిమీద వెళ్లాల్సి వస్తే స్టేజీల వద్ద బస్సులు కూడా ఆపడం లేదని అంటున్నారు. ఈ ఉచిత బస్సు పథకం వల్ల మహిళలకు ఏమో కానీ తమను మాత్రం తీవ్ర ఇబ్బంది పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు మహిళలు కూడా ఈ విషయంలో ప్రభుత్వ తీరును తప్పుబడుతున్నారు. కానీ బహిరంగంగా చెప్పలేకపోతున్నారు.
- వికలాంగుల గురించి పట్టింపు లేదు..
ఉచిత బస్సు సరే మరి వికలాంగుల సంగతి ఏంటని ప్రభుత్వం ఆలోచించడం లేదని వికలాంగుల సంఘం మెదక్ జిల్లా ఉపాధ్యక్షుడు గంగాపురం సంజీవులు అన్నారు. కాళ్లు, చేతులు లేని వారు, పక్షవాతం వచ్చిన వారు కూర్చొవడానికి కూడా సీట్లు ఉండటం లేదు. మహాలక్ష్మి పథకం నిజంగా ప్రయాణం చేసేవారికంటే కాలక్షేప ప్రయాణాలకు ఎక్కువ ఉపయోగపడుతుంది. సర్కారు నిర్ణయమే పెద్ద తప్పు. తాము మహిళలకు వ్యతిరేకం కాదు. కానీ మహిళల పేరుతో ఉచిత బస్సు పథకం పెట్టి వృద్ధులు, వికలాంగులకు అన్యాయం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో సీట్లు దొరకకపోవడంతో నిలబడే ఓపిక లేక బ్రతిమిలాడి సీటు అడగాల్సిన దుస్థితి నెలకొంది.
- కనీసం నిలబడి ప్రయాణం చేయలేని పరిస్థితి..
ఎక్కడకైనా బస్సులో వెళ్లాల్సి వస్తే సీట్లు దొరకడం లేదు.బస్సులు కూడా స్టేజీల వద్ద ఆపడం లేదని దామరచెర్వుకు చెందిన కుస్తి సిద్దిరాములు అనే వికలాంగుడు అన్నారు. ఒక వేళ ఆపినా ప్రయాణికులు నిండిపోయి నిలబడి వెళ్లాల్సి వస్తోంది. నాకు ఒక చేయి లేదు. చేయిలేని నాలాగే చాలామంది వికలాంగులు నిలబడి ప్రయాణం చేయడం తోపులాట, ఇరుకు ప్రయాణంతో అవస్థలు పడుతున్నారని చెప్పారు.
- ఎవరూ అడగని పథకం..
మహిళలు ఉచిత బస్సు అడగలేదని రామాయంపేటకు చెందిన నాగయ్య అనే వృద్ధడు చెప్పారు. లేని పథకం పెట్టి అందరినీ ఇబ్బందులు పెడుతున్నారు. ఈ విషయంలో చాలా మంది మహిళలు కూడా వ్యతిరేకంగా ఉన్నారు. వయసు పైబడి కాళ్లు, కీళ్ల నొప్పులతో గంటల తరబడి బస్సులో నిలబడి ప్రయాణం చేయడం నరకంగా ఉంది. బస్సులు లేని గ్రామాలకు వెళ్లాలంటే ఎంతో ఇబ్బంది ఉంటుంది. కుటుంబంలోని ఆడవారితో మారుమూల గ్రామాలకు ఎళ్లాల్సి వస్తే ఎప్పుడో ఒకసారి వచ్చే బస్సు కోసం ఎదురు చూస్తే స్టేజీల వద్ద ఆపడం లేదు. ఈ విషయమై అడిగితే ప్రయాణికులు నిండిపోయారని చెప్తున్నారు. దీంతో ప్రయివేటు వాహనాలు, ఆటోల్లో వెళ్లాల్సి వస్తోంది. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కునే విధంగా ఈ ఉచిత బస్సు పథకం ఉందని విమర్శించారు.

## కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలి : సీఐటీయూ



సత్యమేవ జయతే - అచ్చంపేట అచ్చంపేట : కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రం చేసిందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం శంకర్ నాయక్, జిల్లా నాయకులు బి రాములు ఆరోపించారు. ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా అచ్చంపేటలోని సివిల్ సప్లై గోదాం సిబ్బందికి సమ్మె నోటీసును అ ం ద ్ జ ే శ ా ం ్ ు .
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. రాజ్యాంగం కల్పించిన కార్మిక ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లిందని , కార్పొరేట్ల ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడ్లను అమల్లోకి తెస్తుందని బీజేపీపై మండిపడ్డారు. 12 గంటల పని దినాన్ని చట్టబద్ధం చేస్తున్నారని, సామాజిక భద్రత పథకాలకు నిధులు తగ్గిస్తున్నదని ఆరోపించారు.
కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కూడా బరితెగించిందని విమర్శించారు. సార్వత్రిక సమ్మెను కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సివిల్ సప్లై గోదాం హమాలీలుచంద్రయ్య, జంగయ్య బక్కయ్య ,రేనయ్య, రాము, కార్మికులు పాల్గొన్నారు.

## భారత్ పాక్ మధ్య కాల్పుల విరమణ..

## ు స్వాగతించిన జమ్మూకశ్మీర్ సీఎం



సత్యమేవ జయతే- జమ్మూ కాశ్మీర్
భారత్, పాక్ మధ్య తక్షణ కాల్పుల విరమణ ఒప్పందం కుదరడాన్ని జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా స్వాగతించారు. ఈ ఉద్రిక్తతల్లో బాధితులుగా మారిన వారిని ఆదుకోవాల్సిన సమయం ఆసన్నమైందని వ్యాఖ్యానించారు. రెండు రోజులుగా పాక్ దళాలు జమ్మూకశ్మీర్‌లోని సరిహద్దు జిల్లాల్లో పౌర నివాసాలను కూడా టార్గెట్ చేసుకున్న విషయం తెలిసిందే. ఈ ఘటనల్లో సామాన్య పౌరులు కొందరు మృతి చెందగా మరెంతో మంది గాయాల పాలయ్యారు. సైనికులు కూడా ప్రాణాలు కోల్పోయారు. అయితే, పాక్‌పై భారత్ యుద్ధం తప్పదన్న తరుణంలో ఇరు దేశాలు తక్షణ కాల్పుల విరమణకు అంగీకరించినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు.

ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా స్పందించారు. పూర్తిస్థాయి కాల్పుల విరమణ తక్షణం అమల్లోకి రావడాన్ని స్వాగతించారు. ఈ పరిణామాలు కాస్తంత ముందుగా జరిగి ఉంటే ఎన్నో ప్రాణాలను కాపాడగలిగి ఉండేవారమని అన్నారు. ఈ ఘర్షణలతో జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ముదింపు వేసి బాధితులకు సాంత్వన కలిగించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. గాయపడ్డ వారందరినీ ప్రభుత్వ పథకాలతో ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో ఎయిర్‌పోర్టులు తెరుచుకుని హజ్ యత్రా యథాతథంగా కొనసాగుతుందని ఆశిస్తున్నట్టు పేర్కొన్నారు.

## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట : పరిగి ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి




సత్యమేవ జయతే - పరిగి
పరిగి : మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పరిగి ఎమ్మెల్యే టీ రాంమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం పరిగిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో 3 నెలల ఉచితంగా కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 70 మంది మహిళలకు కుట్టుమిషన్‌లు, సర్టిఫికెట్‌లను ఎమ్మెల్యే అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందన్నారు. ఆధునిక సమాజంలో ఫ్యాషన్ డిజైనింగ్ రంగంలో విరివిగా ఉపాధి, స్వయం ఉపాధి మార్గాలు అనేకం ఉన్నాయని తెలిపారు. గృహిణులు ఇలాంటి శిక్షణ పొంది ఆదాయాన్ని రెట్టింపు చేసుకునే అవకాశం ఉందన్నారు. బీసీ, ఎస్టీ, మైనారిటీల వారికి సైతం ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
అనంతరం భారత్-పాక్ మధ్య జరుగుతున్న దాడులలో మరణించిన సైనికుడు మురళినాయక్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. సైనిక కుటుంబాలకు అండగా ఉందామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో డిఫెన్స్ నిధికి ఒక నెల వేతనాన్ని విరాళంగా ఇస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, పరిగి, కులకచర్ల మార్కెట్ కమిటీల చైర్మన్‌లు పరశురాంరెడ్డి, బిఎస్ ఆంజనేయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారత సైన్యం పోరాటం అద్భుతం : హరీశ్‌రావు




సత్యమేవ జయతే - సిద్దిపేట
సిద్దిపేట : పాకిస్తాన్‌లో ఉగ్రవాదులను ఏరి వేయడానికి భారత సైన్యం అద్భుతంగా పోరాటం చేస్తోంది అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ప్రశంసించారు. పహల్గాంలో అమాయకులైన 26 మంది పర్యాటకులను ఉగ్రవాదులు కాల్చి చంపడం కలిచివేసిందన్నారు. సిద్దిపేటలో శ్రీశ్రీశ్రీ దుర్గా ప్రసాద్ స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీ సంతోషిమాత దేవాలయంలో 108 హోమ కుండాలతో హనుమాన్ యజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.
ఈ హోమంలో పాల్గొన్న భక్తులందరికీ పేరుపేరునా నమస్కారం. దుర్గాప్రసాద్ స్వామీజీ చేతుల మీదుగా ఈ హోమం సిద్దిపేటలో జరగడం చాలా సంతోషంగా ఉంది. ఉగ్రవాదాన్ని అంతం చేయాలని, భారతదేశంలో శాంతి నెలకొలపాలని దుర్గాప్రసాద్ స్వామీజీ ఆశీస్సులతో చేసే ఈ హోమం ఫలించాలని కోరుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రం సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను. మన సైనికులకు బలాన్ని అందించి, ఉగ్రవాదులపై విజయం సాధించాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. తెలంగాణలో ఈ భక్తి కార్యక్రమం మొట్టమొదటగా సిద్దిపేటలో ప్రారంభించడం జరిగిందని హరీశ్‌రావు పేర్కొన్నారు.
ముఖ్యంగా యువతను భక్తి మార్గంలో నడిపించడానికి, సక్రమంగా క్రమశిక్షణతో నడిచేందుకు ఈ హనుమాన్ దీక్ష ఉపయోగపడుతోంది. కొంతమంది యువత దీక్ష పట్టిన సమయంలో మండుతున్న ఎండలో చెప్పులు లేకుండా తిరుగుతుంటారు.వారు భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారు. ప్రజలు చెడు మార్గాన్ని అనుసరించకుండా, మంచి మార్గంలో వెళ్లడానికి ఇలాంటి వారు స్ఫూర్తిగా నిలుస్తారు. భగవంతుని పూజిస్తూ, తల్లిదండ్రులను పూజిస్తూ, కష్టాన్ని నమ్ముకుని జీవితంలో పైకి రావాలి అని హరీశ్‌రావు అన్నారు.
ఈ రోజు సాయంత్రం సిద్దిపేట క్యాంప్ ఆఫీస్‌లో దుర్గాప్రసాద్ స్వామీజీ ఆధ్వర్యంలో భిక్ష, భజన కార్యక్రమం ఉంది. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మీ అందరినీ కోరుతున్నాను. ప్రతి సంవత్సరం కోమటి చెరువులో తెప్పోత్సవం చేసుకుంటున్నాం. తెప్పోత్సవం అంటే ఎక్కడో విజయవాడలో లేదా ఇంకెక్కడో చూసేవాళ్లం. ఇప్పుడు కాళేశ్వరం నీళ్లతో కోమటి చెరువును నింపి, గోదావరి నీళ్లలో తెప్పోత్సవం చేసుకుంటున్నాం. ఈ సారి కూడా సిద్దిపేట కోమటి చెరువులో అద్భుతంగా తెప్పోత్సవం నిర్వహించుకుందాం అని హరీశ్‌రావు అన్నారు.




## నిరుపయోగంగా క్రీడాప్రాంగణాలు.. పట్టింపు కరువైన పల్లె ప్రకృతి వనాలు

సత్యమేవ జయతే - కంది కంది : గ్రామీణ ప్రాంతాల్లోని యువతలో క్రీడాస్ఫూర్తిని పెంచేందుకు గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలు నిరుపయోగంగా మారాయి. యువత ఆడుకునేందుకు ఏర్పాటు చేసిన పరికరాలు నిర్వహణ లోపంతో శిథిలావస్థకు చేరాయి. ప్రాంగణాల్లో ముళ్ల పొదలు పెరగటంతో ఆటలు ఆడుకునేందుకు ఎవ్వరు ముందుకు రావడం లేదు. అన్ని సౌకర్యవంతంగా ఉంటే ఈ వేసవి సెలవుల్లో యువతకు ఉపయోగకరంగా ఉండేవి. కాని వీటి గురించి పట్టించుకునే వారే కరువయ్యారు. ఎంతో ఖర్చు చేసి ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగాణాలను వినియోగంలో తీసుకురావాలని యువకులు కోరుతున్నారు.పట్టింపు కరువైన పల్లెప్రకృతి వనాలుప్రజలకు ఆహ్లాదం పంచే పల్లె ప్రకృతి వనాలు పట్టింపునకు కరువయ్యాయి. కంది మండలం కాశీపూర్ గ్రామ ప్రకృతి వనం ఎండిపోయి రాలిన ఆకులతో నిండిపోయింది. గేటును ఎప్పుడూ మూసి ఉంచతుండటంతో ఎవ్వరు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ప్రకృతి వనం బోర్డు కనిపించకుండ చెట్ల కొమ్మలు పెరిగినా ఇటుగా చూసే వారు లేరు. సంబంధిత అధికారులు స్పందించి ప్రకృతి వనాలపై

# విజయవాడ కనకదుర్గమ్మ



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బెజవాడ కనకదుర్గమ్మ కొలువైన (ఇంద్రకీలాద్రి) శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం. అఖిలాండ కోటి బ్రహ్మాండనాయకి.. అమ్మలగన్న అమ్మ.. ముగ్గురమ్మల మూలపుటమ్మ.. ఇక్కడ శ్రీచక్ర అధిష్టాన దేవత దుర్గమ్మగా వెలసింది! కోరినవారికి వరాలిచ్చే కొంగు బంగారంగా 'బెజవాడ కనకదుర్గ'గా వాసికెక్కింది. ఈ దుర్గ గుడి క్షేత్ర పాలకుడు.. ఆంజనేయస్వామి. అందుకే ఇక్కడికొచ్చే భక్తులు ముందుగా హనుమను దర్శించుకొని.. ఆపై అమ్మవారిని.. మల్లేశ్వరస్వామివారిని దర్శించుకుని.. ఆశీస్సులు పొందుతుంటారు.

### ఇంద్రకీలాద్రి స్థలపురాణం

త్రైలోక్యమాత.. దుర్గాదేవి లోకకంటకుడైన మహిషాసురుడిని సంహరించిన అనంతరం.. ఇంద్రాది దేవతల కోరికపై పరమ పవిత్రమైన ఇంద్రకీలాద్రి మీద మహామహిమాన్వితమైన మహిషాసుర మర్దిని రూపంలోనే స్వయంభువుగా వెలిసింది. ఇక్కడే 12వ శతాబ్దంలో విష్ణువర్ధన మహారాజు అమ్మవారిని కొలిచినట్లు శాసనాలు చెబుతున్నాయి. విజయనగర సామ్రాజ్యాధీశుడు శ్రీక ృష్ణ దేవరాయలు అమ్మవారిని దర్శించుకున్నట్లు చరిత్రలో ఉంది. ఉగ్ర స్వరూపిణిగా ఉన్న అమ్మవారిని శంకరాచార్యులు దర్శించుకుని శ్రీచక్రం వేసి శాంతి స్వరూపిణిగా మార్చారని స్థలపురాణంలో ఉంది. పరిసరాల్లోని ఉపాలయాలు: ఇంద్రకీలాద్రిపై అమ్మవారి ఆలయంతో పాటు మల్లేశ్వరాలయం, క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి ఆలయం, సుబ్రహ్మణ్యేశ్వరాలయం, నటరాజస్వామి ఆలయం ఉన్నాయి. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ఈ ఆలయాలను సందర్శించి భక్తితో పూజలు చేస్తారు.

### దర్శన సమయాలు

వేకువజామున 4 గంటల నుంచి 9 గంటల వరకు అమ్మవారిని దర్శనం చేసుకోవచ్చు. మధ్యాహ్నం భోగం సమయంలో కాసేపు దర్శనాన్ని నిలిపివేస్తారు.

ఆలయంలో చేసే ప్రధాన పూజలు: ఇంద్రకీలాద్రిపై ఖడ్గమాల, లక్ష కుంకుమార్చన, స్వర్ణపుష్పాలతో అర్చన, శ్రీ చక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం ప్రధానపూజలు.

ఖడ్గమాల పూజ తెల్లవారుజామున 4.30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ సేవలో పాల్గొనే భక్తులు రూ. 516 చెల్లించి వేకువజామున 4 గంటలకు ఆలయానికి చేరుకోవాలి. రెండుగంటల పాటు అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఈ పూజ జరుగుతుంది. ఒక టిక్కెట్టుపై దంపతులను అనుమతిస్తారు.

మిగతా పూజలకూ రుసుం.. రూ. 516 మాత్రమే. ఈ పూజలు ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు జరుగుతాయి. ఒక టిక్కెట్టుపై దంపతులు పాల్గొనవచ్చు. ఈ పూజల కోసం ఉదయం 8 గంటలకే ఆలయానికి చేరుకోవాలి. ప్రధానమైన పూజల్లో స్వర్ణపుష్ప పూజ ఒకటి. ప్రతి గురువారం సాయంత్రం 5.15 గంటల నుంచి 6.30 గంటల వరకు అమ్మవారి అంతరాలయంలో 108 స్వర్ణపుష్పాలతో జరిగే ఈ పూజలో భక్తులు రూ. 2,500 చెల్లించి పాల్గొనవచ్చు. కేవలం ఏడు టిక్కెట్లు మాత్రమే ఇస్తారు.

రోజూ సాయంత్రం 6 గంటల నుంచి 6.30 గంటల వరకు హారతుల సమయం. ఈ సమయంలో అమ్మవారి హారతులు తిలకించేందుకు రూ. 200 టిక్కెట్టు తీసుకుంటే.. ఒక టిక్కెట్టుపై ఇద్దరు చొప్పున అనుమతిస్తారు. స్థలాభావం కారణంగా కేవలం 20 టిక్కెట్లు మాత్రమే రోజూ సాయంత్రం 4 గంటల నుంచి దేవస్థానం అధికారులు కౌంటరులో విక్రయిస్తారు. దసరా ఉత్సవాలు, భవానీదీక్షలు, బ్రహ్మోత్సవాల సమయంలో కాకుండా ఈ పూజలు నిర్వహించుకోవచ్చు. పూజలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి శేషవస్త్రం, రవిక, లడ్డూప్రసాదం అందజేస్తారు.

దేవస్థానంలో నిర్వహించే పూజలు: ఇంద్రకీలాద్రిపై దేవస్థానంలో పరిమిత దినాల్లో నిర్వహించే ప్రత్యేక పూజల్లో భక్తులు ఉచితంగా పాల్గొనవచ్చు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు దర్బారు సేవ, ఆదివారం సాయంత్రం 7 గంటల నుంచి 8 గంటల వరకు ప్రత్యేక సేవలు జరుగుతాయి. శనివారం సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు క ృష్ణానదీ తీరాన దుర్గాఘాట్‌లో క ృష్ణమ్మకు పంచహారతులు ఇస్తారు. ఈ హారతులను భక్తులంతా తిలకించవచ్చు. దసరా రోజుల్లో భవానీలకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేస్తారు.

అన్నప్రసాద వితరణ: 1991 నుంచి ఇంద్రకీలాద్రిని దర్శించుకునే భక్తులకు శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తోన్నారు. భక్తులు అందించిన విరాళాలను బ్యాంకుల్లో డిపాజిట్ చేసి వాటిపై వచ్చే ఆదాయంతో రోజూ 5 వేల మందికి ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ అన్నప్రసాద వితరణ చేస్తున్నారు.

రవాణా సౌకర్యాలు: విజయవాడ.. రైలు.. రోడ్డు.. విమాన మార్గాల్లో అనుసంధానమై వుంది. కోల్‌కతా- చెన్నై జాతీయరహదారిపై ఉన్న నేపథ్యంలో విజయవాడకు దేశం నలుమూలల నుంచి రోడ్డుమార్గంలో చేరడం చాలా సులభం. ఆపై ఇక్కడి పండిట్ నెహ్రూ సెంట్రల్ బస్‌స్టేషన్ నుంచి ఇంద్రకీలాద్రిపైకి ప్రతి 10 నిమిషాలకో సిటీ/ మెట్రో బస్సు చొప్పున ఉన్నాయి. అలాగే ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయి. సొంత వాహనాల ద్వారా అమ్మవారి సన్నిధికి చేరుకోవచ్చు. అలాగే విజయవాడ రైల్వేస్టేషన్ నుంచి ఆర్టీసీ మెట్రో బస్సులతో పాటు ప్రైవేటు ఆటోలు.. క్యాబ్‌లు విస్త ృతంగా లభిస్తాయి. గన్నవరం విమానాశ్రయం ద్వారా కూడా సుదూర ప్రాంతాల వారు సులభంగా విజయవాడ-ఇంద్రకీలాద్రిని చేరవచ్చు. వసతి సౌకర్యం: ఇంద్రకీలాద్రిపై మేడపాటి గెస్ట్‌హౌస్.. ఇంద్రకీలాద్రి గెస్ట్‌హౌస్‌ల్లో కలిపి మొత్తం (ఏసీ.. నాన్ ఏసీ) 55 గదులు భక్తులకు అందుబాటులో ఉన్నాయి. వీటిని రోజుకు కనిష్ఠంగా రూ. 500 నుంచి గరిష్ఠంగా రూ. 1200 చొప్పున రుసుంతో కేటాయిస్తారు. ఇవి కాకుండా విజయవాడ నగరంలో పలు ప్రభుత్వ.. ప్రైవేటు వసతిగ ృహాలు అందుబాటులో ఉన్న నేపథ్యంలో వసతి గురించి భక్తులు ఇబ్బంది పడాల్సిన పనిలేదు. మరిన్ని వివరాలకు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం వెబ్‌సైట్‌ను చూడవచ్చు.

# అదిగదిగో శ్రీశైలము



శ్రీశైల క్షేత్రం... శైవక్షేత్రాల్లో తలమానికమైనది. ఆది, మధ్యాంత రహిత పరబ్రహ్మకు పవిత్ర చిహ్నంగా లింగాన్ని పూజించడం సనాతన ధర్మంలోకనిపిస్తుంది. శివుణ్ణి నిగమాగమ పద్ధతుల్లో ఆరాధించే సంప్రదాయంలో లింగార్చనకు విశిష్ట స్థానం ఉంది. అనాది నుంచి రుషులూ, మునులూ శివలింగాన్ని జ్యోతి స్వరూపంగా భావిస్తారు.

### భ్రమరాంబ వెలసిన క్షేత్రం

మనదేశంలో పన్నెండు జ్యోతిర్లింగ క్షేత్రాలు ఉన్నాయి. 'సౌరాష్ట్రే సోమనాథంచ..' అని ఆరంభమయ్యే శ్లోకంలో 'శ్రీశైలే మల్లికార్జునం' అంటూ భ్రమరాంబికా సతీ హ ృదయేశ్వరుడి ప్రస్తుతి కనిపిస్తుంది. దేవీ నవరాత్రుల్లో ఆదిపరాశక్తికి నవమరూపంగా భ్రమరాంబను ఆరాధించడం శాక్తేయులకు పరమ పవిత్రం. అరుణుడనే రాక్షసుడు గాయత్రిని విస్మరించిన ఫలితంగా భ్రమర రథాంక ృతులతో ఆదిశక్తి అతణ్ణి సంహరించిన గాథ ప్రాచుర్యంలో ఉంది. ఆదిశక్తి కొలువుదీరిన పద్దెనిమిది శక్తి పీఠాల్లో భ్రమరాంబ వెలసిన శ్రీశైలానికి ప్రత్యేక స్థానం ఉంది.

### సకల వేదాలకూ మూలాధారం

జ్యోతిర్లింగ, శక్తి పీఠాలు ఒకే గిరిశ ృంగం మీద వెలసిన పుణ్యక్షేత్రమైన శ్రీశైలం సకల లోకారాధ్యంగా భాసిల్లుతోంది. ఇది వేదాలకు ప్రాణాధారమని ధార్మికులు భావిస్తారు. చతుర్వేదాల్లోనూ యజుర్వేదానిది హ ృదయస్థానమనీ, అందులోని రుద్ర నమక మంత్రాలు ఆ వేదానికే హ ృదయం లాంటివనీ, అందులోని 'నమశ్శివాయ' పంచాక్షరి ఆ నమకానికే హ ృదయమనీ, దానికి ఆత్మలా శోభిల్లే శివనామం సకల వేదాలకూ మూలాధారమనీ వేదవిదులు ప్రవచించారు. అలాంటి శక్తిమంతమైన నామాన్ని అడుగడుగునా స్మరిస్తూ, భక్తులు చేసే శ్రీశైల యాత్ర, వేద దర్శనంతో సమానమని శాస్త్రాలు చెబుతున్నాయి.

### మల్లన్న సన్నిధికి చేరే మార్గం

లక్షా 47 వేల 456 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో - ఎనిమిది శ ృంగాలతో అలరారే శ్రీశైలంలో- నలభై నాలుగు నదులు, అరవై కోట్ల తీర్థరాజాలు, పరాశర, భరద్వాజాది మహర్షుల తపోవన సీమలు, చంద్ర కుండ, సూర్యకుండాది పుష్కరిణులు, స్పర్శవేదులైన లతలు, వ ృక్షసంతతులు, అనేక లింగాలు, అద్భుత ఔషధాలు ఉన్నాయని ప్రతీతి. గిరుల బారులను దాటి శ్రీశైల మల్లన్న సన్నిధికి చేర్చే దారి అత్యంత ఆహ్లాదకరం. పౌరాణిక ప్రశస్తికి గుర్తుగా సీతారాములు ప్రతిష్ఠించిన సహస్ర లింగాలు, పాండవులు సభక్తికంగా సంస్థాపించిన సద్యోజాతి లింగం, పంచపాడవ లింగాలు పూజలందుకుంటున్నాయి. మరే క్షేత్రానికీ లేని ప్రత్యేకత శ్రీశైల క్షేత్రానికి ఉంది. పూజారంభంలో సంకల్పంలో శ్రీశైల క్షేత్రానికి ఏ దిశలో కూర్చొని తాము భగవదారాధనచేస్తున్నదీ విధిగా పేర్కొనడం ఈ క్షేత్ర ప్రామాణికతకు నిదర్శనం. బ్రహ్మగిరి, విష్ణుగిరి, రుద్రగిరి అనే మూడు పర్వతాలకు పాదాభివందనం చేస్తూ తన చరణ కింకిణుల సవ్వడితో వేదఘోషను స్ఫురింపజేసే క ృష్ణవేణి పాతాళగంగ పేరుతో ఉత్తరవాహినిగా ప్రవహిస్తోందిక్కడ. శ్రీశైలం ఎప్పుడు వెలసిందీ స్పష్టంగా తెలియజేసే ఆధారాల్లేవంటారు. అష్టాదశ పురాణాల్లోనూ భారత రామాయణాది ఇతిహాసాల్లోనూ శ్రీశైల వైభవం స్తుతుల్ని అందుకొంది. సంస్క ృత, ఆంధ్ర, కన్నడ, మరాఠీ గ్రంథాల్లో ఈ క్షేత్ర వర్ణనలున్నాయి. ఆయా భాషల కవులు శ్రీగిరిని కీర్తిస్తూ వ్యోమకేశ, హైమవతుల సంధ్యా సుందర న ృత్యాన్ని సమనోజ్ఞంగా అభివర్ణించారు. అరవై నాలుగు అధ్యాయాలున్న స్కాందపురాణంలోని శ్రీశైల ఖండం, ఈ క్షేత్ర మహత్తును వివరిస్తోంది. ఈ క్షేత్ర ప్రశాంతతకు ముగ్ధులైన ఆదిశంకరులు కొంతకాలం ఇక్కడ తపస్సు చేసి, 'శివానంద లహరి'ని రచించి, మల్లికార్జునుడికి పూజాసుమాలు అర్పించారు. భ్రమరాంబ సన్నిధిలో శ్రీ చక్రాన్ని ప్రతిష్ఠించారు. దత్తావతార పరంపరలో భక్తుల పూజలందుకొనే న ృసింహ సరస్వతీ స్వామి శ్రీశైల మహత్యాన్ని వివరిస్తూ తన పాదుకల్ని పట్టుకొన్న తంతుడు అనే భక్తుడికి ఈ క్షేత్ర దర్శన భాగ్యాన్ని కలిగించినట్లు 'గురు చరిత్ర' చెబుతోంది. ఆ స్వామీజీ తన అవతారాన్ని సైతం ఇక్కడి పాతాళగంగలో పరిసమాప్తి గావించి, కదలీవనంలో గుప్తరూపంలో ఉన్నట్లు దత్తభక్తులు విశ్వసిస్తారు. క ృతయుగంలో హిరణ్యకశిపుడు శ్రీశైలాన్ని తన పూజా మందిరంగా చేసుకొన్నాడనీ, త్రేతా యుగంలో రామ చంద్రుడు రావణుణ్ణి వధించిన తరవాత బ్రహ్మహత్యా దోషాన్ని పోగొట్టుకోవడానికి సతీసమేతంగా ఈ క్షేత్రాన్ని దర్శించి, సహస్రలింగాల్ని ప్రతిష్ఠించి, అర్చించాడనీ ప్రతీతి.

# సువర్ణ శోభితం... సత్యదేవుని ఆలయం

**కోరిన కోర్కెలు తీర్చే భక్త వరదుడు అన్నవరం- శ్రీ వీరవెంకట సత్యనారాయణస్వామి. 'అన్న'వరాలు ఇచ్చే స్వామిగా, భక్తుల కొంగు బంగారంగా తూర్పుగోదావరి జిల్లా అన్నవరం సత్యనారాయణస్వామి దేవస్థానం ప్రసిద్ధికెక్కింది. సత్యనారాయణస్వామికి కుడిపక్కన ఈశ్వరుడు, ఎడమ పక్కన అనంతలక్ష్మి అమ్మవారు దర్శనమిస్తారు. ఇక్కడ స్వామివారిని రెండు అంతస్తుల్లో దర్శించుకోవాల్సి ఉంటుంది. మొదటి అంతస్తులో స్వామివారి మూలస్తంభం. పాదాలు దర్శించుకొని.. మెట్లపైగా పైఅంతస్తుకు వెళితే శ్రీసత్యనారాయణస్వామి మహేశ్వరుడు.. అనంతలక్ష్మి అమ్మవారు ఒకే పీఠంపై కనువిందు చేస్తారు. ఇలా ఒకే పీఠంపై శివ-కేశవులు, అమ్మవారు కనిపించే ఆలయం మరెక్కడా లేదు!**

ఇక్కడ రోజూ సుప్రభాత సేవ మొదలు పలు ప్రత్యేక కార్యక్రమాలు, ఉత్సవాలు నిర్వహిస్తుంటారు. నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. ప్రధానంగా వివాహాది శుభకార్యాలకు ఈ ఆలయం ఎంతో ప్రసిద్ధి చెందింది. కొత్తగా పెళ్లైన దంపతులు తప్పనిసరిగా సత్యదేవ వ్రతం చేయడం తెలుగు ప్రజల సంప్రదాయ. ఈ వ్రత విశిష్టతను పురాణాల్లో సైతం వివరించారు. ఆ మేరకు ఇక్కడ రోజూ సత్యదేవ వ్రతాలు, తిరుమల తరహాలో.. నిత్య కల్యాణాలు జరుగుతుంటాయి.

### క్షేత్ర చరిత్ర/ స్థల పురాణం

తూర్పు గోదావరి జిల్లా తుని పట్టణానికి సుమారు 15 కి.మీ.ల దూరంలోని రత్నగిరి పర్వతంపై 1891-ఖర నామ సంవత్సరంలో శ్రావణ శుద్ధ విదియ రోజున ఒక అంకుడు చెట్టు కింద తాను వెలుస్తానని సమీపంలోని గోర్స దివాణం జమీందార్ రాజా ఇనుగంటి వెంకట రామరాయలకు శ్రీసత్యనారాయణస్వామి స్వయంగా కలలో కనిపించి చెప్పారని ఆలయ చరిత్ర ద్వారా తెలుస్తోంది. ఈ విషయాన్ని ఆ రాజా తమ గ్రామపెద్దలకు వివరించగా.. అంతా కలిసి స్వామి విగ్రహాల కోసం వెతికారు. కలలో చెప్పినట్లుగా అంకుడు చెట్టు వద్ద శ్రీసత్యదేవుడు అనంతలక్ష్మి అమ్మవార్ల విగ్రహాలు దొరికాయి. తాత్కాలికంగా అక్కడ పందిరి వేసి విగ్రహాలు ప్రతిష్ఠించారు. ఆ తర్వాత ప్రధానాలయం నిర్మించారు. మరోసారి జీర్ణోద్ధరణ చేసి ఇప్పుడున్న ఆలయాన్ని, రాజగోపురాన్ని నిర్మించారు.

### దర్శన వేళలు

ఉదయం 6గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు సర్వదర్శనాలు ఉంటాయి. ఈ సమయంలో భక్తులు స్వామిని దర్శించుకోవచ్చు. ఇక్కడ స్వామివారి దర్శనం అందరికీ ఉచితమే. దర్శన సమయంలో విరామం: రోజూ స్వామివారికి మహానివేదన కోసం... మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 30 నిమిషాల పాటు దర్శనాలు ఆపేస్తారు. నివేదన అనంతరం మళ్లీ కొనసాగిస్తారు.

### ప్రత్యేక పూజలు, టికెట్ల వివరాలు

ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహిస్తారు.

సాధారణ వ్రతమైతే రూ. 150, ప్రత్యేక వ్రతమైతే రూ.300, ధ్వజస్తంభం వద్ద చేసేందుకు రూ. 700, విశిష్ట వ్రతమైతే.. రూ. 1500 చొప్పున రుసుం చెల్లించాలి

వ్రతం చేయించుకునే భక్తులు కొబ్బరికాయలు, అరటిపళ్లు తీసుకొస్తే సరిపోతుంది. మిగతా పూజా సామగ్రి ప్రసాదం, స్వామివారి రూపు, పసుపు, కుంకుమ, తమలపాకులు తదితర పూజా సామగ్రిని దేవస్థానమే సమకూర్చుతుంది. వ్రతకర్తలైన భార్యాభర్తలతో పాటు వారి పిల్లల్ని అనుమతిస్తారు.

విశేషాంశాలు.. పరిసరాల్లోని ఉపాలయాలు: కొండదిగువున ఘాట్‌రోడ్డు ప్రారంభంలో గ్రామ దేవత శ్రీ నేరేళ్లమ్మ తల్లి ఆలయం, తొలిమెట్టు వద్ద శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం, కొండపైకి వచ్చే మెట్ల మార్గం మధ్యలో వనదుర్గ అమ్మవారి ఆలయం, రత్నగిరి కొండపై క్షేత్రపాలకుడు శ్రీ సీతారామచంద్రమూర్తి ఆలయం ఉన్నాయి. అన్నింటిలో దర్శనం ఉచితం. అలాగే ఇక్కడున్న పంపా జలాశయంలో నౌకా విహారం... ఫలభా యంత్ర(సన్ డయల్) సందర్శన పర్యాటకుల్ని విశేషంగా ఆకట్టుకుంటాయి. అన్నవరం సత్యదేవుని ప్రసాదానికి విశేష ప్రాధాన్యం ఉంది. దూరప్రాంత భక్తులు ప్రత్యేకంగా ఈ ప్రసాదాన్ని భక్తిశ్రద్ధలతో తమ బంధువులు... సన్నిహితుల కోసమని తీసుకెళ్తుంటారు. అన్నవరం శ్రీ సత్యదేవునికి నిర్వహించే నిత్యపూజల సమయాలు:లి రోజూ తెల్లవారుజామున 4 గంటలకు సుప్రభాత సేవ



మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన

సాయంత్రం  గంటలకు ధూపసేవ

రాత్రి 7 గంటల నుంచి 8 గంటల వరకూ దర్బారు సేవ

రాత్రి 8.30 గంటల నుంచి 9 గంటల వరకూ ఏకాంత సేవ

పూజల్లో పాల్గొనేందుకు రుసుముల వివరాలు:లి పౌర్ణమికి నిర్వహించే ప్రత్యంగిర హోమంలో పాల్గొనేందుకు రూ.558

ు, అమ్మవార్ల దర్శనానంతరం ఘనాపాఠీల ఆశీర్వచనానికి రూ. 558

పవళింపుసేవలో పాల్గొనేందుకు.. రూ. 50

స్వామివారి శాశ్వత కల్యాణం(పదేళ్లు మాత్రమే) ఏటా భక్తులు కోరిన ోజున నిర్వహించేందుకు రూ. 10వేలు

లి శ్రీ స్వామివారి వ్రతం(పదేళ్లు) ఏటా భక్తులు కోరిన రోజున నిర్వహించేందుకు రూ. 7 వేలు

స్వామివారి శాశ్వత నిత్యపూజ(పదేళ్లకు) ఏటా భక్తులు కోరిన రోజున నిర్వహించేందుకు రూ. 500

ఆలయ మూర్తులకు నిర్వహించే ఇతర సేవలు:రోజూ ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకూ శ్రీ స్వామివారికి నిత్యకల్యాణం జరుగుతుంది. ఇందులో పాల్గొనదల్చిన భక్తులు రూ. 1,000 రుసుం చెల్లించాలి. ఆ మేరకు దేవస్థానమే పూజాసామగ్రి సమకూరుస్తుంది. అనంతరం కల్యాణంలో పాల్గొన్న భక్తులందరికీ స్వామివారి కండువా, జాకెట్టు ముక్క, ప్రసాదం, బంగీ ప్రసాదం అందజేస్తారు.

శ్రీ స్వామివారి మూలవరులకు అభిషేకం(ప్రతి నెలా ముఖ నక్షత్రం రోజున)రూ. 3,000 టిక్కెట్‌పై అనుమతిస్తారు.

రత్నగిరిపై సప్త గోపూజ నిత్యం జరుగుతుంది. రూ. 116 రుసుం చెల్లించాలి.

శ్రీ సత్యనారాయణస్వామివారి మూలవరులకు స్వర్ణపుష్పార్చన. 108 బంగారు పుష్పాలతో పూజచేసి ప్రసాదం అందిస్తారు. దీనికి రూ. 3 వేలు రుసుముగా చెల్లించాలి.

ఉపాలయాల్లో నిర్వహించే పూజలు: ప్రతి శుక్రవారం రత్నగిరిపై ఉన్న వనదుర్గ అమ్మవారి ఆలయంలో చండీహోమం జరుగుతుంది. ఇందులో పాల్గొనేందుకు భక్తులు ఒక్కొక్కరికి రూ. 558 చెల్లించాలి.

ప్రత్యేక రోజుల్లో విశిష్ట పూజలు: చైత్రశుద్ధ పాడ్యమి పంచాంగ శ్రవణం, చైత్రశుద్ధ అష్టమి నుంచి బహుళ పాడ్యమి వరకూ శ్రీరామనవమి కల్యాణ ఉత్సవాలు జరుగుతాయి.

## ఎడిటోరియల్

# మీడియా చేసిన యుద్ధం

కశ్మీర్‌లోని పహల్గాంలో ఏప్రిల్ 22వ తేదీన పర్యాటకులపై పాకిస్తాన్ ప్రేరేపిత టెర్రరిస్టులు దాడిచేసి 26 మందిని పొట్టన పెట్టుకున్న సంఘటనలో పొరుగు దేశానికి మరోసారి గట్టిగా బుద్ధి చెప్పడానికి భారత ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవడానికి రెండు వారాలు పట్టింది. నిజమే, ఇటువంటి ప్రధానమైన నిర్ణయం, దాదాపుగా పొరుగుదేశం మీద యుద్ధం చేస్తున్నంత పెద్ద నిర్ణయం తీసుకోవడానికి కేంద్రానికి అంత సమయం పట్టడంలో ఆశ్చర్యం లేదు. అసలు ఆ విషాదం నుంచి దేశం తేరుకోవడానికే వారం రోజులు పట్టి ఉంటుంది. ఇప్పటికీ ఇంకా ఈ దేశప్రజల కళ్ళల్లో ఆ దృశ్యాలు మెదులుతూనే ఉంటాయి. అయితే కేంద్ర ప్రభుత్వం బాధ్యతగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడానికి సమయం తీసుకున్నదే తప్ప మన భారతదేశ మీడియాకు మాత్రం అంత ఓపిక లేదు. సంఘటన జరిగిన మరునాటి నుండే మన మీడియా.. ముఖ్యంగా 24 గంటల వార్తా ప్రసారాలు చేసే న్యూస్ ఛానళ్లు పాకిస్తాన్ మీద యుద్ధం ప్రకటించేసాయి. 'ఇంకా ఆలస్యం దేనికి? యుద్ధం మొదలు పెట్టండి' అని చెప్పి కేంద్ర ప్రభుత్వాన్ని గదమాయిస్తున్న, సలహాలిస్తున్న ప్రసారాలు అనేకం మనకి ఈ పక్షం రోజుల్లో కనిపించాయి, వినిపించాయి.'ఎటువంటి నియంత్రణలకు అవకాశం లేని మాధ్యమాల పేరిట చలామణి అవుతున్న సామాజిక వేదికల బాధ్యతరాహిత్యం గురించి కుప్పలుతెప్పలుగా ఫిర్యాదులు వచ్చి పెద్దయెత్తున చర్చ జరుగుతున్న సమయంలో, ఎంతో కొంత నియంత్రణకు లోబడి పని చేస్తాయి అనుకుంటున్న, ప్రధాన స్రవంతి మీడియాగా చెప్పుకుంటున్న 24 గంటల వార్తా ప్రసారాలు సాగించే ఛానళ్ళ నిర్వాకం ఈ పక్షం రోజుల్లో చూసినవాళ్ళు, ఆ హింసను అనుభవించిన వాళ్ళు వీటిని నియంత్రించడం ఎలా అనే ఆలోచనలో పడ్డారు.వార్తాపత్రికలు తమ సర్క్యులేషన్లను, వార్తాప్రసార మాధ్యమాలు తమ టీఆర్పీలను (వీక్షకుల సంఖ్య) పెంచుకోవడానికి సంచలనాలకోసం పాకులాడటం కొత్త విషయం ఏమీ కాకపోయినా ఇటువంటి విపత్కర పరిస్థితుల్లో వాటి ఈ వ్యవహార శైలి తీవ్ర విమర్శలకు గురవుతున్నది. కొంతలో కొంత ప్రింట్ మీడియా సంయమనం పాటిస్తున్నప్పటికీ, 24 గంటల న్యూస్ ఛానళ్ళు మాత్రం రెచ్చిపోయి తమకు తోచిన విధంగా అసత్యాలు, అర్ధసత్యాలు, అభూతకల్పనలను దేశ ప్రజల చెవులు చిల్లులు పడేట్టు అరిచి చెప్తున్నాయి. 'ఆపరేషన్ సిందూర్' జరుగుతున్న క్రమంలో ఒక మీడియా హౌస్ సంపాదకవర్గ సమావేశంలో అధికారికంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే బ్రీఫింగుకు సంబంధించిన వార్తలు మాత్రమే ప్రచురించాలన్న ప్రతిపాదన చర్చకు వచ్చినప్పుడు..అలా అయితే పేజీలు నింపడం ఎలా? అన్న సందేహాలు వ్యక్తం అయ్యాయట. 24 గంటలలో ఒకసారి మాత్రమే ఉదయంపూట పాఠకుల చేతికి అందే దినపత్రికల పరిస్థితే ఇలా ఉంటే ప్రసార మాధ్యమాలు 24 గంటలు ఏం చూపించాలి, ఏం మాట్లాడాలి? అందుకే ఒకరు ఇస్లామాబాద్ పని అయిపోయిందంటే, మరొకరు లాహోర్ మట్టి కొట్టుకుపోయిందని, ఇంకొకరు కరాచీ కనిపించకుండాపోయిందని మసాలాలు దట్టించి వార్తలు ప్రసారం చేయడం మనం 'ఆపరేషన్ సిందూర్' మొదలయినప్పటినుండి చూస్తున్నాం. పాకిస్తాన్ పని అయిపోయిందని ఒక ప్రముఖ పాత్రికేయుడు వ్యాఖ్యానిస్తే, ఆ దేశ ప్రధానమంత్రి ఇల్లు వదిలి పారిపోయాడని మరొక వార్త ఛానల్ చెబుతుంది. లేదు, ఆ దేశంలోని ప్రముఖులంతా బహరిన్‌కు తట్టాబుట్టా సర్దుకుని వెళ్ళిపోయారని ఇంకొక ఛానల్ చెప్తుంది. అసలు జరుగుతున్నది ఏమిటి? ఈ దేశ ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత.. అందులోనూ వాస్తవాలు తెలియజేయాల్సిన బాధ్యత తన మీద ఉందన్న విషయం మీడియా మరిచిపోయింది. దానికి కారణం.. అసలు ఏం జరుగుతుందో పూర్తిగా తెలియకపోవడం, తెలుసుకునే ప్రయత్నం చెయ్యకపోవడం. సీనియర్ పాత్రికేయురాలు కల్పనాశర్మ ఒకచోట రాసినట్టు భారతదేశాన్ని తీవ్రమైన టెర్రరిజం అనే మబ్బులు కమ్మేసి ఏం జరుగుతుందో కనిపించని, ఏ శబ్దాలు వినిపించని వేళ మన మీడియా పుంఖానుపుంఖాలుగా కథనాల్ని వండి వార్చేస్తున్నది.నిజానికి ఏం జరుగుతున్నది? పహల్గాం మారణకాండ అనంతరం భారత ప్రభుత్వం పాకిస్తాన్‌లోని తొమ్మిది టెర్రరిస్ట్ కేంద్రాలను టార్గెట్‌గా చేసుకొని చేసిన దాడి, ఆ దాడిలో 100 మంది వరకు మృతి చెందిన విషయం, దానికి జవాబుగా భారత భూభాగంపైకి పాకిస్తాన్ ప్రయోగిస్తున్న డ్రోన్లను మట్టికరిపించే పనిలో భారత సైనిక బలగాలు పనిచేస్తున్నాయి. దీనికి సంబంధించి గత మూడు రోజులుగా సైన్యానికి సంబంధించిన ఉన్నతాధికారులు అధికారికంగా పత్రికా సమావేశాలు నిర్వహించి వివరాలు వెల్లడిస్తూనే ఉన్నారు. అది మాత్రమే రాసి ఊరుకుంటే 24 గంటలు న్యూస్ ఛానల్ నడపడం ఎలా? వీక్షకుణ్ని మరో ఛానల్ వైపు వెళ్లకుండా ఆపడం ఎలా? ఇదీ ఇవాళ మెజారిటీ న్యూస్ ఛానల్ పరిస్థితి దేశంలో. ప్రభుత్వం వెల్లడించిన సమాచారాన్ని మాత్రమే ప్రజలకు తెలిపి ఊరుకుంటే అది మీడియా బాధ్యతా ఎలా అవుతుందని ఆ మాధ్యమాల వాళ్లు ప్రశ్నించవచ్చు. నిజమే.. మామూలు పరిస్థితుల్లో అయితే ప్రభుత్వం అందించే సమాచారంలో ఎంతవరకు నిజం ఉందో తెలుసుకుని అసలు వాస్తవాలను ప్రజలకు తెలియజెయ్యాల్సిన బాధ్యత మీడియాది. ఆ పని మీడియా చేస్తున్నట్టు కనిపించదు. ఇటువంటి యుద్ధ వాతావరణం ఉన్న సమయలో ఆ అవకాశాలు కూడా తక్కువే ఉంటాయి. అందుకని మనం చేస్తున్నదేమిటి.. చర్చల పేరిట గాలి పోగు చేసి వీక్షకుల మీదకు వదులుతున్నాం.ఇందులో కొన్ని మినహాయింపులు లేవని చెప్పలేం, అయితే అవి చాలా స్వల్పం. కేంద్రప్రభుత్వం కూడా ఈ మెజారిటీ న్యూస్ ఛానళ్ళు రోజుల తరబడి ప్రసారం చేసే అసత్యాలు, అర్ధసత్యాలు, అభూతకల్పనల జోలికి వెళ్లడం లేదు. నిపుణుల పేరుతో గంటల తరబడి తెలిసీ తెలియని విషయాలు చర్చించేవాళ్ళని కూడా ఎవరూ తప్పు పట్టడం కానీ, సరి చెయ్యడం కానీ జరగడం లేదు. చరిత్ర తీవ్ర వక్రీకరణలకు గురికావడానికి రేపు ఈ మాధ్యమాలవారు బాధ్యులు కాక తప్పదు.విశ్వసనీయత చెడకుండా వీలైనంతవరకు ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని వాస్తవాలను మాత్రమే ప్రజలకు అందించాలనే ఆలోచన కలిగిన, ఆ మార్గాన్నే నడుస్తున్న కొన్ని ఛానళ్లు లేదా కొన్ని డిజిటల్ వేదికలు సహజంగానే వెనుకబడిపోతున్నాయి. ఇలా యుద్ధోన్మాదంతో ఊగిపోతున్న ఛానళ్ళను వదిలేసి విచిత్రంగా 'ది వైర్' వంటి డిజిటల్ ఛానల్‌ను ఆ ఛానల్ యాజమాన్యానికి సమాచారం లేకుండా 2000 సంవత్సరం ఐటీ చట్టం కింద బ్లాక్ చేసినట్టు సర్వీస్ ప్రొవైడర్ ద్వారా తెలియజేయడం,ఏ కారణం చేతనో ఒక రోజు తర్వాత మళ్లీ దాన్ని పునరుద్ధరించడం చూసాం. సమాచారం తెలుసుకునేందుకు భారత రాజ్యాంగం ఈ దేశప్రజలకు ఇచ్చిన హక్కును కాపాడే బాధ్యతను మాత్రమే నిర్వర్తించాల్సిన మీడియా ఆ పని మాత్రం మరిచిపోయి ఆశ్శరభ శరభ అంటూ శివాలెత్తిపోతున్న వేళ వాటిమీద ఏ చర్యా లేకుండా వదిలేసి, సత్యాన్ని ఒకటికి రెండుసార్లు సరిచూసుకొని ప్రసారం చేసే, ప్రచురించే ఇటువంటి మాధ్యమాలకు ఆటంకాలు సృష్టించడం పత్రికాస్వేచ్ఛకు భంగం కలిగించడమే అనడంలో సందేహం లేదు. భారతదేశం మీద పాకిస్తాన్ చేస్తున్నటువంటి దుశ్చర్యలు ఇవాళ కొత్తగా జరుగుతున్నవేమీ కాదు. దానికి దీటుగా సమాధానం చెప్పేందుకు భారతదేశం వైపు నుంచి కూడా చర్యలు జరగడం ఇవాళ కొత్త ఏమీ కాదు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో కనీసం మూడు సందర్భాలలో 'ఆపరేషన్ సిందూర్' వంటి భారీ జవాబులు భారతదేశం ఇచ్చింది. మన మీడియా, పొరుగుదేశ ప్రభుత్వం ఇప్పుడు జరుగుతున్న దానిని యుద్ధం అంటున్నాయి కానీ భారత ప్రభుత్వం దీన్ని యుద్ధం అని అనకపోవడం గమనార్హం.మొత్తానికి తాత్కాలికంగానయినా ఇది రాయడం పూర్తవుతున్న సమయాన ఇరు దేశాలూ కాల్పుల విరమణకు అంగీకారం ప్రకటించాయి.

# ఆపదవేళ.. అన్నీ అందేలా%



పాకిస్థాన్ పెంచి పోషిస్తున్న ఉగ్రమూకల స్థావరాలను నేలమట్టం చేయాలని ఆపరేషన్ సిందూర్‌ను భారత్ అప్రతిహతంగా చేపట్టగా, పాకిస్థాన్ మాత్రం సుదీర్ఘ పోరును కోరుకున్నట్టయితే దానిని ఎదుర్కోడానికి భారత్ సర్వదా సిద్ధంగానే ఉంది. ఆర్థికంగా, లాజిస్టిక్‌గా సౌకర్యవంతంగానే ఉంది. అతి ముఖ్యమైన చమురు, గ్యాస్ దిగుమతులు 30 నెలలపాటు కొనసాగించడానికి అలాగే ఇతర ముఖ్యమైన దిగుమతులు ఏడాదిపాటు కొనసాగించడానికి కావలసి విదేశీ మారక నిల్వలు భారత్ వద్ద ఉన్నాయి.ఇక ఆహార భద్రతకు సంబంధించి గోధుమలు, వరి నిల్వలు ప్రభుత్వ సౌకర్యవంతమైన స్థాయికి మించి ఉన్నాయి. దేశంలో పటిష్టమైన, వైవిధ్యమైన ఉత్పాదక రంగం నెలకొని ఉంది. అభివృద్ధి రేటు పైస్థాయిలో ఉండగా, ద్రవ్యోల్బణం నియంత్రణలో ఉంది. కానీ ఇది సంతృప్తి చెందాల్సిన సమయం కాదు. సంఘర్షణలో ఎదురయ్యే అన్ని పరిస్థితులకు బడ్జెట్ వేసుకోక తప్పదు. అంటే కీలకమైన మౌలిక సౌకర్యాలపై ఓ కన్నేసి ఉంచాలి.అందువల్ల ఆకస్మిక ప్రణాళికలను ఎప్పటికప్పుడు రూపొందించుకోవడం ముఖ్యం. ఈ నేపథ్యంలో నిత్యావసరాల సరఫరా వ్యవస్థకు ఎలాంటి విఘాతం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దీన్ని దృష్టిలో పెట్టుకుని ప్రధాని మోడీ జాతీయ స్థాయిలో ఎంతవరకు మనం సన్నద్ధంగా ఉన్నామో వివిధ మంత్రిత్వ శాఖల సెక్రటరీలతో గురువారం సమీక్షించారు. భారీ సంఘర్షణలో ఎలాంటి అవాంతరాలు లేకుండా నిత్యావసరాలు, ఇతర ముఖ్యమైన సేవలు ప్రజలకు అందేలా గట్టిగా నమ్మకం కల్పించేలా పనిచేయాలన్నారు. సరఫరా వ్యవస్థ ప్రధానంగా ప్రైవేట్ రంగంపైనే ఆధారపడినప్పటికీ, కలుపుకుని పోవడం కీలకం. జాతీయ ప్రయోజనాల విషయంలో భారతీయులు వెనుకంజవేయరన్న విశ్వాసం ఉన్నప్పటికీ, వీటన్నిటినీ ఒక మార్గంలో ముందుకు తీసుకెళ్లడం ఒక సవాలు. ఈ పరిస్థితుల్లో భారత్‌పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు పెరుగుతుండడంతో దేశం గోధుమ, చక్కెర, వంటనూనెలు నిల్వలు కావలసినంత సమకూర్చుకుంది. ఇవి అత్యవసర సమయంలో అవసరాలకు సరిపోతాయి.ముడి చమురు నిల్వలు కూడా తగినంత స్థాయిలో ఉన్నాయి. దేశంలో ప్రస్తుతం 70 రోజులకు సరిపడే ముడి చమురు, 74 రోజులకు సరిపడే పెట్రోలియం నిల్వలు ఉన్నాయి. దేశం మొత్తం మీద వినియోగానికి 60 నుంచి 64 రోజులకు సరిపడే ఇంధనం నిల్వలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు కలిగి ఉన్నాయి. మరో తొమ్మిది రోజులకు అదనంగా కావలసిన ఇంధనాన్ని ఇండియన్ స్ట్రాటెజిక్ పెట్రోలియం రిజర్వు నిల్వ చేసింది. ఇంధనం ధరలు తగ్గుముఖంలో ఉండడంతో కొనుగోళ్లు వేగవంతం చేయడానికి ఒఎంసి ప్రయత్నిస్తోంది. ధరలు నిలకడగా లేనప్పుడు ఈ విధంగా కొనుగోళ్లు చేయడం పరిపాటిగా వస్తోంది. ప్రస్తుతం చాలినంత ముడి చమురు నిల్వలు ఉన్నాయని సహజవాయు మంత్రిత్వశాఖకు చెందిన అధికార వర్గాలు పేర్కొన్నాయి. ముడిచమురును సరఫరా చేసే దేశాలు అందుబాటులో ఉండడంతో ముడి చమురు నిల్వలు లోటు లేకుండా ఉండడం గమనార్హం. 2025 కు ముందు 27 దేశాలనుంచి చమురు నిల్వలను దిగుమతి చేసుకోగా, 2025 మొదట్లో 40 దేశాల నుంచి ముడిచమురు నిల్వలను దిగుమతి చేసుకుంది.ఈ ఏడాది జనవరిలో 1.48 శాతం వరకు దిగుమతులు తగ్గినప్పటికీ, ఫిబ్రవరి, మార్చి వచ్చే సరికి 6.6 శాతం నుంచి 9.04 శాతం వరకు దిగుమతులు పెరిగాయి. ప్రత్యేక ప్రయోజనం కల్పించే వెహికల్ ఐఎస్ఆర్‌పిఎల్, మంత్రిత్వశాఖ కింది ఆయిల్ ఇండస్ట్రీ డెవలప్‌మెంట్ బోర్డు దేశం మొత్తం మీద మూడు ప్రాంతాల్లో ముడిచమురు నిల్వలు చేస్తోంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం, కర్ణాటకలోని మంగలూరు, పాడూరు (ఉడిపి సమీపాన) ప్రాంతాల్లో ఈ నిల్వలు ఉంటున్నాయి. అంతర్జాతీయ ఎనర్జీ ఏజెన్సీ ప్రమాణాల ప్రకారం సభ్యదేశాలు 90 రోజుల పాటు చేసుకున్న దిగుమతులకు సమానంగా ముడిచమురు నిల్వలను ఉంచుకోవచ్చు. ఇక ఆహార ధాన్యాల విషయాన్ని పరిశీలిస్తే ఆహార మంత్రిత్వశాఖ డేటా ప్రకారం ఏప్రిల్ 27 నాటికి దేశంలో మొత్తం 66.17 మిలియన్ టన్నుల గోధుమ, వరి ధాన్యాల నిల్వలు గిడ్డంగుల్లో ఉన్నాయి. 202324 లో 52 మిలియన్ టన్నులకు పైగా ఆహార ధాన్యాలను ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేశారు. సూక్ష్మంగా చెప్పాలంటే గోధుమ, వరి నిల్వలు ఏడాది కాలానికి సరిపడే ఉన్నాయి.ఈ ఏడాది మే 1 నాటికి చక్కెర ఉత్పత్తి గత ఏడాది కన్నా 18 శాతం తగ్గినప్పటికీ, రానున్న సీజన్‌లో అక్టోబర్ నాటికి చక్కెర ఉత్పత్తి నిల్వలు భారీగా అందుబాటులోకి వస్తాయని అంచనా వేస్తున్నారు. దేశం కొత్త చక్కెర సీజన్‌ను 202526 (అక్టోబర్ నుంచి సెప్టెంబర్ వరకు) దాదాపు 5.4 మిలియన్ టన్నుల చక్కెర నిల్వతో ప్రారంభించడానికి సిద్ధంగా ఉంది. అంటే రెండు నెలల వినియోగం కన్నా ఎక్కువ. ఇక పప్పు ధాన్యాల నిల్వలను పరిశీలిస్తే ఈ ఏడాది ఏప్రిల్ 1 నాటికి 1.8 మిలియన్ టన్నుల నిల్వలు ఉన్నాయి. సాధారణంగా 3.5 మిలియన్ టన్నుల వరకు నిల్వలు ఉంటాయి.అయితే పెసలు, బఠాణీలు అందుబాటులో ఉన్నాయి. కొత్త శనగ పంట ఇప్పటికే మార్కెట్‌లోకి వచ్చింది. అందువల్ల రానున్న నెలల్లో సరఫరాకు ఎలాంటి ఆటంకాలు ఉండబోవని పప్పుదినుసుల వ్యాపారులు భావిస్తున్నారు. ఇక ఖాద్య తైలాల నిల్వలు 1.6 మిలియన్ టన్నుల నుంచి 1.7 మిలియన్ టన్నుల వరకు ఉన్నాయి. వచ్చే 25 రోజుల వరకు వీటి సరఫరాకు ఎలాంటి ఢోకా ఉండదు. సాధారణంగా ఒక నెలకు సరిపడే నిల్వలను ముందుగానే జాగ్రత్త చేసి ఉంచుకుంటామని, కానీ ఇటీవల కాలంలో దిగుమతులు తగ్గాయని సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ వెల్లడించారు.

# తిరుగులేని భారతీయ నారీశక్తి



'పురుషుల విద్య, ఇతర నైపుణ్యాలను మహిళలకు కూడా అందిస్తే మన సమాజం త్వరితగతిన ప్రగతిని సాధిస్తుంది. ఏ దేశ పురోగతని లెక్కించాలంటే ముందుగా మహిళల అభివృద్ధితో పోల్చి చూడాలి' అంటూ బాబా సాహెబ్ అంబేద్కర్ అన్న మాటలు ఇటీవల రుజువయ్యాయి. పాకిస్థాన్‌తో ప్రస్తుతం జరుగుతున్న ఘర్షణ, దాడుల్లో ప్రధాన నాయకత్వం వహించింది మహిళలన్న విషయం మనం చూశాం. సోఫియా ఖురేషి, వ్యోమిక సింగ్ చాలా ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ఇది మహిళల సాధికారతకు నిదర్శనం. తాము ఎందులోనూ తక్కువ కాదని, సమానం మాత్రమే కాదని, అంతకన్న ఎక్కువని నిరూపించారు. సోఫియా ఖురేషి దేశంలోనే కాదు, ప్రపంచంలో ముఖ్యమైన సందర్భాల్లో భాగస్వామ్యం పొందారు. 2006లో కాంగోలో ఐక్యరాజ్య సమితి తరపున పీస్ కీపింగ్ మిషన్‌కు భారతదేశం తరపున నాయకత్వం వహించారు. వ్యోమిక సింగ్ చాలా సమయాల్లో వైమానిక దళంలో కీలక పాత్ర పోషించారు. ఇది మనం కళ్లారా చూసిన సంఘటనలు. వాళ్లిద్దరిని చూసి దేశం గర్విస్తున్నది. దేశంలో సగభాగం ఉన్న మహిళలు భూమి మీద, ఆకాశంలో సగమని ఇద్దరు సైనికాధికారులు మనకు రుజువు చేశారు.మహిళలు అన్ని రంగాల్లో రాణించగలరని ఈ సంఘటన మరోసారి రుజువు చేసింది. గత కొన్ని సంవత్సరాల వరకు సైన్యంలో మహిళలకు అంతగా ప్రాధాన్యం లేదు. అయితే చాలా సంవత్సరాల పోరాటం తర్వాత ప్రస్తుతం అన్ని విభాగాల్లోకి మహిళలకు అవకాశాలు కల్పిస్తున్నారు. ఇది కేవలం వారి ప్రతిభ ఆధారంగానే జరుగుతున్నది. భారత దేశంలో భవిష్యత్‌లో మహిళ శక్తిని అన్ని రంగాల్లో ప్రధానంగా చూడబోతోందనడానికి ఇది సాక్షం. గతంలో మహిళలకు, బాలికలకు ఎన్నో ఆంక్షలుండేవి. అయితే ఇన్ని పదుల సంవత్సరాల పోరాటం మహిళలను తల ఎత్తుకొని నిలబడేటట్టు చేసింది. మహిళా లోకం తల ఎత్తుకొని వాళ్లు నిలబడటం కాదు పురుషులు మహిళలను చూడాలంటే సమాన స్థాయిలో చూడటం కాదు, పురుషులు తల ఎత్తుకొని, వాళ్ల ఎదుగుదలను వీక్షించాల్సి వస్తుంది. ఇది శుభ పరిణామం. అంతేకాకుండా, విద్యా రంగంలో అమ్మాయిలు చూపిస్తున్న ప్రతిభ ఆశ్చర్యానందాలను కలిగిస్తున్నది. అది మెడిసిన్ కావచ్చు, ఇంజినీరింగ్ విద్య కావచ్చు. అన్నింట్లో బాలకలు, మహిళలు బాలురతో, పురుషులతో సమానం కాదు, కొన్ని సార్లు బాలికలదే హవా అంటూ దినపత్రికల్లో పతాక శీర్షికలు చదువుతున్నాం.దేశంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యూనియన్ పబ్లిక్ సర్వీసు కమిషన్ పరీక్షల్లో మహిళలు ప్రదర్శిస్తున్న ప్రతిభ సమాజాన్ని నివ్వెరపరుస్తున్నది. యుపిఎస్‌సి పరీక్షలు చాలా కష్టతరమైన పరీక్షగా ఉన్న విషయం అందరికీ తెలుసు. 1951లో మొదటిసారిగా యుపిఎస్‌సి పరీక్షల్లో ఒక మహిళ విజయం సాధించింది. 1927లో కేరళలోని ట్రావెన్‌కోర్ సంస్థానంలోని పతనంతిట్టలో జన్మించిన ఆమె పేరు అన్నరాజం. మద్రాసు రాష్ట్రంలోని చెన్నైలో ఎం.ఎ ఇంగ్లీషు చదివి, యుపిఎస్‌సి పరీక్ష రాసి విజయం సాధించింది. రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి, ఇంటర్వ్యూకు హాజరైంది. అయితే అప్పటి యుపిఎస్‌సి చైర్మన్ ఆర్ఎన్ బెనర్జీ నాయకత్వంలోని నిపుణుల బృందం అన్నరాజంను ఇంటర్వ్యూ చేసింది. ఆమె ఇంటర్వ్యూలో ఎంపికైన తర్వాత కూడా యుపిఎస్‌సి ఆమెకు ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్ (ఐఎఎస్) ఇవ్వడానికి నిరాకరించింది. దానికి బదులు ఇండియన్ ఫారిన్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) తీసుకోవాలని సూచించింది.అయితే అన్నరాజం ఆ సూచనను తిరస్కరించింది. దానితో వారికి అన్నరాజంకు ఐఎఎస్ ఇవ్వడం అనివార్యమైంది. ఆ తర్వాత ఆమె ముందుగా మద్రాసు రాష్ట్రంలో, ఆ తర్వాత ఢిల్లీలో చాలా కీలకమైన పదవులు పొంది దేశంలోనే మొదటి మహిళా ఐఎఎస్ అధికారిగా చరిత్ర సృష్టించింది. ఇది గతం అడ్డంకులు, అవరోధాలు, వివక్షలు, విమర్శలు అన్ని ఎదుర్కొని మహిళలు ఈ రోజు ఐఎఎస్ రంగం లో అద్వితీయమైన పురోగతిని సాధించారు.మహిళలు ఐఎఎస్ అధికారులుగా పనికి రారని 1951లో అన్నరాజంను అవమానపరిస్తే ఈ రోజు ఉప్పెన లాగా మహిళలు ఐఎఎస్ రంగాన్ని మహిళలదే అన్నట్టుగా విజయం సాధిస్తున్నారు. ఇందులో మహిళలకు రిజర్వేషన్ లేదు. పురుషులతో పోటీ పడాల్సిందే. గత పది సంవత్సరాల్లో ఐఎఎస్ రంగంలో మహిళలు సాధించిన ప్రగతి చూస్తే మన కళ్లను మనమే నమ్మలేం. 2018లో 24 శాతం మంది మహిళలు ఐఎఎస్‌లో ఎంపికైతే 2023 కు వచ్చేసరికి 34 శాతం వరకు ఎదిగారు.అయితే 2024 తుది పరీక్షల ఫలితాలను ఏప్రిల్ 22, 2025న ప్రకటించారు. అందులో మహిళలు 41 శాతం స్థానాలను సాధించారు.అంటే అయిదారు సంవత్సరాల్లో దాదాపు 17 శాతం ఎక్కువగా ఉద్యోగాలను సాధించుకున్నారు. అంతేకాకుండా గత నాలుగైదు సంవత్సరాలుగా చాలా సార్లు మొదటి రెండు స్థానాలను సాధించి, పురుషుల ఏకఛత్రాధిపత్యాన్ని దెబ్బకొట్టారు. 2024 సంవత్సరంలో జరిగిన పరీక్షల్లో మొదటి, రెండవ స్థానాలను సాధించడం మాత్రమే కాదు, మొదటి 25 మందిలో పదకొండు మంది మహిళలే. 2023 సంవత్సరంలో మొదటి ఐదు ర్యాంకుల్లో ఇద్దరు మహిళలే. ఇందులో మూడవ ర్యాంకు సాధించింది మన తెలంగాణ పాలమూరు బిడ్డ అనన్య రెడ్డి కావడం మనందరికీ తెలుసు. 2022 సంవత్సరంలో 25 మందిలో 14 మంది మహిళలు ర్యాంకులను సాధించుకున్నారు. ఇంకొక విషయం చెప్పుకోవాలి. మహిళల చైతన్యం, నిరంతర పోరాటాలు

# 86 గంటల 'యుద్ధం'లో
# భారత్ ఏం సాధించింది?

3మే 6 వైమానిక దాడి నుండి విరమణ వరకు.. 'యుద్ధం'లో భారత్ ఏం సాధించింది?
పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సింధూర్ మొదలుపెట్టినప్పటీ నుంచి కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరుదేశాలు ఓకే చెప్పేవరకూ బోర్డర్ దద్దరిల్లింది. ఇరుదేశాలు ఒకరిపై మరొకరు బాంబులు, మిస్సైళ్లతో దాడులకు తెగబడ్డారు. డ్రోన్లతోనూ విరుచుకుపడ్డారు. దీంతో సరిహద్దు ప్రాంతాలు శకలాల దిబ్బలుగా మారిపోయాయి.%జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సింధూర్ మొదలుపెట్టినప్పటీ నుంచి కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరుదేశాలు ఓకే చెప్పేవరకూ బోర్డర్ దద్దరిల్లింది. ఇరుదేశాలు ఒకరిపై మరొకరు బాంబులు, మిస్సైళ్లతో దాడులకు తెగబడ్డారు. డ్రోన్లతోనూ విరుచుకుపడ్డారు. దీంతో సరిహద్దు ప్రాంతాలు శకలాల దిబ్బలుగా మారిపోయాయి. చివరికి శనివారం(మే 10) సాయంత్రం నాటికి అధికారిక నిర్ణయం వెలువడింది.
కాల్పుల విరమణ, అంటే ప్రస్తుతానికి యుద్ధం ముగిసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ట్వీట్ నుండి మీడియాకు ఈ సమాచారం అందింది. దీనిని విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ ధృవీకరించారు. దీని ప్రకారం, పాకిస్తాన్ కాల్పుల విరమణకు చొరవ తీసుకుంది. మే 6వ తేదీ తెల్లవారుజామున 1.30 గంటల నుండి మూడున్నర రోజుల పాటు కొనసాగిన సైనిక చర్యలో భారతదేశం ఏమి సాధించిందో.. ఈ పరిస్థితిలో కాల్పుల విరమణ అంటే ఏమిటో తెలుసుకుందాం.
కాల్పుల విరమణ.., ఇది ఏ యుద్ధంలోనైనా విజయం, ఓటమి తర్వాత మూడవ పదం. ఇది యుద్ధాన్ని ముగించింది. భారతదేశం-పాకిస్తాన్ మధ్య యుద్ధం తీవ్రతరం అవుతున్న 86వ గంటలో ఈ మూడవ పదం కాల్పుల విరమణ ఉద్భవించింది. దీని అర్థం ఇప్పుడు డ్రోన్లు ఎగరవు, క్షిపణులు ప్రయోగించడం ఉండదు. యుద్ధ విమానాలు గర్జించవు, నేల నుండి దాడులు కూడా పూర్తిగా ఆగిపోతాయి.

యుద్ధానికి సంబంధించి రెండు ప్రసిద్ధ సూక్తులు ఉన్నాయి. అన్నింటిలో మొదటిది, కొన్నిసార్లు మనం శాంతి కోసం యుద్ధాలు చేయాల్సి ఉంటుంది. రెండవది, యుద్ధం లేకుండా శాంతిని నెలకొల్పగలిగితే, అది అందరికీ మేలు చేస్తుంది. పాకిస్తాన్‌పై భారతదేశం జరిపిన వైమానిక దాడి యుద్ధం గురించి మొదటి సామెతకు అనుగుణంగా ఉంది. అంటే భారతదేశ శాంతికి భంగం కలిగిస్తున్న పాకిస్తాన్‌లో దాక్కున్న ఉగ్రవాదులను నిర్మూలించడం.

ఏప్రిల్ 22న పహల్గామ్‌లో పాకిస్తాన్ ఉగ్రవాదులు 26 మంది పర్యాటకులను హతమార్చినందుకు ప్రతీకారంగా భారతదేశం ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ వల్ల జరిగిన విధ్వంసాన్ని ప్రపంచం చూసింది. గత 10 సంవత్సరాలలో భారత సైన్యం చేసిన మూడవ దాడి ఇది. దీనిలో పాకిస్తాన్‌లో నివసిస్తున్న ఉగ్రవాదులు వారి ఇళ్లలోకి చొరబడి చంపేసింది.

భారతదేశం మూడవసారి మరింత ఖచ్చితంగా చెప్పాలంటే, మొదటి రెండు దాడుల కంటే ప్రాణాంతకమైన దాడిని నిర్వహించింది. తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను నాశనం చేస్తున్నప్పుడు పాకిస్తాన్ నిఘా సంస్థలు, రాడార్లు, మొత్తం రక్షణ వ్యవస్థ గమనిస్తూనే ఉన్నాయి. ఇందులో మరణించిన వారి సంఖ్య గురించి పాకిస్తాన్ భిన్నమైన వాదనలు చేస్తూనే ఉంది. కానీ శనివారం పాకిస్తాన్ ఏజెన్సీలు విడుదల చేసిన జాబితా పహల్గామ్‌లో మరణించిన 26 మంది పర్యాటకుల హత్యకు భారత సైన్యం కనీసం ప్రతీకారం తీర్చుకుందని స్పష్టం చేసింది.ఈ దాడి భారతదేశ నంబర్ 1 శత్రువు మసూద్ అజ్‌ను బయటపెట్టింది. భారత సైన్యం ఒకే దాడిలో అతని కుటుంబాన్ని మొత్తాన్ని నాశనం చేసింది. పాకిస్తాన్ స్థావరాలపై వైమానిక దాడి తర్వాత, భారత సైన్యం ఈ దాడి ఉగ్రవాదుల రహస్య స్థావరాలపై మాత్రమే అని చెబుతోంది. దీని ఉద్దేశ్యం సైనిక లేదా ప్రభుత్వ సంస్థలను లక్ష్యంగా చేసుకోవడం లేదా రెచ్చగొట్టడం కాదని భారత ప్రభుత్వం పదే పదే స్పష్టం చేస్తూ వస్తోంది.
కానీ పాకిస్తాన్ దీనిని తన సరిహద్దు ప్రాంతాన్ని ఉల్లంఘించినట్లుగా భావించి, భారతదేశ సరిహద్దు ప్రాంతాల్లోని నివాస ప్రాంతాలపై కాల్పులు జరపడం ప్రారంభించింది. దీని తరువాత భారత సైన్యం ఎదురుదాడి ప్రారంభించింది. ప్రస్తుతానికి కాల్పుల విరమణతో ముగిసినప్పటికీ, 86 గంటల యుద్ధంలో భారతదేశం ఇంకా ఏమి సాధించింది.తన కుటుంబాన్ని కోల్పోయిన తర్వాత, ఉగ్రవాది మసూద్ అజార్ ఇలా అన్నాడు, 'విచారం లేదు, భయం లేదు. నేను కూడా చనిపోయిన 14 మందిలో భాగం అయి ఉంటే బాగుండేదని కోరుకుంటున్నాను. బహావల్పూర్ మర్కజ్‌పై దాడి తర్వాత వేదనతో విలవిలలాడుతున్న జైష్-ఎ-మొహమ్మద్ చీఫ్ మసూద్ అజార్ చేసిన ఈ ప్రకటన, ఈ ఆపరేషన్‌లో భారతదేశం ఎంత పెద్ద విజయాన్ని సాధించిందో చూపించడానికి సరిపోతుంది.
ఆ దాడిలో, మసూద్ భార్య, సోదరి, పిల్లలు, నలుగురు సన్నిహితులు సహా 14 మంది మరణించారు. ఈ షాక్ తర్వాత, మసూద్ అజార్ మానసిక స్థితి బాగా లేదని చెబుతున్నారు. ఈ సంఘటనలో, పాకిస్తాన్ సైన్యం ఒక ముఖం కూడా తెరపైకి వచ్చింది దీనిని వారు తరచుగా తెరవెనుక దాచి ఉంచారు. అది



ఉగ్రవాదులకు ఆశ్రయం ఇవ్వడం కోసమే. ఈ దాడిలో కనీసం 5 మంది భారత వ్యతిరేక ప్రధాన ఉగ్రవాదులు ఉన్నారు. కానీ పాకిస్తాన్ సైన్యం వారి మృతదేహాలను జెండాలో చుట్టి ప్రభుత్వ గౌరవాలను ఇచ్చింది. శనివారం కాల్పుల విరమణకు కొద్దిసేపటి ముందు పాకిస్తాన్ ఏజెన్సీలు ఆ ఐదుగురు ఉగ్రవాదుల జాబితాను వెల్లడించింది.చనిపోయిన ఉగ్రవాదుల జాబితాలో అతిపెద్ద పేరు ముదస్సర్ ఖాన్ అలియాస్ అబూ జుందాల్. అతను మురిడ్కేలోని మర్కజ్ తైబాపై జరిగిన దాడిలో మరణించిన లష్కరే తోయిబా ఉగ్రవాది. ఈ ఉగ్రవాది మర్కజ్ తైబాకు బాధ్యత వహించాడు. అంటే, ఈ ఉగ్రవాద కర్మాగారానికి ప్రిన్సిపాల్. తదుపరి ఉగ్రవాది హాఫీజ్ ముహమ్మద్ జలీల్. జైషే మహ్మద్ కు చెందిన ఈ ఉగ్రవాది మౌలానా మసూద్ అజార్ పెద్ద బావమరిది.బహావల్పూర్‌లోని మర్కజ్ సుభాన్ అల్లాహ్‌పై జరిగిన దాడిలో అతను మరణించాడు. జలీల్ మర్కజ్‌కు బాధ్యత వహించాడు. వైమానిక దాడిలో మరణించిన మూడవ ఉగ్రవాది మహ్మద్ యూసుఫ్ అజార్. అతనికి జైషే మహ్మద్‌తో సంబంధం ఉంది. అతను మసూద్ అజార్ కు బావమరిది కూడా.
జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన అనేక ఉగ్రవాద దాడులకు అజార్ బాధ్యత వహించాడు. %×జ%-814 హైజాక్ కేసులో కూడా వాంటెడ్‌గా ఉన్నాడు. కానీ భారతదేశం దీనికి లెక్క తేల్చింది. భారత దాడిలో హతమైన నాల్గవ ఉగ్రవాది ఖలీద్. ఈ లష్కరే ఉగ్రవాది జమ్మూ కాశ్మీర్‌లో అనేక ఉగ్రవాద దాడులకు బాధ్యత వహించాడు. అతని అంత్యక్రియలకు పాకిస్తాన్ సైన్యానికి చెందిన అనేక మంది అధికారులు కూడా హాజరయ్యారు. ఈ ఉగ్రవాదికి నివాళులర్పించడానికి ఫైసలాబాద్ డిప్యూటీ కమిషనర్ కూడా వచ్చారు.మరణించిన ఉగ్రవాదుల జాబితాలో ఐదవ పేరు మొహమ్మద్ హసన్ ఖాన్. హసన్ ఖాన్ పేరుమోసిన ఉగ్రవాది ముఫ్తీ అస్గర్ ఖాన్ కుమారుడు. జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన అనేక ఉగ్రవాద దాడులకు అతను ప్రధాన సూత్రధారి.
ఈ వైమానిక దాడి తర్వాత, పాకిస్తాన్ ప్రతీకార దాడులు ప్రారంభించింది. మొదట కాశ్మీర్ సరిహద్దు సైనిక పోస్టులు, నివాస ప్రాంతాలలో, తరువాత పంజాబ్ నుండి గుజరాత్ వరకు మొత్తం పశ్చిమ సరిహద్దులో అలజడి చెలరేగింది. దీని తరువాత భారత సైన్యం బలమైన ప్రతీకార చర్యను ప్రారంభించింది.
దాడులకు సంబంధించిన ఈ వివరాలన్నీ పాకిస్తాన్ ఓటమిని చవిచూడాల్సిన కాల్పుల విరమణ ప్రకటనకు ముందు నాటివి. తన భారత డ్రోన్ శక్తి, %ూ%-400 వంటి బలమైన వైమానిక రక్షణ వ్యవస్థ ముందు, పాకిస్తాన్ బాంబులు, క్షిపణులు గాలిలోనే బూడిదగా మారుతాయని భారతదేశం వారికి గుర్తు చేసింది.అప్పుడు పాకిస్తాన్ సైన్యం వివిధ రకాల పుకార్లు, ప్రచారాలను ఆశ్రయించడం ప్రారంభించింది. %ూ%-400 నాశనంతో, మీడియాలో అనేక ఇతర వాదనలు వెలువడటం ప్రారంభించాయి. కానీ ఇక్కడ కూడా పాకిస్థాన్ వక్రబుద్ధి బయటపడింది. సరే, ఇప్పుడు యుద్ధం గురించి చర్చ ముగిసింది. ప్రస్తుతం రెండు దేశాలలో కాల్పుల విరమణకు సంబంధించి వ్యూహం సిద్ధం అవుతోంది. తదుపరి సమావేశం మే 12 మధ్యాహ్నం జరుగుతుంది. ఆ తర్వాతే 86 గంటల పోరాటం తదుపరి రూపం ఏమిటో నిర్ణయించడం జరుగుతుంది.

# ఆర్థిక సంక్షోభంలో పాకిస్తాన్.. గట్టెక్కేదెలా..?

ముప్పేట దాడితో పాకిస్తాన్‌కు ఊపిరాడనంత పనైంది. ఇప్పుడు యుద్ధం ఆగింది. కానీ, కొన్నాళ్ల పాటు ఓవైపు భారత్ వాయుసేన భీకరంగా విరుచుకుపడింది. మరోవైపు బెలూచిస్తాన్.. బెంబేలెత్తించింది. దీంతో.. ఇప్పటికే ఆర్థికంగా సంక్షోభంలో ఉన్న పాకిస్తాన్ పాతాళంలోకి కూరుకుపోతోంది. ఇప్పుడు మరో కొత్త సమస్య.. ఆ దేశాన్ని ఇబ్బంది పెడుతోంది.నీ, కొన్నాళ్ల పాటు ఓవైపు భారత్ వాయుసేన భీకరంగా విరుచుకుపడింది. మరోవైపు బెలూచిస్తాన్.. బెంబేలెత్తించింది. దీంతో.. ఇప్పటికే ఆర్థికంగా సంక్షోభంలో ఉన్న పాకిస్తాన్ పాతాళంలోకి కూరుకుపోతోంది. ఇప్పుడు మరో కొత్త సమస్య.. ఆ దేశాన్ని ఇబ్బంది పెడుతోంది.
ఉగ్రవాద శిబిరాలే టార్గెట్‌గా భారత త్రివిధదళాలు జరుపుతున్న దాడులు.. పాకిస్థాన్‌ను అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటికే అప్పుల దేశంగా మారిపోయిన పాకిస్థాన్‌ను.. ఇప్పుడు చమురు సంక్షోభం వెంటాడుతోంది. చమురు నిల్వలు దాదాపు అడుగంటిపోవడంతో.. ఏం చేయాలో పాలుపోవడం లేదట. దీంతో, రాజధాని ఇస్లామాబాద్‌లో పెట్రోల్ బంకులను క్లోజ్ చేసేసింది. రాజధాని నగరంలోని అన్ని పెట్రోల్, డీజిల్ ఫిల్లింగ్ స్టేషన్లను రాబోయే 48 గంటల పాటు పూర్తిగా మూసివేయాలని తక్షణ ఉత్తర్వులు జారీ చేసింది. యుద్ధవాతావరణంతోనే పాకిస్థాన్‌లో ఈ పరిస్థితి తలెత్తినట్టు తెలుస్తోంది.

పాక్ క్యాపిటల్ ఇస్లామాబాద్‌లో పెట్రోల్ బంకులు మూసి వేయడానికి గల కారణాలు ఏంటనే విషయంపై స్పష్టమైన వివరాలు తెలియకపోయినా.. భారత్‌తో పెట్టుకున్నందుకే ఈ పరిస్థితులు ఏర్పడ్డాయనే ప్రచారం జరుగుతోంది. భారత వైమానిక దాడులతో ఇప్పటికే ఉక్కిరిబిక్కిరి అవుతోన్న పాక్‌కు.. ఇది మరో పెద్ద కష్టంగా కనిపిస్తోంది. ప్రధాన ఎయిర్‌బేస్‌లపై ఇండియన్ ఆర్మీ దాడులు చేయడంతో తప్పని పరిస్థితుల్లోనే.. పాక్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. అయితే, ఇది ఇస్లామాబాద్‌కే పరిమితమైతే ఓకే.. ఒక వేళ దేశ వ్యాప్తంగా ఇదే నిర్ణయం అమలు చేస్తే ఎలాగన్న భయం పాకిస్తానీలను వెంటాడుతోంది.భారత సైన్యం జరిపిన దాడులతో.. పాక్ స్టాక్ మార్కెట్లు ఒక్కసారిగా కుదేలయ్యాయి. సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు సాయం చేయాలని కోరుతూ.. పలు దేశాలను పాకిస్థాన్ ఆర్థిక సాయం కోరుతోంది. భారత్ ఆకస్మిక దాడులతో భారీ నష్టాలు వచ్చాయని, ఆర్థిక వ్యవస్థ పూర్తిగా పతనమైందని ఏకరువు పెడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో.. పాకిస్థాన్ వాణిజ్య కేంద్రంగా ఉన్న కరాచీ పోర్టుపై భారత నావికా దళం భీకర దాడి చేసింది. అరబ్ దేశాల నుంచి చమురును దిగుమతి చేసుకునేందుకు పాకిస్తాన్‌కు ఆ పోర్టే కీలక ఆధారం. అయితే, ఆ పోర్టుపైనే ఇండియన్ ఆర్మీ దాడి చేయడంతో%ొా% పాక్‌లో చమురు సంక్షోభం తలెత్తినట్టుగా తెలుస్తోంది.
ఆర్థికంగా దివాళా తీసిన పాక్‌కు.. ఇప్పుడు ఐఎంఎఫ్ తీసుకున్న నిర్ణయం పెద్ద ఉపశమనాన్నే ఇచ్చిందని చెప్పొచ్చు. భారత్-పాక్ ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ%ొా%100కోట్ల డాలర్ల రుణం తక్షణం ఆ దేశానికి ఇచ్చేందుకు అంతర్జాతీయ ద్రవ్యనిధి ఐఎంఎఫ్ ముందుకొచ్చింది. 100కోట్ల డాలర్లు అంటే మన కరెన్సీలో 8వేల 540కోట్లు. అదే పాకిస్థాన్ కరెన్సీలో 28వేల కోట్లు. ఇప్పటికే భారత్‌పై డ్రోన్లు, మిస్సైల్స్‌తో దాడులకు దిగుతున్న పాకిస్థాన్‌కు ఐఎంఎఫ్ నిధులు భారీగా కలిసొచ్చే అవకాశం ఉంది. అసలే ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉన్న పాక్‌కు %×వీఖీ% ఫండ్స్ బిగ్ రిలీఫ్ ఇవ్వనున్నాయి.
సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్.. ఐఎంఎఫ్ ఇచ్చే నిధుల్ని కూడా భారత్‌పై ఉగ్రవాదుల్ని ఉసిగొల్పేందుకు, అమాయకుల్ని చంపేందుకే వాడుతుందని.. దేశవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి.



టర్కీ, చైనా నుంచి డ్రోన్లు, ఇతర ఆయుధాలు కొనుగోలు చేసి.. తమపై దాడి చేసేందుకే ఈ నిధులను పాక్ వినియోగిస్తుందని భారత్.. ఐఎంఎఫ్ బోర్డ్ మీటింగ్‌లోనే ఎండగట్టింది. దీనిపై ఐఎంఎఫ్‌లో శు క్రవారం జరిగిన ఓటింగ్‌కు దూరంగా ఉండి నిరసన తెలిపింది భారత్. పాకిస్తాన్‌కు నిధులు ఇవ్వాలనే %×వీఖీ% నిర్ణయాన్ని జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా తప్పుబట్టారు. జమ్మూ కశ్మీర్‌లోని పలు ప్రాంతాలను లక్ష్యంగా చేసుకునేందుకు ఐఎంఫ్ నుంచి వచ్చే డబ్బును ఉపయోగిస్తున్నారని విమర్శించారు.ఇప్పటికే ఆర్థికంగా అతలాకుతలమవుతున్న పాక్‌కు.. ఐఎంఎఫ్ ఇచ్చే ఈ నిధులు హెల్పవుతాయా? అవి సరైన మార్గంలోనే ఉపయోగించబడతాయా? దీనివల్ల ఇండియాకు నష్టం జరుగుతుందా? అన్నదే ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.